డిసెంబర్ 1973

ఒక రూపాయి




శ్రీకల్పనాలయా వారి
మేమూ మనుష్యులమే!
నిర్మాత వాసంతి B A
దర్శకత్వం: కె. బాపయ్య
సంగీతం: యం.ఎస్. విశ్వనాథం

డిశెంబరు **1973**

సచిత్ర మాస పత్రిక   సంపుటి : 11   సంచిక : 11

# విషయసూచిక



ముఖచిత్రం : రాజ్యలక్ష్మి వారి 'జీవిత రంగం' లో ప్రమీల

సంస్థాపకులు :
కీ. శే. వి. వి. రాఘవయ్య.

మేనేజింగ్ ఎడిటర్ :
శ్రీమతి వి. లీలావతి రాఘవయ్య

జ్యోతి, 7 A. శివాజీ స్ట్రీట్, టి. నగర్, మద్రాసు-17  ఫోన్ : 440548
సంవత్సర చందా: రు. [illegible] (ప్రత్యేక సంచిక రిజిష్టర్ పోస్టులో): రు. 16/-

# పిల్లలకు నేర్పించవలసినవి ఎన్నో వున్నాయి




## కొన్ని కొన్ని వారే తెలుసుకుంటారు

ఏ మిఠాయిలు శ్రేష్ఠమైనవో లాగా ...ఇది పిల్లలలో రూఢిగా జరిగే సంఘటన. బొంగరాలు, గోలీలు, క్యాండీలు నేర్పేదిదే. మధురపూరితమైన న్యూట్రిన్ మిఠాయిల శ్రేష్ఠత గురించి పిల్లలు చెప్పేటప్పుడు సరియైన కారణం వుందని మీరు ఒప్పుకోకతప్పదు.

స్వచ్ఛమైన పాలు, చక్కెర, తేనెం భరితమైన కాఫీ టాఫీలు, కోకోనట్ బాన్ బాన్లు, ఆరెంజ్ క్యాండీలు, ల్యాక్టో బాన్ బాన్లు—ఇవి కొన్ని రకాలు. పిల్లలు వీటిని వీడలేరు.

nutrine

**న్యూట్రిన్** ఒక్కొక్క మిఠాయి యందు ఫలరస పూరిత విందు

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్,
పలమనేర్ రోడ్, చిత్తూరు (ఆం.ప్ర.)

NCM-4373 TEL

# తొలిమాట

ఆంధ్రదేశాన్ని అన్నివిధాలా 'బాంక్రప్ట్' చేసేసిన ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఉద్యమము ముగిసినా, ప్రజాప్రభుత్వం ఏర్పాటు చేయడంకోసం మళ్ళీ కొంత తెరముందు, తెర వెనుక ప్రదర్శనలు జరిగి, ఎంతో కాలాతీతమైంది. ఎట్టకేలకు శ్రీ జలగం వెంగళరావును ముఖ్యమంత్రి పదవికి నిర్ణయించుకో గలిగిన కాంగ్రెస్ పార్టీ చేసిన నిర్ణయం అన్ని విధాలా హర్షించ తగ్గది. ఆంధ్రప్రదేశ్‌లో తల ఎత్తిన నక్సలైట్ మూవ్‌మెంట్ - అది ఆశయపరంగా ఎంత సానుభూతి చూపతగ్గదయినా - కొట్టు వ్యాపారేతర కార్యకలాపాలూ, దోపిడీలనూ, హత్యలనూ దారితీస్తున్న సమయంలో కఠిన సమర్థతతో హోమ్ శాఖను నిర్వహించి, ఉద్యమం వ్యాప్తం తలు చేయకుండానే మొగ్గలోనే అణచి వేయగలిగినవాడు వెంగళరావు. నిజాయితీపరుడుగానూ, పరిపాలనాదక్షుడిగానూ, ప్రశంసలందుకొనగానూ పేరొందిన శ్రీ వెంగళరావు నాయకత్వాన ఏర్పాటు చేయబడే ప్రభుత్వం ఆంధ్రప్రజల జీవన పరిస్థితుల్ని మెరుగుపరచి, ప్రభుత్వరంగంలో కూకటి వేళ్ళతో పేరుకుపోయి ఉన్న అవినీతి, లంచగొండి తనాలను మంత్రం వేసినట్లు తేసివేయలేకపోయినా, కృషి లోపం జరపదని, ప్రజల యోగక్షేమాలు పట్టించుకొంటుందని ఆశిద్దాం

[illegible]

పాలిడార్ రికార్డులు పాలిడార్ రికార్డులు పాలిడార్ రికార్డులు పాలిడార్

భేషైన రికార్డులు

# పాలిడార్ రికార్డులు

అంతటా విజయవంతమైన సరిక్రొత్త
హిందీ చిత్రాల పాటలు మీరు
పాలిడార్ రికార్డులలోనే వినగలరు

గద్దార్
హీరా
బిందియా ఔర్ బందూక్
దో షికారీ
ఆ గలే లగ్ జా
గీతా మేరా నామ్
రాజా కాకా
బ్లాక్ మెయిల్
జోషిలా

ఇవికాక సి. రామచంద్ర సంగీత దర్శకత్వం
వహించిన ఒకే ఒక తెలుగు చిత్రం

## నిజం చెప్పితే నమ్మరు

polydor

# ఉత్తరాలు

కృష్ణ, వాణిశ్రీల ముఖ చిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా వెలువడిన నవంబర్ నెల 'జ్యోతి' మమ్మల్ని బాగా ఆకట్టుకుంది. 'అసమర్థుని ఆత్మాభిమానం' కథ చాలా చక్కగా వుంది. 'లేడీ లేని డైరీ' కథ చదివి చాలా ఆనందించాము. సీరియల్స్ రెండూ ఒకదాని కొకటిగా పోటీపడి సాగిపోతున్నవి. మొత్తం నవలలా ఒకేసారి చదివితే బాగుండుననే ఉత్సాహం మాలో చెలరేగింది. 'దీపావళి పండుగ వచ్చింది నాకు' -శ్రీ వి. ఎ. కె. రంగారావుగారి గేయం ఈ సంచికకే హైలైట్.

—యాలాల కాశీనాథ్ 'మీనా',
యాదగిరిగుట్ట.

నవంబర్ సంచికలో కె. వి యస్ డి. ప్రసాద్ & స్టీవెన్‌సన్‌గార్ల 'డియర్, మళ్లీ కలుస్తా' కథలో ఆఖరివరకు గోపాలం తన ప్రేయసితో సంభాషిస్తున్నట్టు పాఠకులకు భ్రమ కలిగించిన రచనా చాతుర్యం ప్రశంసనీయం. మరల కలవకుండా ఉండాలనా, లేదా అన్న ప్రశ్నకు 'మళ్లీ కలుస్తా' అని గోపాలంచేత చెప్పించడం ద్వారా మనిషిలోని బలహీనతను చిత్రీకరించారు రచయితలు.

—దారావెప్రహా,
హైద్రాబాద్-28.

నవంబర్ నెల 'జ్యోతి' అత్యంత ఆకర్షణీయంగా వుంది. 'చలసాని కబుర్లు' పత్రికకే హైలైట్. కార్టూన్లు చాలా బాగున్నాయి. మా అభిమాన 'జ్యోతి' ప్రతి నెలా యిలాగే వెలువడగలదని ఆశిస్తాను.

— బి. సాంబమూర్తి గుప్త,
విజయవాడ

'రికార్డ్ బ్రేక్' ద్వారా తెలియని విషయాలు తెలుసుకుంటున్నాం. సీరియల్స్ శరవేగంతో వెళ్లిపోతున్నాయి. 'సినిమా' గురించి మీరు తీసుకుంటున్న శ్రద్ధ అమోఘం.

—సి. గురువయ్యగౌడ్'
అప్పంపల్లి

నవంబర్ నెల 'జ్యోతి' కృష్ణ, వాణిశ్రీల ముఖచిత్రంతో చూడ ముచ్చటగా వుంది. సీరియల్స్ బావున్నాయి. అరుంధతీ సుబ్రహ్మణ్యంగారి 'ఆశయం'— ఆడదానిని ఆటబొమ్మలా ఉపయోగించే మనుష్యులు తప్పక చదవాల్సిన కథ. 'ఇది ఒక వింత ప్రపంచం' శీర్షికన ప్రచురించే విషయాలు ఆశ్చర్యాన్ని, విజ్ఞానాన్ని కలగ

చేస్తున్నవి. కథలూ బావున్నాయి కాని కొడుకుల అనంతరావ్‌గారి 'లేడీ లేవి ఫ్లైరీ' కథ మాకు నచ్చలేదు.

—సోమాల పరమేశ్వరి & ఫ్రెండ్స్,
షాద్‌నగర్

నవంబర్ 'జ్యోతి'లో వి. ఎ. కె. రంగారావ్‌గారి కవిత 'నాకూ దీపావళి వచ్చింది' కవిత చాలా బావుంది. కవితా చాతుర్యం, శిల్పము, భావము మూర్తీభవించిన యిటువంటి కవితలు ప్రతిసంచికలోని వేయగలరని మనవి.

—కె. టి. రామారావ్,
శ్రీహరికోట

'అసమర్థుని ఆత్మాభిమానం' కథ చాలా బాగుంది. కృష్ణ, బాపు శ్రీల ముఖచిత్రంతో ఎంతో ఆకర్షణీయంగా వెలువడిన నవంబర్ నెల 'జ్యోతి' మమ్మల్ని బాగా ఆకట్టుకొంది.

—యస్. మురళీధర్,
కాకినాడ.

నవంబర్ సంచికలో 'లేడీ లవ్ జైకీ' కథ చదివి ఆనందించాము. 'దీపావళి పండుగ వచ్చింది నాకు' శ్రీ వి.ఎ.కె. రంగారావు గారి గేయం చాలా బాగుంది. 'చలపాటి కబుర్లు' పత్రికకే హైలైట్, ప్రతినెలా యిలాగే వెలువడగలదని ఆశిస్తాము.

—రాధాకృష్ణ,
విజయవాడ-2

'జ్యోతి' ప్రియ పాఠకులకు,

మీరు నిరీక్షిస్తున్న సీరియల్ వివరాలకు

101 వ పేజీ చూడండి

త్వరలోనే

మరో కొత్త సీరియల్ ప్రారంభం.

రచన:

**శ్రీమతి కావిలిపాటి విజయలక్ష్మి**




## 'పార్క్'లాం

పార్కులు అంటే 'చూడ్డాని'కి ముళ్ళ ఖాన చెప్తుంది. అయితే ప్రపంచంలో కెల్లా పెద్ద పార్కు కెనడాలోని వుడ్ బఫెలో నేషనల్ పార్కు అని తెలిసి పార్కులాం అన్నారంటే ఇబ్బందే! 17,300 చదరపు మైళ్ళ విస్తీర్ణం గల పార్కంతా తిరిగి చూడాలంటే రోజులు పట్టి. ప్రపంచంలో కెల్లా అతి చిన్న పార్కు ఓరెగాన్ కు చెందిన మిల్ ఎండ్స్ పార్కు. దాని వైశాల్యం కేవలం 45.3 చదరపు అంగుళాలు మాత్రమే! ఆ పార్కులో నత్తలకు పరుగు పందాలు పెడుతుంటారట!

## నలభై ఇళ్ళకో చెట్టు!

'జనరల్ షెర్మన్' అని ముద్దుగా పిలవబడే ఓ చెట్టు కలపతో అయిదు గదులు గల బంగళాలు నలభై అయినా అవలీలగా కట్టెయ్యొచ్చట! మొత్తం చెట్టుబరువు 1,190 టన్నులట. ఆ దామాషాలో లెక్కేస్తే ఆ చెట్టువేళ్ళు 120 టన్నులుండొచ్చట! ఆశ్చర్యమేమిటంటే యీ చెట్టువిత్తనాలు ఆరువేలు కలిస్తేగాని ఒక ఔన్సు తూగవట! ఫాంటస్టిక్ గ్రోత్! తనబరువుకి 25 వేల కోట్లరెట్లు పెరిగిపోతుందన్నమాట ఆ విత్తనం! యీ వృక్షరాజాన్ని కలిగి వున్నది కాలిఫోర్నియా!

## కమాన్! హరియప్!

చెట్టు పెరిగే వేగానికి కూడా పోటీ పెట్టవచ్చట! ఆ పోటీలో నిశ్చయంగా నెగ్గే ఘనత రోజుకి 36 అంగుళాలు పెరిగే ఓ రకం వెదురు కొట్టేస్తుంది. 'సిట్కా స్ప్రూస్' అనే చెట్టు ఆఖరి బహుమతిని అవలీలగా కొట్టేస్తుంది. పెరగటంలో మరీ బద్ధకస్తురాలయిన యీ పొట్టి చెట్టు 98 సంవత్సరాలు ఓపికగా పెరిగి 11 అంగుళాల ఎత్తు అయిందట! 500 అడుగుల వరకూ పెరిగిన చెట్లున్నాయని చెప్పబడ్డా అవి నిర్ధారించబడలేదు. నిర్ధారించబడ్డ ఎక్కువ ఎత్తుగల చెట్టుపొడవు 366.6 అడుగులట.

## హెవీవెయిట్! లైట్ వెయిట్!

కోకోడిమార్ అనే 'కొబ్బరి' జాతికి చెందిన చెట్టువిత్తనం 40 పౌన్ల బరువు వరకూ వుంటుందట! మరోరకం చెట్టు (ఎపిఫిటిక్ ఆర్కిడ్స్) విత్తనాలు 8½ కోట్లు కలిస్తేగాని ఒక ఔన్సు బరువు సరిపోవట!

— 'గోపికృష్ణ'

# విశేషవార్తలు!


**వేమూరి సత్యనారాయణ**

ఆమె, జీవితంలో ఏమీమిగలని వయసు మళ్లిన దురదృష్టవంతురాలు. పెళ్లాడిన భర్త పిల్లల కోసం మరో పెళ్లి చేసుకున్నాడు. భర్తతోనూ, సవతికీ చాకిరీ చేసి పెట్టింది భర్త బ్రతికున్నాళ్లు. తర్వాత ఇంట్లోంచి గెంటివేయబడి బ్రతుకు తెరువు కోసం నాగపూరు చేరుకుని, చిన్న గది అద్దెకు తీసుకుని రెండు మూడిళ్ళలో పని చేసుకుంటూ కాలాన్ని యీడుస్తోంది.

ఆమె ఉంటున్న ఇంటికి చుట్టుపక్కల వుంటున్నది నాగరిక సమాజం. ఉన్నవాళ్ళ కుటుంబాల ఆ ప్రాంతంలో పిల్లలు తరచూ మరణించటమో, గర్భిణీ స్త్రీలకు గర్భస్రావాలు జరగటమో జరగటం గమనించిన ఆ ప్రాంతంలోని కొందరు 'ప్రశ్న' వేయించారు. దీనికి కారణం తెలుసుకొనేందుకు. దాని ఫలితంగా బ్రతుకు చెడి ఎలాగోలా కాలం వెళ్ళదీస్తున్న యీ దురదృష్ట జాతకురాలి నెత్తిన అతి దారుణమైన అభాండం పడింది. వయసులోనే భర్తతో సంసారసుఖాలకు దూరమై, పిల్లలు లేని అసంతృప్తితో వున్న ఓ వయసు మళ్ళిన స్త్రీ, ప్రేతను పురికొల్పి ఇలా చేస్తుందని ఆ 'ప్రశ్న' చెప్పే మహానుభావుడు చెప్పటంతో — ఆ ప్రాంతంలో అన్ని లక్షణాలు యీ స్త్రీకి సరిపోయి ఉండటంతో ఆమె దురదృష్టం కొత్త ఎత్తులు సాధించింది.

• మరో విశేషమైన విషయమేమిటంటే 'భగవంతుడికి పర్సనల్ అసిస్టెంట్' అనదగ్గ కాళికాదేవి ఆలయంలోని అర్చకుడు (ప్రీస్ట్) కూడా యీమే యీ నేరం చేసిందని నిర్ధారించి చెప్పాడట. దాంతో జనంలో పేరుకుని ఉన్న మూఢత్వం పరాకాష్ఠకు చేరుకుంది.

"పని వున్నది కొంచెం బయటికి అమ్మా" అని ఓ వృద్ధురాలు పిలవడంతో బయటికి వొచ్చిన యీ దీనురాలిపై




పిల్లల్నింక దారుణంగా పొట్టన పెట్టుకుంటావా రాక్షసి అంటూ విరుచుకుపడింది మహిళలమూక. ఆ హింసను రెచ్చగొడ్తూ మగవారు కొందరైతే ఆమెను కొట్టి కింద పడవేసి ఈడ్చి.... ఇంకా నీచంగా ఆమె చేత బలవంతాన మానవ మూత్రం త్రాగించి, తమలోని మానవత్వాన్ని మరచిపోయి చివరకు ఆమె ముక్కూ, చెవులూ కోసే ప్రయత్నంలో పద్దారి అనర లక్ష్మణ కుమారుడు.

అదే దారిన పోతున్న ఓ చిన్న వ్యాపారి—కొంచెం ధృఢకాయుడు అడ్డుపడ్డాడు. తనని చంపటానికి బెదరించిన వారి బెదరింపులకు భయపడక, తన భుజబలంతో వారిని భయపెట్టి, తన మాటల బలంతో వారిని మభ్యపెట్టి చావుకు దగ్గరపడ్డ యీ దురదృష్టవంతురాలైన స్త్రీని రక్షించాడు.

పోలీసు స్టేషన్‌లో కలుసుకున్న ఓ పత్రికా విలేఖరితో "నేనే పాపం ఎరగను తండ్రీ.... నా మానాన బ్రతుకు తున్నదాన్ని నామీదయీనిందెందుకు వచ్చిందీ" అంటూ ఏడ్చింది. "నేనింకా ఏముఖం పెట్టుకుని బ్రతగ్గలనూ" అని ఆక్రోశించింది.

ఇది కథ కాదు యీసంఘటన 1878లో జరగలేదు. ఇదిజరిగిన ప్రాంతం అభివృద్ధి సాధించని మారుమూల కొండప్రాంతమూ కాదు నాగపూరులో 1973లో జరిగింది. 23.11.73 ఫెమినా పత్రికలో యీ సంఘటన గురించి వివరంగా రాశారు.

తమ మూఢ నమ్మకాలను వదలలేని మూర్ఖులైన ప్రజలలోని అమానుషత్వం అతి దారుణమైంది. అయితే వీటన్నిటినీ ఎదిరించి, సాహసంతో నిలబడగల వ్యక్తిత్వం గల వ్యక్తి వారి మధ్యనే ఉండటం అతి సంతోషదాయకమైంది—

కండ బలం, గుండె బలం గల యువకులు—షికార్లు, సినిమాలు, కేవలం సోమరితనంగా తిరగడాలు గాక—అవకాశ మొచ్చిన ప్రతి సందర్భంలోనూ ప్రాణానికి తెగించయినా అన్యాయాల మీద ధ్వజమెత్తి నిలబడి పోరాడగల శక్తి సామర్థ్యాలను పెంపొందించుకో గలిగితే ఎంత బాగుండును.

## ★ పుస్తక సమీక్షలు

### ప్రియపాలిక

సహజాత ప్రతిభ మంచి వయసులో వున్న కవిగా డా॥ సి. నారాయణరెడ్డి గారిచే కొనియాడదగిన శ్రీ ఎ. భానుచంద్ర రచన 'ప్రియపాలిక'లో ఈనాటి మహాకవులు కూడా నేర్చుకోవలసిన మంచి లక్షణాలు వున్నాయంటారు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మ.

విలువెల్లా ప్రేమ నిండిపోయిన ఓ ప్రేమికుని హృదయ స్పందన, ఆలోచన, ఆవేదన కవితా రూపంలో రసజ్ఞంగా చెప్పబడిన ఈ ప్రియపాలికను కవిత్వంపై అభిరుచి వున్న వారందరూ కొని మరీ చదువుకోవచ్చును. త్రివర్ణ ముఖ చిత్రం. ముద్రణ బాగుంది. ప్రచురణ కర్తలు: మిత్రా ప్రచురణలు, 6-1-78 ఖైరతాబాదు, హైదరాబాదు-4 వెల: రు. 1-50

### అస్పృశ్యులెవరు?

అంటరాని వారి సంక్షేమం కోసం జీవితాంతం పోరాడిన మహా మేధావి డా॥ అంబేద్కర్ రచించిన యీ 'అస్పృశ్యులెవరు?' ఒక పరిశోధనా గ్రంథంగా చెప్పవచ్చు. సమాజాన్ని ఒక ఆదర్శవంతమైనదిగా చేయడంలో సమాజంలోని ప్రతి వ్యక్తి కృషిచేయాలి. అలా అని ప్రతి వ్యక్తి సమాజ స్థితిగతులను గురించి పరిశోధిస్తూ కూర్చోరు. అయితే మేధావులు కొందరు సమాజంలోని ఇతరులను 'ఎడ్యుకేట్' చెయ్యటంకోసం కృషిచేసి, పరిశోధించి ప్రచురించే యిటువంటి గ్రంథాలు తప్పక పాఠకులకు ప్రయోజనకరంగా వుంటాయి. వివిధ మతాలలో, ముఖ్యంగా హిందూ మతంలో యీ అస్పృశ్యులకు గల స్థానం ఎటువంటిది? వారి జీవన పరిస్థితులు ఏమిటి? సాంఘికంగా వారికి గల స్థానమేమిటి? వారీ పరిస్థితిలో వుండవలసిన కారణాలేమిటి? ఎన్నో విషయాలు కూలంకషంగా చర్చించబడ్డ యీ గ్రంథం—డా॥ అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ, 10-1-18 శ్యాం నగర్, హైదరాబాదు-500004 వారి ప్రచురణ వెల: రు 8/-

### యోజన

ప్రణాళికా సంఘం తరఫున, ప్రగతి కార్యక్రమాలను ప్రజల ముందుకు తెచ్చేందుకు సచిత్ర పక్ష పత్రికగా ప్రచురించబడుతున్నది 'యోజన'. ప్రణాళికా సందేశాన్ని ప్రజలకు తెలియ చెయ్యడానికి సంకల్పించబడ్డ యీ పత్రిక 'అధికార దృక్పథాన్ని వ్యక్తపరచడానికి మాత్రమే పరిమితం' కాలేదని ప్రారంభ సంచికలో తెలుపబడింది. పత్రిక చిరునామా: యోజన (తెలుగు), 'శ్రీ నికేతన్' 6-1-87/14, [illegible] గార్డెన్ రోడ్డు, హైదరాబాదు-4 వెల రు 0-50, సంవత్సర చందా రు 6/-

## నేమర్థుని మరణయాత్ర

'నేటి శాస్త్రీయ సాహిత్యానికి ఒక నవా' అంటూ 21 స్టేషన్ సెక్రటరీ రైటర్స్ ప్రచురించిన కవితా సంకలనం రచయిత శ్రీ నిష్ఠల వెంకటరావు. ఇది 'మూడు చెరువుల ముప్పావు నీళ్ళు తాగి హేడ్ అయిల్ ఒపేరా పాడి, అది అచ్చేయించిన పుస్తకమని కవి చెప్పుకున్నారు. ఇది 'నూటికి నూరు పాళ్లు కొత్త ఊపిరితో పట్టిందని' శ్రీ కొండపల్లి శ్రీనివాసమూర్తి, 'నవత రంగంగానే ఉండగలగడానికి యీకవి చేసే ప్రయత్నం మనం సంతోషించడానికి మంచి కారణమని' శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రీ అభిప్రాయపడ్డారు ప్రచురణ కర్తల చిరునామా: 21 స్టేషన్ సెక్రటరీ రైటర్స్, 26 322 దాసన్న పేట, విజయనగరం—531202 వెల: రెండు రూపాయలు.

## కవితా సాధన.

ప్రముఖ సినీ రచయిత వీటూరి 'విరక్తితో మనసు విరిగినప్పుడూ, భక్తితో హృదయం పరవశించినప్పుడూ, ఊహ పిలిచి ఉద్రేకం ఉసిగొలిపి నిపుడు కీర్తిని ఎరించాలని గాక ఆర్తితో రాసిన' యీ కావ్యం పొందగోరు వారు - వీటూరి, 5 కారుచేక్ రోడ్డు, మద్రాసు-17, చిరునామాకు తపాలా ఖర్చుల నిమిత్తం 30 పైసల స్టాంపులు పంపి తెప్పించుకొన వచ్చును.

## ముగ్ధ (కథల సంపుటి)

వివిధ పత్రికలలో ప్రచురింపబడ్డ తొమ్మిది కథలను కూర్చి ప్రచురించిన "ముగ్ధ' రచయిత శ్రీ కొడవంటి కాశీపతిరావు 'ఇవి సిసలైన కథానికలు. సాంకేతికంగా ఎంతో నిర్దుష్టంగా ఉన్నాయి. వస్తువులో వైవిధ్యం వుంది' అంటారు శ్రీ రాజేంద్ర యీ కథల గురించి, తమ 'ప్రస్తావన లో'. కథా సాహితి (3-6-43/1 ఇ ఒకోటి, హైదరాబాదు-1) ప్రచురించిన యీ పుస్తకం వెల రెండు రూపాయలు.

---


○ తీరిగ్గా పడకకుర్చీలో కూర్చుని పేపరు చదువుకొంటున్న తండ్రి దగ్గరకు వచ్చింది వనజ.


"వరుని జీతం సరిపోదని అయన మా పెళ్ళిని మరికొన్నాళ్ళకి వాయిదా వేయమన్నారు, నాన్నా!"

"అతనికి యిస్తున్నదొక్కో జీతం ఎంతేమిటి?" తండ్రి ప్రశ్నించాడు.

"ఆయనది కాదు నాన్నా....మీ జీతం గురించే చెప్పమన్నారు' వనజ జవాబిచ్చింది.

## బొమ్మల్లో తేడాలు చూడండి!






(1) ప్రతిబింబం లేదు (2) దువ్వెన లేదు (3) బాటిల్ లేదు (4) ఒకో వైపు కిటికీచువ్వలు లేవు (5) పై పొట్టిగా వుంది (6) కిటికీగడి లేదు

# ఎల్. ఎస్. డి.

—రామా చంద్రమౌళి

వాన చినుకులు టపటపా గుండు సూదుల్లా
పుడమి గుండెలపై గుచ్చుకుపోతూంటే ఆ జల్లుల్లో నిలబడి చూస్తూంటాను
బురదనీరు కారుతున్న మొండిగోడలనూ,
ముఖాన్ని కడుక్కుని అప్పుడే పకపకా నవ్వుకుంటూన్న
తడిసిన గూనపెంకు ఇళ్ళ కప్పులను – అప్పుడు నాకు
రాతి యుగంనాటి మనిషి యొక్క తెల్లని గుండె కనబడుతుంది.
ఆకాశార్ణవంపై వర్షపు ధారా వల్లని పొగా కలిసి ముద్దిడుకుంటూంటే .
ఆ వేళలో,
ఇంపాలా కారు క్రింది రక్తపు ఊట మట్టినీటి జాడతో కలిసి రోడ్డుపై ప్రవహిస్తూ
ఎవడో చిత్రకారుని చేతిలోని రంగుల పళ్లెం పగిలి
కన్నీరు చితికి అటుతిరిగిపోయి వికృతంగా నిలబడ్డ బొమ్మలా వికటాట్టహాసంచేస్తూ
తుంపర తుంపరగా రూప విశ్లేషణంలో రుపాంతరం చెంది
ఎల్. ఎస్. డి. మత్తులో ఉన్మాద జీరగా పిలిచి నాలో కలుక్కుమంటుంది.
పాడుబడ్డ దేవాలయాల మీది పగిలిన శిల్పాలు
ఒంటినిండా దుమ్ముని కప్పుకుని అర్ధరాత్రి పటీవాలై
మసక వెలుగులో ఫుట్‌పాత్‌ల మీద దొర్లుతున్నట్టు
నగరం నడిబొడ్డుమీద నిశ్శబ్దంలో రోడ్డుపై సన్నగా గుసగుస.
అటు,
లాడ్జింగుల్లో కిరాయి మల్లెపూల ఘుమఘుమలు
మెత్తగా పురులు విప్పుకుంటున్న స్లో పాయిజన్ నవ్వులు——
కరకర కరెన్సీతో, నగ్నసుందరులతో పరుగిడుతున్న కార్ల వెనక
మొరుగుతున్న కుక్క తలపై
రక్తం చిమ్మేలా ఇటుక దెబ్బ-కే-అంతా నిశ్శబ్దం
చేతిలో మత్తుతో సమ్మెట పోట్లు వేస్తూ
వానలో తడుస్తూ పోతున్నాను నిశ్శబ్ద వీధిలో ఒంటరిగా
మనస్సులో సెగళ్ళను మండించుకుంటూ




(గత సంచిక తరువాయి)

తలుపులు తెరుచుకుని పరుగున మెట్లు దిగింది.

అప్పటికే పోర్టికోలో కారు బాణంలా గేటు దూసుకుపోయింది.

బొమ్మలా నిలబడిపోయిన వసంత భుజంమీద చల్లని చేయిపడి వులిక్కిపడి వెనక్కి చూసింది.

"వసంతా!" బాధగా అన్నారు శాంతమ్మగారు.

"అమ్మా!" అంటూ ఆమె గుండెల్లో ముఖం దాచుకుని వెక్కివెక్కి ఏడ్చింది వసంత.

"నేచేసింది తప్పే: కాని క్షమించలేక పోతే మన జీవితాలెప్పుడూ నిందకి భయపడుతూ సాగాలమ్మా! మీ కష్టం కావడం లేదా?" బాధగా అడిగింది వసంత.

"నువ్వేం భయపడకు వసంతా, అన్నీ మన మంచికే అన్న ధైర్యంతో వుండు.... నా కంటి వెలుగుగా మీరిద్దరూ తిరగాలని కొండంత కోర్కెతో వున్నాను తల్లీ.... నా ఆశలన్నీ వమ్ముచేయకు."

---

**సీరియల్**

---

ఆమె తేలిగ్గా మాట్లాడుతున్నా కళ్ళు వర్షిస్తున్నాయి. ఆమె చెయ్యి గట్టిగా నొక్కి వసంత తన గదిలోకి నడవడానికి మేడకేసి నడిచింది.

మెట్లపక్కగా నిలబడి భయం భయంగా చూస్తున్నారు సుందీ శాంతీ. వస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ మెట్లెక్కి తన గదిలోకి వెళ్ళి మంచంమీద కూలబడింది వసంత. ఎక్కడలేని దుఃఖం ముంచుకొచ్చి తలగడలో తల దూర్చి వెక్కి వెక్కి ఏడ్చింది వసంత. దేనికోసం యీ ఏడుపు? దొరికిన ప్రేమ చేయిజారి నందుకు కాదు మరి? ఇంత చిన్న విషయంలో అంగీకారం కుదరనందుకా! అదీ కాదు వసంత మనస్సులో ఖాళీ ఏర్పడి పోయింది....

ఆ రాత్రి ఆ ఇంట్లో భయంకరమైన నిశ్శబ్దం తాండవించింది. ప్రకృతి కూడా కక్ష కట్టినట్టు ఉరుములు మెరుపులతో ఆకాశం [illegible]ంది. జోరుగా కురుస్తున్న వానలో తాటాకు గొడుగు వేసుకుని వీరాయి రావటం కిటికీదగ్గర నిలబడి చూసింది వసంత.

సరస్వతమ్మగారు కింద వాడితో మూర్ఛపడ్డారు వాడి అండవి కాదని మేడ మీదకి వచ్చాడు.

అమ్మాయిగారూ.' అంటూ తలుపు తట్టాడు. గుండెలో [illegible]ంది. 'బాబుగారు మీకిమ్మన్నారు' అంటూ అన్నాడు. ఆత్రంగా తలుపు విప్పింది వసంత. దళసరి కాగితం మడత మధ్య చిన్న ఉంగరం వుంది.

'వసంతా, నేను ఓడిపోయాను. మనిద్దరి మనస్తత్వాలూ మనని బానిసలు చేశాయి....అది ఎవరి మంచికో ఎవరి చెడుకో నేను చెప్పలేను. ఈ చిన్న కానుక తీసుకో. యిది మా అమ్మది. ఆమెకు ప్రాణప్రదం. మన పెళ్ళికి దాన్ని కానుకగా యివ్వాలనుకుంది. నాకోసం కాదు ఆమెకోసం పెట్టుకో. నీమీద నాకెంత గౌరవముందో ఎంత ప్రేమ వుందో యిదే చిహ్నం. దయచేసి పెట్టుకో. నీకెప్పుడూ మంచిజరగాలని కోరుకుంటున్నాను. నే చెప్పినట్టు నిజంగానే నా ఆశల వేటవి నువ్వు''


రావుగారు ఎలాంటి మూడ్‌లో రాశారో చదువుతూంటేనే అర్థంఅయింది వసంతకి.

"వీరాయి, అయ్య ఎక్కడున్నారు?" భయంగా అడిగింది.

"ఎందుకడుగుతారమ్మా! తోటలో బంగళాలో వున్నారు. గదినిండా సిగరెట్లు, ఖాళీ సీసాలు....అయ్యగారిని చూస్తేనే కూడ భయంగా వుందమ్మా, ముందు బల్లమీద తుపాకి పడేసుక్కూచున్నారు'' అన్నాడు వీరాయి.

"నువ్వెళ్ళు. ఏదైనా అవసరమయితే నన్ను పిలు.'' అంది.

వీరాయి మెల్లగా మెట్లు దిగుతున్నాడు. వాడిమాటలు విన్నట్టేవుంది—శాంతమ్మగారు.




"అమ్మా వసంతా. వాడు నా కడుపున చిచ్చు రగులుస్తున్నాడు తల్లీ. వాడు ఆత్మహత్య చేసుకుంటాడు" గబగబ మెట్లుదిగి కిందమెట్టు దగ్గర నిలబడివున్న శాంతమ్మగారి దగ్గరికి చేరింది వసంత.

"అమ్మా, ఏమిటా మాటలు?" అంది భయంగా.

"ఆయనలా చెయ్యరు, చెయ్యరు, చెయ్యరు," అంది గట్టిగా.

"ఒకసారి చేస్తాడమ్మా. వాడి ముఖం చూసి ఈరోజు అదే అనుకున్నాను... వాడి ముఖం వెలసిపోయింది. ఏదో తీవ్రమైన మానసిక సంఘర్షణలోవై [illegible] నిరాశ నిండివుంది వసంతా. [illegible] మాట విన్నాక.... వసంతా నువ్వే వాడిని రక్షించుకోవాలి" ప్రతిమాలుతున్నట్టు వసంత చేతులు పట్టుకున్నదామె.

రావుగారేం పిరికివారు కాదమ్మా. వారు అలా చెయ్యరు. దృఢంగా శిలలా యీ రాటుపోట్లకి నిలబడగలరు." అంది వసంత.

"రాతికికూడ పతనం వుంటుంది వసంతా — పైపై రాటుపోట్లకి నిలవగలదు. లోపల్లోపల దొల్లేసుకునీ నాశనం కాగలదు. యింకా ఆలస్యం చేయకుండా వెళ్ళి వాడిని తీసుకురా వసంతా...." రెండు చేతులలో ముఖం కప్పుకుని ఆ ముసలి తల్లి బావురుమంది.

వసంత దుఃఖం ఆగలేదు....

వసంతకిప్పుడు ఆ క్షణంలో భయం వేసింది.

ఆకాశం వర్షం జోరుగా కురుస్తూంది.

"వెళ్ళనా, వసంతా?" జాలిగా సీత

వంగా అడుగుతున్నారు శాంతమ్మగారు.

"వెళ్తానమ్మా. వెళ్తాను," అంటూ యింక ఆగకుండ అవతలికి పరుగెట్టింది వసంత.

'అమ్మా యిలా అర్ధరాత్రి వుంది' వెనకనుంచి ఆత్రంగా అరిచారు శాంతమ్మగారు.

"నాకు తెలుసు" అంటూ ఆగక తోట కేసి పరుగెత్తింది—వసంత.

ప్రకృతి వసంత మనస్సులాగే భీభత్సంగా వుంది.

ప్రకృతి రావుగారి ప్రస్తుత స్థితిలాగే భయంకరంగా వుంది.

* * *

ఆ వర్షంలో, ఆ ఉరుములు మెరుపుల్లో తోటలోకి కారొకటి వచ్చింది.

సాదా చీర కట్టుకుని తలనిండా కొంగు కప్పుకుని కారులోంచి బంగాళా లోకి ఒక్క పరుగు పెట్టింది కారు దిగిన ఒకామె.

తలుపు తోసుకుని లోపలకు చూసింది.

శూన్యంలోకి చూస్తూ భయంకరంగా వున్నారు రావుగారు.

గుమ్మంలో స్త్రీ మూర్తిని చూడగానే ఒక్కసారి కళ్ళు నులుపుకొని చూశారు పరీక్షగా.

"మహా..." అంటూ నమ్మలేనట్టు అరిచారు.

"అవును, నేనే వచ్చాను." అంటూ తలమీద ముసుగు తొలగించి, కొంగుతో చేతులమీద తడి తుడుచుకుంటూ లోపలికి వచ్చింది స్వర్ణముఖి.

"ఆగు. ఒక్క అడుగుకూడ ముందుకు వెయ్యకు.' గర్జించారు రావుగారు. ముందుకి వంగి, బల్లమీద పడేసివున్న తుపాకిని నిర్లక్ష్యంగా అందుకున్నారు. రెండు చేతులూ గెడ్డం కిందకి చేర్చి అలాగే నిలబడిపోయింది స్వర్ణముఖి. ఆమె కళ్ళు భయంతో నిండాయి. చేతులు కూడ వణుకుతున్నాయి. "రావుగారూ! నేనెంతో ఆత్రంగా వచ్చాను మీతో మాట్లాడాలని నన్ను లోపలికి రానివ్వండి" అంది ప్రాధేయపడుతున్నట్టు.

రావుగారిదేం వినేస్థితిలో లేరు కోపంతో ఒణికిపోతున్నాడు. చేతిలో కాలుతున్న సిగరెట్టు గదిలో మూలకి విసిరాడు.

"ఇంకా ఏం మాట్లాడాలని? నిన్నెవరిక్కడికి రమ్మన్నారు?"

"నన్ను మీరు రమ్మనలేదు. మీ వసంత అంతకంటే రమ్మనలేదు...

"నోర్ముయ్. ఆమె పేరుకూడా నువ్వు ఉచ్చరించకూడదు... ఎందుకొచ్చావు? నీ కట్టుకథలు మాని సూటిగా విషయం చెప్పు." చేతిలో వున్న చిన్న పిస్తోలుమీద దృష్టి ఉంచి సమాధానంకోసం ఆగారు.

స్వర్ణముఖి విషాదంగా నవ్వింది.

"నేను నిజం చెప్పినా మీరెప్పుడు నమ్మతారా?" అంది.

"నువ్వెంత ద్రోహం చేశావు నాకు? నేను నీకేం లోటు చేయలేకపోయినా, నిన్ను

పూర్తిగా నమ్మినా—నువ్వు నమ్మినావా నన్ను? నిన్నెలా నమ్మమంటావు? ....."

"నామాట నమ్మకపోయినా ఫరవాలేదు. వినండి చాలు." అంది నెమ్మదిగా స్వర్ణముఖి.

"నేను చాలా ఆలోచించి యిక్కడికి రావాలని నిర్ణయించుకున్నాను రావుగారూ. నా మనస్సులో పెనుతుఫాను రేపి వెళ్లింది మీ వసంత."

"అంచేత? అసలులేదన్న నీ కొడుకుని మధ్యపెట్టి మా జీవితాలతో ఆడుకుందామని ప్లానువేశావా.... నీ బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు.... మీరంతా డబ్బు మనుషులు. డబ్బుకోసం ఏమైనా చేస్తారు .... ఛీ ఛీ" అంటూనే గ్లాసు అందుకున్నారు వంగి బాటిల్ అందుకున్నారు. స్వర్ణముఖి అలాగే గుమ్మం దగ్గిర నిలబడివుంది ఆమె రావుగారికేసి భయంగా చూస్తూంది. ఈ మధ్యకాలంలో ఇంతగా ఎప్పుడూ తాగలేదు వారు. అసలీమధ్య తాగడమే లేదన్న సంగతి గుర్తుకొచ్చిందని.

"రావుగారూ, ఇంకచాలు. ఇప్పటికే

మీరేంచేస్తున్నారో మీకు తెలియటంలేదు' బాధగా అంది.

"నాకు బాగా తెలుస్తూనే ఉంది స్వర్ణ. ఎందుకు తెలియటం లేదు? తాగినంత మాత్రాన మరచిపోతానా? .. నీ కింకా దబ్బుకావాలి. అంతేనా?"

"నాకేం అక్కరలేదు. నేనిప్పుడు వచ్చింది వేరే పనిమీద. మీరు కొంచెం వినే స్థితిలోకి వస్తే ఎంతో బాగుంటుంది."

"వింటాను చెప్పు. రా, యిలావచ్చి పక్కన కూర్చో" అంటూ కుర్చీ చెయ్యి చూపెట్టాడు—చేత్తోతట్టి. స్వర్ణముఖి అర క్షణం ఆలోచించింది. ఇలా దూరంలో నిలబడే కంటే వారి దగ్గరగా కూర్చొని మాట్లాడ్డం—సులభం అనుకుంది. రెండడుగుల్లో వారి దగ్గరకువచ్చి ఆగింది. రావు గారికి ఎదుటగా కుర్చీలో కూర్చుంది.

అంత వానలో చలిలో ఆమె నుదుట చిరుచెమటలు పడుతున్నాయి.

ఎలా ప్రారంభించాలో తెలియక మాటలు తడబడుతున్నాయి.

రావుగారామెను చూసి నవ్వారు

"నువు కూడా మాటలకి తడుము కుంటూంటే నాకు ఆశ్చర్యంగా వుంది. నువ్వేంచెప్పకు. నే చెప్పేదివిను." అంటూ గ్లాసు అందుకున్నారు "నీకు పుట్టినకొడుకు అప్పుడే పోయాడని ఎందుకు చెప్పావు? ఇప్పుడు ఉన్నట్టు ఎందుకు చెప్పవలసి వచ్చింది? ముందు దీనికి సమాధానంకావాలి నాకు." అన్నారు గంభీరంగా.

వర్షంజోరు ఎక్కువ అయింది. ఉండుండి గట్టిగా ఉరుములతో ఆకాశం దద్దరిల్లి పోతోంది. మెరుపు మెరిసినప్పుడల్లా కిటికీ అద్దాల్లోంచి భయంకరంగా కనిపిస్తోంది.

వీస్తున్న గాలిజోరుకి చెట్లుఊగిపోతూ రకరకాల చప్పుళ్ళు చేస్తున్నాయి.

పరుగున తోటలోకి వస్తున్న వసంత కాలు జారి పడింది. ఆత్రంలో భయంతో ఆమె కాలు నేలమీద ఆనటంలేదు స్పీడుగా వస్తూంది. తలా దులుపుకుంది చీకటి పొదల్లో తడిసి కొళ్ళకి అడ్డం పడుతున్నాయి. తడిసిన జుట్టు కొసలంట నీరు కారుతోంది.

'అమ్మగారి భయమేకాని నిజంగా అలా చేస్తారా? చెయ్యరు' అని తనకు తను ధైర్యం చెప్పకుందామె.

కలవరపడిపోతుంది వసంత ఎంత ధైర్యం చెప్పుకున్నా ఆమె గుండె దడ ఎక్కువ అవుతుంది గాని తగ్గటంలేదు. రావుగారిని ఎలాంటి స్థితిలో చూస్తానో అన్న భయం. వసంత మెదడులో దడ పుట్టిస్తూంది.

"అమ్మగారి పిరికితనం ... వచ్చే సిందేమిటి?" అని హెచ్చరించుకుంది. తోటలో ఇల్లు కన్పించగానే ఎంతో ధైర్యం వచ్చింది... వర్షంలో తడిసిన తోట భయంకరంగా వుంది. వర్షం చప్పుడు ఆ నిశ్శబ్దంలో వికృతంగా వినిపిస్తూంది. ఉండుండి మెరిసిన మెరుపులో తోట ఒక్క వెల్గు వెల్గి ఆరినట్టువుంది.

కిటికీల అద్దాలు మూసివున్నాయి. కాని లోపలి వెల్గు తెలుస్తూంది. వసంత ఆత్రంగా మెట్లెక్కి వరండాలోకి వెళ్ళింది.

తలుపు తోసింది. కాని తెరుచుకోలేదు. మళ్ళీ పిరికితనం ఆవరించుకొంది వసంతలో. "ఏమైంది? ఏమయి వుంటారు? లైటు వెల్గుతూందే!" అంటూ ఇంటి వెనకవైపుగా పరుగెత్తింది – వెనక పక్క తలుపూ వేసే వుంది. "రావుగారూ, తలుపు తెరవండి" అంటూ గట్టిగా బాదడం ప్రారంభించింది. ఆమె కంఠస్వరం హిస్టీరికల్‌గా తయారవుతోంది. దుఃఖంతో పూడుకుపోతోంది. ప్లీజ్. "నాకోసం తలుపు తెరవండి." అంటూ తలుపుకి తలాన్చింది. భోరుమంది.

స్వర్ణముఖి సమాధానం కోసం ఎదురుచూస్తూ గ్లాసుకేసి చిత్రంగా చూస్తున్న రావుగారికి వసంత పిలుపు వినిపించి అదిరిపడ్డారు. ఒక్క ఉదుటున లేచి వీధి తలుపు తెరిచారు. కాని ఎవరూ లేరక్కడ.

"పెరటివైపు నుంచి కొట్టారు తలుపు. నేను తెరవనా?" అడిగింది స్వర్ణముఖి.

సమాధానం చెప్పకుండానే అటు పరుగెత్తారు రావుగారు. తాగిన మైకంతో వారి చేతులకి డైరెక్షన్ లేకుండా వుంది. ఎలాగో కష్టపడి తలుపు తెరిచారు.

తలుపుకి తలాన్చి ఏడుస్తున్న వసంత అలాగే ముందుకి ఒరిగిపోయింది.

"వసంతా! నిజంగా నువ్వేనా?" అంటూ ఆమెను తన కౌగిట పొదవి పట్టుకున్నారు.

"నేను ఓడిపోయానండీ, ఓపలేకుంటున్నాను. మీరు..." ఏదో అనబోయిన వసంత అలాగే పడిపోయింది. 'వసంతా' అంటూనే ఆమెను రెండుచేతుల్లోకి తీసుకుని గదిలోకి నడిచాడు... పక్కగదిలో మంచంమీద పడుకోపెట్టాడు. తాగిన మైకం అంతా ఆ క్షణంలో తొలగిపోయినట్టుంది. చిన్న టవల్ తడిపి తీసుకొచ్చారు. ఎంతో సుకుమారంగా, ప్రేమగా తుడిచారు.. వసంత మైకంగా [illegible]ంది. అలసిపోయిన ఆమె కళ్ళకింద నల్లగా నీడ పరచుకుంది.... కంటి కొస వెంట జారిపడ్డానికి సిద్ధంగా వుందో కన్నీటి బొట్టు. వసంత పట్ల జాలితో, బాధతో, ప్రేమతో నిండిపోయింది రావుగారి మనస్సు.

---

డాన్సర్‌గా పేరుపొందిన ఒకసినీతార వద్దకు ఒక సినిమా నిర్మాత వచ్చాడు.
"మీరు జాకెట్టు, చీరతో డాన్స్ చేస్తేంటే అయిదువేలు ఇవ్వగలం. వట్టి చీరతో మాత్రమే డాన్సు చేయడానికి ఒప్పుకున్నారంటే పదివేలు యిస్తాం" అన్నాడు ఆ నిర్మాత

"నాకు పదిహేనువేలు అడ్వాన్సుగా కావాలి. అంత డబ్బు కావాలంటే డాన్సు ఎలా చేయాలో చెప్పండి.... నేను రెడీ." అంది డాన్సర్.

'వసంతా హాయిగా పిల్లల మధ్య పిల్లిలా, చీకూచింతా లేకుండా బ్రతికే నిన్ను తెచ్చి యిక్కడ బంధించి—హింసించాను. నన్ను క్షమించు వసంతా!'' ఆమె గుండెల మీద తలాన్చి కళ్ళు మూసుకున్నారు రావుగారు.

ఆ నిమిషంలో రావుగారి మనస్సులో తమ ప్రేమ కథంతా సినిమా రీలులాగ తిరిగింది.

అప్పుడే కళ్ళు తెరిచింది వసంత. తన గుండెలమీద బరువుగా ఆనివున్న రావుగారి తలని చూసింది. తన రెండు చేతులతోను ఆ తలని గట్టిగా కౌగిట చేర్చుకుంది. చిందరవందరగా వున్న ఆ జుట్టులో వేళ్ళు పెట్టి ఆడుకుంది.

"వసంతా నువ్వు నిజంగానే వచ్చావా? నిన్ను మళ్ళీ చూస్తాననుకోలేదు—యిక్కడికి వచ్చినప్పుడు.... మనం తొలిసారి యీ యింట్లోనే మనసులు విప్పి మాట్లాడుకున్నాం. ఈ కడసారికూడా'' బాధగా అన్నారు

వసంత తన చేత్తో వారి నోరు మూసింది.

'అలా అనకండి .. ప్లీజ్. నేను భరించలేను ...మీరు నాతో దెబ్బలాడండి. అంతే కాని అలా ఓడిపోయినట్లు మాట్లాడకండి'' అంది. "మనలో ఒకరం ఓడిపోక తప్పదు. నేను ఓడిపోయాను రావుగారూ, ఓటమిని అంగీకరిస్తున్నాను. మీ ఇష్టంవచ్చినట్టే కానివ్వండి'' అంది క్షీణించిన కంఠస్వరంతో—వసంత

దెబ్బతిన్న పులిలాగ లేచి నిలబడ్డారు రావుగారు.

"వసంతా నువ్వెందుకొచ్చావిక్కడికి? మనం అలా దెబ్బలాడుకునే విడిపోయే వాళ్ళం కదా. నాతో చచ్చిపోవాలనుకుంటున్న కోరికలని ఎందుకు పెంచాలని చూస్తావు?''

"రావుగారూ, అలా అనకండి, మీకొక్కరికేనా కోరికలుండేది.... నా గుండెల్లో చూడండి. ఆ కోరికల మంటలు మీరు చూడలేరు. అమ్మగారు ఎంత భయపడుతున్నారో తెలుసా? మీరు పిస్టల్ తెచ్చారు. ఆమె గుండె వేయి వ్రక్కలయింది. ఈపాటికి మీరు. . .'' భయంగా రావుగారి ముఖంకేసి చూస్తూ ఆగింది వసంత.

'కాల్చుకు చచ్చిపోయివుంటానని వూహించారా? ..''

"నేను కాదు ... మీ తల్లిగారూహించారు. మిమ్మల్ని బాగా అర్థం చేసుకోగలను నేను....'

"అవును. నన్ను నువ్వు అర్థం చేసుకొన్నంత బాగా ఎవరూ అర్థం చేసుకోలేరు కూడా.'' అంటూ లేచినిలబడ్డారు. "నువ్వు విశ్రాంతిగా పడుకో. మనకో అతిథి వచ్చింది'' వ్యంగ్యంగా ఓ చిన్న నవ్వు రావుగారి పెదవులు తాకి మాయమైంది. వసంత లేచికూర్చుంది. "అతిథా? ఎవరు?'' అంటూనే నిలబడింది. తడిసిన ఆమె చీర బురద కొట్టుకునివుంది. అలసిన వసంత



గాలిలో తీగలాగా వూగిసలాడింది.

"అన్నను వసంతా, స్వర్ణముఖి వచ్చింది."

"ఏది ఎక్కడవుంది..." ఆత్రుతగా అడిగింది వసంత. రావుగారి చొక్కా రెండుచేతులతో పట్టుకుని వూపేస్తూ "రావుగారూ, స్వర్ణముఖి రాక ఎంత ముఖ్యమో వూహించలేరా?" అడిగింది. తన చొక్కాను గట్టిగా పట్టుకున్న వసంత చేతులమీద తన రెండుచేతులూవేసి నొక్కి పట్టుకున్నారు రావుగారు.

"వసంతా! వసంతా!" అంటూ ఆవేశంగా దగ్గరకు తీసుకోపోయారు.

"ఆగండి రావుగారూ, స్వర్ణముఖి ఎక్కడ? మీరుమాట్లాడరా? ఏంచెప్పింది?" ఆత్రుత ఆపుకోలేక అడిగింది.

వసంత రెండు భుజాలమీద చేతులు వేసి కుదుపుతూ "యూ ఆర్ మై డెత్ వసంతా," అన్నారు ఆవేశం నిండిన గొంతుకతో. "ఇంకెప్పుడూ నన్ను దెబ్బ తియ్యలేరు..."

"అలా అనకండి రావుగారూ, మీరు వేసిన దెబ్బలు కంటికి కనిపించడంలేదు మీకు....అవే వచ్చిన చిక్కు. అయినా మీరు నన్ను ఆజ్ఞాపించలేరు. నోరు నొక్కలేరు. యీ చివరి క్షణంలోకూడ నేను మార్గంకోసం ప్రయత్నిస్తాను. మీమనస్సు చుట్టూ ఓ చిన్న ఇనుప గోడవుంది. దానికి మీ పట్టుదల తోడైంది. ఆ మొండితనం

పగులకొట్టి, అనువగోడని ఛేదించాలి. మిమ్మల్ని లొంగతీయాలి రావుగారూ, అదే నాధ్యేయం...." ప్రేమ నిండిన కళ్ళతో రావుగారి ముఖంలోకి చూస్తూ అంది వసంత.

అప్రయత్నంగా రావుగారు నవ్వారు.

"లొంగదియ్యక్కర్లేదు వసంతా—నేను లొంగిపోయాను. నువ్వే గెలుస్తావులే." అన్నారు

వసంత మనస్సు తేలిక పడింది... హాయిగా నిట్టూర్చింది..

చిన్న దగ్గు వినిపించడంతో యిద్దరూ గుమ్మంకేసి ఒక్కసారే చూశారు.

స్వర్ణముఖి నిలబడివుంది.

వసంత ముఖం సిగ్గుతో ఎర్రబడింది. తనఆనందం చూడకని తల దాచేసుకుంది.

"వసంతా మీరు మాట్లాడుకోవడం అయితే—నతో కాస్త మాట్లాడుతారని వేచివున్నాను" అంది.

"రా వసంతా, మాట్లాడుకుందాం." అని వసంతచేయి అందుకున్నారు రావుగారు.

వసంత తన ఓరకేసి చూసుకుంది.

"పరవాలేదు, బీరువాలో నా కోటు వుంటుంది" అన్నారు రావుగారు.

"పోనీ రేపు ఉదయం మాట్లాడుకుందాం రావుగారూ మీరు వసంతని యింటికి తీసుకెళ్ళండి" అంది స్వర్ణముఖి.

వసంతకేసి చూశారు రావుగారు.

"లేదు. మనం మాట్లాడాకే వెళ్ళడం. కండి, కూర్చుందాం," అంటూ వసంతే ముందు హాల్లోకి దారితీసింది..

"తొందరేం లేదు వసంతా, స్వర్ణముఖికి నువ్వు వచ్చి వెళ్ళాక—ఓ క్షణంకూడా మన స్థిమితం లేనట్టుంది. ఆమెకూడా నువ్వు గెలిచినట్టుంది. వసంతా—నేనూ, స్వర్ణముఖీ ఎవరూ నీకెదురు తిరిగి-నిలిచే శక్తిలేదు వసంతా" అన్నారు రావుగారు.

వసంత రావుగారి ముఖంమీద నుంచి స్వర్ణముఖి ముఖంమీదికి మళ్ళించింది—తన దృష్టి. రావుగారి మాటలు ఆమెకు అమృతపు సోనల్లాగ తోచాయి. ఏమీ మాట్లాడలేకపోయింది.

"నిజం వసంతగారూ, మీతో మాట్లాడి వంపించేశాక నాలో మానసిక సంఘర్షణే కాదు చిన్న ఎత్తు యుద్ధం ప్రారంభం అయింది. నా పొగరుని, వగరుని కూడా మీతోపాటు తీసుకు వెళ్ళిపోయినట్టయింది. నా మనస్సు చుట్టూ కట్టుకున్న గోడ కూలిపోయింది. నాకు రక్ష లేకుండా పోయింది....వసంతగారూ, నా నిర్లక్ష్యం. నా పిరికితనానికి ముసుగే అనిపించింది. మానిపచ్చపడిపోయా యనుకున్న గాయాలని తిరిగి రేగించారు మీరు. నాలో అణచివేసుకున్న కోరికలు కదిలించారు. చంపేసుకున్నా ననుకొన్న హృదయం మూల్గుతూ లేచేలా చేశారు కావాలని మాతృత్వపు కోరికని చంపుకొన్నాను కాని అది మీరు రెచ్చగొట్టడంతో విజృంభించి మనశ్శాంతి లేకుండ చేసింది. చాలా కాలం

శరిపత్తి, రష్మిధారలమధ్య గుర్తించాను నేనుకూడా తల్లినని. ఈ నగ్నసత్యం— విషపు మాత్రలా వుండేది-కాని అదే ఇప్పుడు నన్ను దొలచేస్తోంది వసంత గారూ—"

"ఓహ్, స్వర్ణముఖి...." ఆమె రెండు చేతులూ తన చేతుల్లోకి అందుకుంది వసంత.

"వసంతా, నిజమైన ఆనందం—నా కొడుకులోనే లభిస్తుందని నా కళ్లు తెరిపించావు. వాడు లేకనుకుని బ్రతికినన్నాళ్లీ నా మనసేం బాధపడలేదు. కాని నీ ద్వారా విన్నాక యిక్క మనసు నిలవడలేదు వెంకన్న తాత గుడిసెకి వెళ్ళవచ్చాను వసంతా. వాడు నిజంగా మాణిక్యంలా మెరుస్తున్నాడు ఆ మురికి కూపంలో. పూర్తిగా నా నాశనం అయిపోకుండా నా కళ్ళు తెరిపించావు. యిక నా జీవితానికి వాడే ధ్యేయం వాడిని కళ్ళలో పెట్టుకు పెంచుకుంటాను." ఆనందంగా, ఉద్వేగంగా అంది స్వర్ణముఖి.

వసంతకి ఆనందంతో నోట మాట రాలేదు. ఉక్కిరి బిక్కిరైంది.

"స్వర్ణముఖి హైద్రాబాదు వెళ్లిపోతుంది వసంతా, అక్కడే తన క్రొత్త జీవితం ప్రారంభిస్తుంది." అన్నారు రావుగారు.

"అవును వసంతా, నీకు చాలా విశాలమైన హృదయం యిచ్చాడు భగవంతుడు. రావుగారు చాలా దయతో ఆర్థికంగా నాకు ఏర్పాట్లు చేశారు. మీరిద్దరూ సుఖంగా జీవించాలని మనసారా కోరుతున్నాన్నేను. నాకూ రావుగారికీ యింతే సంబంధం లేదు. ఈపిల్లవాడి మూలంగా మీ ఇద్దరి మధ్యా బేధాభిప్రాయం వద్దు. నువ్వానం

### మంచిపని

సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యత నెరిగి ప్రవర్తించినప్పుడు సమ సమాజ స్థాపన తప్పకుండా జరుగుతుంది. డబ్బు సంపాదించటం చాలామంది చేస్తుండొచ్చుగాక, తమ సంపాదనలో నుంచి కనీసం కొంత భాగాన్నైనా హీనస్థితిలో వున్న పేద మానవుల కోసం వెచ్చించటం చేసేది మాత్రం అతి తక్కువమందే వుంటుంటారు

సరైన విజ్ఞానం లేక, వారి జీవనస్థితిని పట్టించుకొనేవారే కనపడక తాడూ బొంగరం లేని బ్రతుకులు గడిపేవారిలో పూసలోళ్లు ఒకరు మద్రాసులోని సైదాపేటలోగల తిరువళ్లువార్ వేదపాఠశాలలో జరిగిన శ్రీ గాయత్రీ వేడుక సందర్భంగా యీ పూసలోళ్ల పిల్లలకు తన త్యాగనిరతితో ఉచితభోజనం ఏర్పాటు చేశారు. శ్రీ దొడ్డాల జయశంకర్ ఆ సందర్భంగా జరిగిన సభలో ప్రముఖ సినిమా కవి కన్నదాసన్, శ్రీ జయశంకర్, వేదపాఠశాల సెక్రటరీ శ్రీ రఘుపతి వేదపాఠశాలకు ఇతోధికంగా సాయం చేయవలసిందిగా ధనికులను కోరారు

దంగా వున్న సమయంలో ఎప్పుడైనా వాడినోసారి తల్చుకో. అదే పదివేలు" అంది స్వర్ణముఖి.

"ఎప్పుడూ నా హృదయంలో వుంటాడు వాడు. తొలిసారి చూసినప్పుడే వాడు నా హృదయం దోచుకున్నాడు. ఒక్కటే నేను వాడికి ఉత్తమసి చూపిస్తానని ప్రామిస్ చేశాను. నేనే వాడిని రేపు మీ చేతుల్లో అందిస్తాను. మీరు కాదనకండి" అంది వసంత.

"అలాగే. మీరిద్దరూ యింటికి వెళ్ళండి. నేనిక్కడే రాత్రి గడిపేస్తాను. ఉదయం బాబుని తీసుకుని వెళతాను" అంది స్వర్ణముఖి.

వసంత భుజంమీద చేయి వేశారు రావుగారు. "నా వసంతా. అమ్మ చాలా భయపడుతూ వుంటుంది. మనం యింటికి వెళదాం" అన్నారు వినీవినబడనంత మెల్లిగా.

వారు కదిలేదాకా గుమ్మంలో నిలబడి చూసింది స్వర్ణముఖి. తరువాత తలుపులు వేసి లోపలికి వెళ్ళిపోయింది.

కారు ముందు సీటులో రావుగారికి దగ్గరగా కూర్చుంది వసంత. ఇప్పుడామె మనస్సు ఆనందం అంచుల వెంట సాగుతోంది. ఎంతో విషాదంగా, ఎంతమందికో బాధాకరంగా ముగుస్తుందీ కథ అని భయపడింది. కాని స్వర్ణముఖి రాకతో మబ్బులు తొలగిపోయాయి.

"వసంతా! ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఏం లేదు .... ఎప్పుడు తెల్లవారుతుందా అని చూస్తున్నాను."

"అంతేనా."

వసంత మాట్లాడలేదు. ఆరాధన నిండిన కళ్ళతో రావుగారి ముఖం చూసింది. పక్కకి వంగి రావుగారి చేయిపైన ముద్దు పెట్టుకుంది. "కాదు. మనం ఎంత త్వరగా భార్యాభర్తలం అవుతామా అనికూడా ఆలోచిస్తున్నా"నంది.

"ఎందుకంత తొందర? ముందుకాలమంతా మనిద్దరిదే. అవునా?"

"అంతమాత్రంచేత - చేజారిన కాలం కూడకట్టుకోవద్దా?" అంది వసంత.

రావుగారు కారాపేశారు.


వింతగా వసంత ముఖంలోకి చూశారు. వసంత కళ్ళు ఆ చీకట్లో మిలమిల మెరుస్తున్నాయి.

"వసంతా, యు ఆర్ మై డెత్ రియల్లీ!" అంటూ వసంత పెదవులమీద ముద్దు పెట్టుకున్నారు.

"రండి ముందు యింటికి వెళ్ళి అమ్మగారితో మాట్లాడి తరవాత" అంది వసంత.

"వసంతా కొందరి జీవితాలెప్పుడూ అగాధపు అంచుల వయనిస్తాయెందుకో?" అన్నారు. కారు గేటు దాటుతోంది.

"జీవితాన్ని ఒక ఛాలెంజిగా తీసుకోడంవల్ల నాకిప్పుడు అగాధం అంటే కాదు. అగాధంలోకి దూకడం అన్నా భయం లేదు," అంది వసంత.




ఇద్దరూ ప్రేమ నిండిన కళ్ళతో ఒకరి నొకరు చూసుకున్నారు.

పోర్టికోలో ఆగింది కారు.

తను దిగి వచ్చి వసంతకి తలుపు తెరిచారు రాఘవగారు.

కొడుకు వసంతని వెంటపెట్టుకొస్తూంటే చూసిన శాంతమ్మగారి మనస్సులో వేయి దీపా లొక్కసారి వెలిగినట్టు అయింది.

"అమ్మా వసంతా" అంటూ ముందు కొచ్చారు.

"మమ్మల్ని దీవించమ్మా!" అన్నారు తల్లిపాదాలకి నమస్కరిస్తూ. వసంత కూడా వారి పక్కనే వంగింది.

"వసంతా, తల్లీ మళ్ళీ ఏం గొడవలు తెచ్చుకోరు కదా!" వస్తున్న కంటినీరు ఆపుకొంటూ అడిగారు శాంతమ్మగారు.

"లేదమ్మా. మమ్మల్నిక ఎవరూ వేరు చెయ్యలేరు. మీ మనస్సు నొప్పించాను. క్షమించండి" అంది వసంత.

"నాయనా, వసంతని గదిలోకి తీసుకు వెళ్ళు. రేపు ఉదయం చూసేదాకా నాకు నిద్రపట్టదు. పిల్లలు ఏడ్చి ఏడ్చి పడుకున్నారు." అన్నారు.

వసంత రాఘవగారూ పిల్లల గదిలోకి వెళ్ళారు. సుధీ, శాంతీ హాయిగా నిద్రపోతున్నారు. ఏడ్చినట్టు వారి కళ్ళే చెప్తున్నాయి. కంటినీరు చెంపలమీద చారికల్లా ఆరిపోయింది

"నీకు నిద్ర వస్తూందా వసంతా?" ఆమె నడుంమీద చెయ్యివేస్తూ అడిగారు.

వసంత రాఘవగారికేసి తిరిగింది.

వారి భుజా మీద చేతులు వేసింది. ఆమె కళ్లు కోర్కెతో మత్తుగా వున్నాయి.

"రాదు నాకు నిద్ర ఎలా వస్తుందను కున్నావు?" అంది.

"అయితే పద నా గదిలో కిటికీలో కూర్చొని సూర్యోదయం చూస్తూ కబుర్లు చెప్పుకుందాం" అంటూ అటు దారితీశారు.

తెరచిన కిటికీ ముందర సోఫాలో అతిసన్నిహితంగా కూర్చున్నారిద్దరూ. మనస్సుల్లో కోకొల్లలుగా మాటలున్నాయి. కాని వారికి వాటి అవసరం లేకపోయింది. ఒక్కస్పర్శ చెప్పగలిగినప్పుడు వేయి మాటలెందుకు?

అలా కౌగిలి వీడక కూర్చున్న వారికి- తూరుపు తెల తెలవారడం యిట్టే కన్పించింది. అక్కడా అక్కడా ఓ కాకి కూస్తోంది

"వసంతా ఈ రోజు మళ్ళీ మనం భార్యాభర్తల్లాగే కలుసుకోవాలి....నేనింక నీకు దూరంగా ఓ క్షణంకూడా వుండ లేను వసంతా, మనింట్లో అమ్మ నమ్మిన దేవుడి ముందు మనశాస్త్రుర్లు గారిని పెళ్ళి చేయమంటాను" అంటూ వసంత అలసిన కళ్ళు ముద్దుపెట్టుకున్నారు.

"నేను ఉదయమే సూర్యాన్ని పంపించాలి వాడికి తల్లి కావాలని ఎంతో ఆశ వాడి కోర్కె యీనాడు తీరుతోంది, నా కెంత ఆనందంగా వుందో!" అంది రావు గారి చేయి అందుకుంటూ.

"నీ యిష్టం. కాని పెళ్ళి నా యిష్టం!" అంటూ క్రిందికి దిగిపోయారు రావుగారు.

వసంత హృదయంలో వెయి కోయిలలు గొంతువిప్పి పాడసాగాయి.

తన గదిలోకివెళ్ళి స్నానాదులు ముగించింది. క్రిందికి దిగి అమ్మగారి పూజ గదిలోకి వెళ్ళి నమస్కరించి వెంకన్న తాత యింటికి బయలుదేరింది వసంత.

వసంతని చూడగానే సూర్యం పరుగెత్తి వచ్చాడు. 'మీరింక రారనుకున్నాను' అన్నాడు భయంగా.

'అలా ఎందుకనుకున్నావు. నీకు అమ్మని తెస్తానని చెప్పానుగా?' అంది వసంత.

వాడిని వెంటపెట్టుకుని కోటలో బంగళాకి వెళ్ళింది అప్పటికే స్వర్ణముఖి లేచి యిటూ అటూ పచార్లు చేస్తోంది కాలు కాలిన పిల్లిలా.

"వచ్చావా" అంటూ వసంత పక్కనే వున్న కుర్రాడిని చూసి ఆగిపోయింది స్వర్ణముఖి.

"సూర్యం! అమ్మ యిదిగో. నిన్ను పెంచి పెద్దచేసి చదివిస్తారు. నువ్వావిడ కొడుకువి" అంటూ సూర్యం చెయ్యి స్వర్ణముఖి చేతిలో వుంచింది వసంత.

"నిజంగానా? నన్ను పంపించెయ్యరు కదూ?" అమాయకంగా అడిగాడు సూర్యం.

వాడి ముఖం చూసి, వాడి మాటతీరు చూసి స్వర్ణముఖి గుండె కరిగినట్టయింది.

"బాబూ, నాకు పిల్లలు లేరు. నిన్నే చూసుకుని బ్రతుకుతాను. రా" అంటూ గట్టిగా గుండెలకద్దుకుంది, వాడి ముఖాన్ని తలని ముద్దులతో ముంచెత్తింది.

ఆ దృశ్యం చూసి వసంత కళ్లు చెమర్చాయి. వసంత నిశ్శబ్దంగా అక్కడినుంచి కదలింది. ఆమె ఉనికి గుర్తించే పరిస్థితిలో లేదు స్వర్ణముఖి. తనకి పరిచయం అయిన తోట దారులవెంట తిరుగుతూంటే కొత్త అనుభూతులు కలగసాగాయి వసంతకి.

నెమ్మదిగా తేలికపడిన మనస్సుతో ఇల్లు చేరింది....

ఎండకొంచెం తీవ్రం అవుతోంది.

పూజ గదిలోంచి శాస్త్రుల్లుగారి గొంతు ఖంగున మ్రోగుతోంది...

అంత నిరాడంబరంగానూ వసంత రావుగారి పక్కన పెండ్లి పీటమీద కూర్చుంది.

శాంతమ్మగారి కళ్ళు వింత వెల్గులతో నిండాయి. తననీ, తన కొడుకునీ అర్థం చేసుకున్న వసంత ఆ యింటి కోడలుగా స్థిరపడ్డ—ధైర్యాన్నిచ్చింది సరస్వతమ్మకి.

పిల్లలు నిద్రలేచి వచ్చేసరికి—వసంత

పెళ్ళి అయిపోయింది.

"టీచర్" అంటూ పిల్లలామె చేతులు పట్టుకున్నారు.

"టీచర్ కాదు మమ్మీ" అంటూ రావుగారు సుందిని ఎత్తుకున్నారు.

అందివచ్చే కాళ్ళనే గట్టిగా కౌగలించుకుంది శాంతి.

"అమ్మాయిగార్లు రండి రండి. తోటలో యిల్లు శుభ్రం చేస్తున్నాడు పీరాయి— చూస్తాం" అంటూ మాకాలు పిల్లల్ని పిలిచింది.

రావుగారు తల్లికేసి చూశారు.

"అవునురా, మీరిద్దరూ ఓ నాలుగు రోజులు హాయిగా అక్కడ వుండుర గాని. ఈలోగా నేనిక్కడ యిల్లు సరిచేయిస్తాను అన్నారు ఆనందంగా.

వసంత సిగ్గుతో తల వంచుకుంది.

"పైకిదా వసంతా నీతో మాట్లాడాలి" అన్నారు నెమ్మదిగా రావుగారు.

వసంత ఎవరేనా వున్నారేమోనని యిటూ అటూ చూసి పైకి పరుగెత్తింది. తన గదిలోకి వెళ్ళి నిలబడింది.

రావుగారుకూడా వెనకే వచ్చినట్టుంది. వసంతని లేవదీసి గట్టిగా కౌగిట చేర్చుకున్నారు. 'వసంతా!' అన్న పిలుపులో యింత మత్తు వుందని వసంతకే తెలియలేదు.

క్రింద హడావిడి ఎక్కువైంది.

"బాబుగారూ," అంటూ పిలుపు కరణం, మునసబులు, పెద్దలు చూడ వస్తున్నారిప్పుడే—రావుగారి పెళ్ళిసంగతి అప్పటికప్పుడే ఆ పల్లెంతా పాకింది!

"చూశావా! మనకి ఆటంకాలు ప్రారంభం' అంటూ వసంతని వదిలారు.

"ఎడబాటులో తీపి వుంది. ఎదురు చూడ్డంలో ఆనందం వుంది. వెళ్ళండి" అంది వసంత నవ్వుతూ. "మీ ఆడవాళ్లు చాలా కఠిన చిత్తులు వసంతా. ప్రేమికుల హృదయం ఎంత బాధ పడుతుందో ఊహించలేరు" అన్నారు—

"అలాగా!" అంటూ వసంత రావుగారిని మెల్లిగా సాగనంపింది.

పైకి చూస్తూ క్రిందకి దిగివస్తున్న రావుగారిని చూసి "రావయ్యా రా' అంటూ ఆహ్వానించారు మునసబుగారు.

నవ్వుకుంటూ నమస్కారం పెట్టి వారితో పాటు కూర్చున్నారు రావుగారు.

"ఇంత గప్‌చిప్‌గా పెళ్ళిచేసుకుంటే ఎలాగయ్యా, వూరి పెద్దని మొత్తు కరివి...." అడిగారు.

"వసంతకివే ఇష్టంలేదు ... అందుకే అయినా...." రావుగారి మాటల మధ్యలోనే ఆపేసి "మళ్ళీ అయినా అంటున్నారు. కాపురం పట్నం తరలిస్తారా" కరణంగారు అడిగారు.

"అది వసంతకి యిష్టం వుండదండీ" అంటూ నవ్వేశారు రావుగారు.

—: సమాప్తం :—

పాలితుల సౌకర్యాలకు, వారి కనీసావసరాలు తీరేందుకు పాలకులు జాగ్రత్తలు తీసుకోనప్పుడు సామాన్య మానవుడు ఆకలితో అలమటించి ఆక్రోశిస్తున్నప్పుడు ఆ వ్యవస్థలో మార్పు కోరడం నేరమా?

—సి. ప్రకాష్



సి.హెచ్. మధు

---

"నేను సత్యమే పలుకుతాను. అబద్ధమాడను" అన్నాడు భగవద్గీత ముందు పెట్టగానే బోనులో నిల్చున్న ముద్దాయి ప్రకాశ్.

గ్యాలరీలో కూర్చున్న ప్రజలు కొందరు నివ్వెరపోయినట్టు చూచారు.

కోర్టు హాలంతా ప్రేక్షకులతో నిండి వుంది. ఒక వూరుకు వూరే తరలి వచ్చి గ్యాలరీలో కూర్చుంది.

ఎత్తయిన కుర్చీపైన నల్లకోటు వేసుకొన్న జడ్జి కూర్చున్నాడు. తెల్ల కళ్ళద్దాలు ధరించాడు. పైకి చూసుకొన్నాడు, చేతిలో కలముంది. ఆయనపైన రాష్ట్రపతి ఫొటో వుంది

హాలులో పైన నాల్గు పంకాలు తిరుగుతున్నాయి.

మధ్యన నలుగురు వకీళ్లు నల్లకోట్లు వేసుకొని కూర్చున్నారు.

"ఎవరైనా వకీలు కావాలా?" ప్రశ్నించాడు బోనులో వున్న ముద్దాయి ప్రకాశ్‌ను జడ్జి.

"అవసరం లేదండీ!" అన్నాడు ప్రకాశ్.

ముద్దాయి ప్రకాశ్ ముఖంలో ఏ విచారమూ లేదు. పెదవులపైన నవ్వుటి చిన్న నవ్వు! పరీక్షగా చూచేవారికి కనిపించగలదు. నేరో షర్టు వేసుకొన్నాడు. ధోవతి కట్టుకొన్నాడు. వెంట్రుకలు దూసినట్టుగా వున్నాయి కాని నూనె లేక పంకా గాలికి పైపైకి ఎగురుతున్నాయి.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రశ్నించటం ప్రారంభించాడు.

"మీ పేరు?"

"ప్రకాశ్."

"మీ వూరు?"

"అరుణాపూర్."

"ఏమి పని చేస్తారు?"

"వ్యవసాయం."

"మీ వూరిలో యువజన సంఘముందా?"

"వుంది."

"యువజన సంఘంలో ఏ పదవిలో వున్నారు?"

"అధ్యక్షులుగా వున్నాను."

"ఎవరైనా ఎలెక్ట్ చేసారా?"

"వూరు యువకులంతా అందులో సభ్యులు. వారే నన్ను ఎన్నుకొన్నారు."

"రిజిష్ట్రేషన్ అయిందా?"

"కాలేదు."

"ఇప్పుడున్న సర్పంచిని, ఆయన వర్గాన్ని కావాలని అప్రతిష్ట చేయటానికి మీరు వర్గముగా ఏర్పడి యువజన సంఘంగా పన్నాగం పన్నారని నేనంటాను మీరేమంటారు?" అన్నాడు ప్రకాశ్ కళ్ళల్లోకి చూస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్.

"అబద్ధం" అన్నాడు కోపంతో, కళ్ళల్లోకి చూస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్ కళ్ళల్లోకి చూస్తూ ప్రకాశ్.

"మీ వూరిలో కంట్రోల్ షాపుందా?"

"వుంది."

"ఎవరు నిర్వహిస్తారు?"

"శంకరయ్య."

"మే ఇరవైన శంకరయ్య దుకాణం వద్దకెళ్ళావా?"

"వెళ్ళాను"

"ఎందుకెళ్ళావ్?"

"కంట్రోలు ధాన్యాన్ని సరిగా పంచమని చెప్పటానికి."

"చెప్పారా?"

"చెప్పాం"

"కాదు. అబద్ధం. పోగానే మీరా దుకాణాన్ని లూటీ చేసారు" అరిచాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.


"నిజమే కాదు పోగానే దుకాణాన్ని దోయలేదు. చాలా సేపు నచ్చచెప్పిన తర్వాత—పంచటానికి ఆయన అంగీకరించకపోతే—గత్యంతరం లేని పరిస్థితిలో దుకాణంలోని సరుకు బయటకు తీశాం" అన్నాడు శాంతంగా ప్రకాశ్.

"దోపిడీకి నాయకత్వం వహించారా?"

"అది దోపిడీ కాదు ఆహార ఉద్యమము"

"మీరు నాయకత్వం వహించారా?"

"అందులో నేనొకడిని నాయకత్వం ప్రసక్తే లేదు"




జడ్జిదెసకు తిరిగి పబ్లిక్ ప్రాసిక్యూటర్ "మైలార్డ్! ఈయన యువజన సంఘం అధ్యక్షుడు. ఆనాడు దుకాణాన్ని దోపిడీ చేసినప్పుడు ఉన్నానని అంగీకరిస్తున్నాడు. అందులో భాగం పంచుకొన్నానని అంగీకరిస్తున్నాడు. కాని దుకాణదారు తన సాక్ష్యములో ఈయన నాయకత్వం వహించాడని, ఈయన ఆర్డర్ పైననే ఈ దోపిడీ జరిగిందని తేలింది. చూచినవారి సాక్ష్యంలోకూడా ఈయనే నాయకుడని స్పష్టంగా ఉంది. ఈయన అంగీకరించినంతమాత్రాన నిజం అబద్ధం కాదు వూరిలో ప్రతిష్ఠ పెంచుకోవాలని, ఉద్యమము పేరుతో దోపిడీకి నాయకత్వం వహించివూరిలో అరాచకత్వాన్ని సృష్టించాడు. యువకులను తప్పుదారి పట్టిస్తున్నాడు. మైలార్డ్, శాంతికి భంగం కలిగిస్తున్న ఈలాంటివారు దేశానికి చీడ పురుగులు. ఈలాంటివారు ఉండటం దేశాభ్యుదయానికి దెబ్బ. వీరికి కఠిన శిక్ష విధించమని కోరుతున్నాను."

గ్యాలరీలో వున్న వారెవరో "అబద్ధం శిక్షవద్దు" అరిచారు. గలభా కొంత ప్రారంభమైంది.

"ఆర్డర్! ఆర్డర్" అన్నాడు జడ్జి

కోర్టంతా నిశ్శబ్దం ఆవరించింది.

జడ్జి ప్రకాశ్ దెసకు తిరిగి "మీరేమైనా చెప్పదలచారా?" అడిగాడు.

"నేనో ప్రకటన చేస్తాను"

"చేయండి!"

"మాది అరుణాపూర్. వెయ్యి జనాభా వున్న పల్లె రెండువందల యిళ్లుంటాయి. మావూరికున్నదల్లా ఒకేఒక దుకాణము. దాని సొంతదారు శంకరయ్య. కరువొచ్చింది ధాన్యం ధరలు పెరిగాయి గవర్నమెంటు వారు చక్కెర, గోధుమ, బియ్యం కంట్రోలుద్వారా యిస్తామని ప్రకటించగానే ఆ కంట్రోలు షాపును తనకనుకూల వ్యక్తియైన వ్యాపారి శంకరయ్య కిప్పించారు. ఆనాడే మా యువజన సంఘంవారు అబ్జెక్షన్ చేసారు. దుకాణాదారు శంకరయ్య

కింతవరకు ఒక స్వంత దుకాణముంది వారికి కంట్రోలు షాపు యివ్వటము వలన అవకతవకలు జరిగే ప్రమాదముంది ఈ విషయం లెటరుద్వారా సర్పంచుకు తాసీల్దారుకు తెలిపాం. మా అభ్యంతరాన్ని త్రోసిపుచ్చి ఈ షాపు శంకరయ్య కప్ప గించారు. కంట్రోలు షాపు వ్యాపారి శంకరయ్య కప్పగించి ఆరునెలలయ్యింది. ఒకనెలలోనైనా—చక్కెరకానీ, బియ్యం కానీ, గోదుమకానీ ఎవ్వరికీ యియ్యలేదు. పదిసార్లు అడిగాము. ఒకసారి కోటా రాలేదంటాడు. ఒకసారి కోటా పంచా మంటాడు. పంచినట్టుగా ఆధారాలు చూపించమంటే - నీవెవరంటాడు. సర్పంచుకు ఫిర్యాదుచేస్తే నిర్లక్ష్యం చేసారు. అసలే అడుగలేదు. తాసీల్దార్ గారికి కంప్లయింటుచేస్తూ ఎన్నో లెటర్లు వ్రాసాం యిందుకు సంబంధించిన లెటర్ల రసీదులు మీకు దాకలా చేస్తున్నాను" అంటూ జడ్జిగారికిచ్చాడు ప్రకాష్.

"తాసిల్దారుకూ ఎన్నడూ మా లెటర్లకు సమాధానమివ్వలేదు ఇంతలో బజారు ధరలు చాలా పెరిగాయి చక్కెర కంట్రోలుకంటె రెట్టింపు బియ్యం అకస్మాత్తుగా కిలోకు అర్ధరూపాయి, పెంచారు గోదుమ వ్యాపారం ప్రభుత్వం స్వాధీనం చేసుకొంటామని ప్రకటించగానే బజారులో గోదుమలు మాయమయ్యాయి. ఈ దశలో కష్టజీవి సామాన్యుడు బజారులో కొనలేని పరిస్థితిలో పడ్డాడు, మొన్న రాత్రి వస్టపీక్ లారీ కంట్రోల్ షాపుకు, చక్కెర, బియ్యం, వచ్చాయి. లోపల సర్దారు. యువజన సంఘం మెంబర్సుమంతా వెళ్లి పంచ మన్నాము. పంచనన్నాడు. ఏమిచేస్తారో చేసుకోమన్నాడు. నోటి కొచ్చినట్టుగా కూశాడు. గత్యంతరంలేని పరిస్థితిలో యువ జన సంఘం మెంబర్సమంతా-కంట్రోలు బియ్యాన్ని గోదుమ, చక్కెర బయటకు తీసి పబ్లిక్‌కు అమ్మాము"

'కాదు అమ్మలేదు మీరు పంచు కొన్నారు" అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్

"ఒకరిని దోచుకోవటం మా లక్ష్యం కాదు కష్టజీవులము. మేమూపనిచేయలేము ధాన్యాన్ని అందరికీ అమ్మాం. ఆయితే అమ్మినడబ్బులు తీసుకోవడానికి నసేమిరా శంకరయ్య నిరాకరించి — పోలీసుల్ని పిలిపించి మమ్మల అరెస్టు చేయించాడు'

"ఆ డబ్బులెక్కడున్నాయి?" ప్రశ్నించాడు జడ్జి

"ఆ శంకరయ్య దుకాణములోనే ఒక సంచిపైన ఆ డబ్బులున్నాయి మమ్మల్ని అరెస్టుచేయగానే ఆడబ్బులప్రసక్తి రాగా అక్కడే విడిచిపెట్టి పోలీసువాళ్ళ వెంట వచ్చాము"

"మైలార్డ్! ఇది అబద్ధం. ఆ నాడు పైనప్రసక్తేరాలేదు" అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్

"వ్యాపారి శంకరయ్యను బోను ఎక్కించండి!' అన్నాడు ప్రకాష్

శంకరయ్యనుబోనుఎక్కించారు.

"యువజన సంఘంవారు అమ్మిన పైసలు మీరు తీసుకోవటానికి నిరాకరించారా?" అడిగాడు జడ్జి

"లేదు. ఆ విషయమేలేదు. ఈప్రకాశే అందరికీ దోసెలతో పంచాడు"

"నిజం చెప్పండి శంకరయ్యగారూ ఇందులో పోయిందేమీలేదు" అన్నాడు ప్రకాశ్

"నిజమే మీరే దోసిలితో పంచారు"

"తీసుకొన్న వారిని బోనెక్కించండి" అన్నాడు ప్రకాశ్.

"అది తర్వాత విషయం. ఇంకేమైనా చెప్పదలచారా?" అడిగాడు జడ్జి.

కోర్టు నిశ్శబ్దంగా వుంది. మల్లెపూవు క్రిందపడ్డా వినిపించగలిగే స్థితిలో వుంది.

ప్రకాశ్ మళ్ళీ చెప్పటం ప్రారంభించాడు.

"గౌరవనీయులయిన జడ్జీగారూ! పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గారు ఆరోపించినట్టుగా యిది దోపిడీ కాదు. గత్యంతరం లేని పరిస్థితిలో జరిపిన ఒక చర్యమాత్రమే. ఆత్మ రక్షణార్థం కాల్పులు జరుపటమేలాంటిదో యిది అలాంటిదే. మేము అరాచకాన్ని సృష్టించటం లేదు. ఉన్న వాళ్లు సృష్టిస్తున్న అరాచకం నుండి తప్పించుకోవటానికి ప్రయత్నిస్తున్నాము. యువకులను తప్పుదారి పట్టిస్తున్నామనటం సరియైనది కాదు. మనలాంటి మేధావులు తప్పుదారి పట్టినపుడు, యువకులు మన చేతులు పట్టి లాగుతున్నారా? అనిపిస్తుంది శాంతికి భంగం కలిగించటం లేదు. మా హృదయాలలో వున్న అశాంతిని బయట పెడుతున్నాము. మేము చీడపురుగుల ఏరటానికి ప్రయత్నిస్తున్న వారిమే కాని చీడపురుగులము కాము. మమ్మలను మా చర్యను అర్థం చేసుకొమ్మని కోరుతున్నాను."

"బయట బియ్యం దొరకటం లేదా?" జడ్జి ప్రశ్నించాడు.

"దొరుకుతున్నాయి."

"బయట చక్కెర దొరకటం లేదా?"

"దొరుకుతుంది."

"బయట గోదుమలు దొరకటం లేదా?"

"దొరకటం లేదు గోదుమ స్వాధీనానికి ప్రభుత్వం పూనుకోగానే బజారులో గోదుమ మాయమైంది" అని కొంచంసేపు నిశ్శబ్దం వహించిన ప్రకాశ్ జడ్జి ప్రశ్నల లోని అర్థాన్ని గ్రహించి "తాసీల్దార్‌గారు నిజంగా చర్య తీసుకొంటే — మా లెటర్లకు ప్రాముఖ్యతనిస్తే — మేమీ పని చేయవల్సిన అవసరం రాకపోయేది' అన్నాడు.

'మైలార్డ్! తాసీల్దార్‌గారు నిజం తెల్సుకోవాలని సర్పంచుకు లెటరు వ్రాసాడు. సర్పంచు కంట్రోల్ షాపులో లోపాలేమీ లేవని తాసీల్దార్‌గారికి జవాబు వ్రాసారు. అందుకు సంబంధించిన పత్రాలు కోర్టుకు దాకలా చేస్తున్నాను' అన్నాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

"అసలు నిజమేమిటంటే—కంట్రోలు ధాన్యాన్ని బ్లాకులో అమ్మి వచ్చినలాభంలో సర్పంచుకు, తాసీల్దార్‌కు వాటా యిస్తున్నాడు శంకరయ్య. మేమా ధాన్యాన్ని అమ్మి పైసలిస్తే తీసుకోకుండా అరెస్టు ఎందుకు చేయించాడంటే కంట్రోలు ధాన్యాన్ని ఇక ముందు తప్పని సరిగా అమ్మవలసి వస్తుందని—తనకు లాభాలు రావని. యిక ముందు ఎవరూ ఎదురు తిరుగ కూడదని అందుకే కోమటి శంకరయ్యకు సర్పంచు, తాసిల్దార్ మద్దతు కూడా వుంది," అన్నాడు ప్రకాశ్

కేసు వాయిదా పడింది.

* * *


ప్రియమిత్రుడు భాస్కర్‌కు,

ఈ లెటరు జైలు నుండి వ్రాస్తున్నాను. నాకు కోర్టు ఆరు మాసాల్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఎందుకో తెలుసా? ఉద్యమము పేరుతో దోపిడీ నిర్వహించానని ఫిర్యాదు కాని ఆ మాటతో నేను అంగీకరించలేను. దోపిడీని అరికట్టటానికి చేసిన ప్రయత్నమే కాని అది దోపిడీ కాదు. అయినా కంట్రోల్ ధాన్యాన్ని పూరికే ఎవరికీ పంచలేదు. అందరికీ అమ్మాము. వచ్చిన డబ్బులు తీసుకోకుండా మేమంతా ధాన్యాన్ని దోపిడీ చేసి పంచామని వ్యాపారి శంకరయ్య ఫిర్యాదు. ఆ మాట పోలీసులు నమ్మారు. కోర్టు నమ్మింది. నా మాట, ధాన్యం తీసుకొన్న వారిమాట కోర్టు తిరస్కరించింది ఆకలిగా వున్న వాడు అబద్ధమాడుతాడు. కడుపునిండిన వాడు అబద్ధ మెందుకాడుతాడు. పేదవాడు దొంగతనం చేస్తాడు. ఉన్న వాడెందుకు చేస్తాడు. ఇది కోర్టు విశ్వాసం (నా కేసులో)

జడ్జి గారంటారు "లా అండ్ ఆర్డర్‌ను మీ చేతుల్లోకి తీసుకోవటం తప్పని" నిజమే అంగీకరిస్తాను. అది తప్పే, అయితే అలాంటి పరిస్థితుల్ని పాలక

వ్యవస్థ కావాలి తెచ్చుకోవటం తప్పు కాదా? మేము చేసిన పని చట్ట విరుద్ధమని అంగీకరిస్తాను, కాని తప్పంటే అంగీకరించను. చట్టవిరుద్ధం తప్పు కాదా? అంటారు కొందరు. చట్టవిరుద్ధంగా ప్రవర్తించిన పరిస్థితులు అంచనాలోకి తీసుకోవాలి ప్రజలు చట్ట విరుద్ధంగా ప్రవర్తించే పరిస్థితులు పాలక వ్యవస్థ రాకుండా చూచుకోవాలి. అంటే ఆయుధాలతో కాదు ఆచరణలో చూపాలి. పాలక వ్యవస్థ ప్రజల హృదయాలలో అశాంతిని సృష్టించినపుడు (కావాలని సృష్టించకపోయినా అలాంటి పరిస్థితులు అదుపులోకి తేకపోతే) ప్రజలు ఆ అశాంతితో బాధ పడలేరు. ఆ అశాంతిని బయట సృష్టిస్తారు. తీర్పులో వుంది, 'బయట సరుకు విచ్చలవిడిగా అమ్ముతున్నపుడు కంట్రోలు షాపులోని ధాన్యాన్ని బలవంతంగా తీసుకోవటం దోపిడీ' అని. నిజమే కానీ, బయట ధరలు విచ్చలవిడిగా వున్నపుడు వాటిని ప్రభుత్వం అదుపులో పెట్టనపుడు ఆ ధరలతో ప్రజలు కొనగలిగే స్థితిలో లేనపుడు తనకు రావల్సిన సాధ్యమయిన ధాన్యం న్యాయమయిన రేటుకు ప్రభుత్వం యిప్పించలేనపుడు, ప్రజలేమి చేయాలి?

ఒక దిక్కు ఆకలి, ఒక దిక్కు చట్టం సంఘర్షణలో ఏదో ఓ దిక్కు అడుగు వేశాను. తప్పు అడుగు వేశానంది కోర్టు. శిక్ష విధించింది.




నా కనిపిస్తుంది సమస్యల పరిష్కారానికి పాలక వ్యవస్థ ఆలోచనలో పెద్ద మార్పు రావాలని, అయితే —

పాలితుల సౌకర్యాలను, వారి కనీసావసరాలు తీరేందుకు పాలకులు జాగ్రత్తలు తీసుకోనపుడు సామాన్య మానవుడు ఆకలితో అలమటించి ఆక్రోసిస్తున్నప్పుడు ఆ వ్యవస్థలో మార్పు కోరడం నేరమా?

—సీ ప్రకాశ్.

# కబుర్లు — జలసాని ప్రసాదరావు

"సినిమా బాగుంది! తప్పకుండా చూడండీ" అని చాలామంది రికమండ్ చేసేరు.

"నిజంగానే?" అని యథావిధిగా ఆశ్చర్యాన్ని ప్రకటించేను.

"అవునండీ! ఇంతకీ అది మనవాళ్ళు తీసిందికాదు. ఫారిన్ ఫిల్ములెండి!" అని నాకు అభయమిచ్చేరు.

సరేనని మా లిటిల్ రాస్కేల్ను వెంటేసుకుని ఓ ఆదివారం వెళ్లాను. మావాడింకా టికెట్టు కొనక్కర్లేని వయస్సులోనే ఉన్నాడు గాని నిశిత పరిశీలనలో అమెరికన్ సి. ఐ. ఏ ఏజంట్లను మించిన వాడు. దేన్ని గురించయినా క్రాస్ ఎగ్జామినేషన్ చేయటంలో విప్లవ కవుల్ని విడుదల చేయించిన వకీళ్ళచేత సలాములు కొట్టించుకోగల ఘనుడు.

సినిమా మొదలవగానే మావాడు లేచి కుర్చీలో నుంచుని "నానా! ఆ ముందు సీటాయన తలకాయ మరీ అంత ఎత్తుగా ఉందేం! మంగలి షాపుకు పోయేందుకు పైసల్లేవా? పాపం!" అనడిగాడు.

"నోర్మూయ్యరా! రాస్కేల్! ఆయన విన్నాడంటే ముందు నీ తలకాయ మీది వన్నీ మంగలి ఖర్చు లేకుండానే పీకి పోసుకు పెట్టగలడు!" అని మందలించేను.

మా రాస్కేల్ కుర్చీలో నుంచునే సీరియస్గా సినిమా చూడనారంభించాడు. అడ్వర్టయిజ్మెంట్ షార్ట్స్ ఆరంభమయ్యేయి. ఓ అడవిలో ఉత్తరాన్నుంచి ఓ సెక్సీ అమ్మాయి, దక్షిణాన్నుంచీ ఓ హిప్పీ అబ్బాయి కొంపలు మునిగిపోతున్నట్టుగా పరిగెట్టుకొచ్చి సరిహద్దు రేఖ దగ్గర ధామ్మని గుద్దేసుకున్నారు. క్లోజప్లో అమ్మాయికళ్ళలో నక్షత్రాలు కదిలేయి అబ్బాయి కళ్ళలో మెరుపులు మెరిసేయి. మా రాస్కేల్ లడ్డుండల డబ్బామీదికి దూకినట్లుగా ఆ హిప్పీ సుందరుడి మూతి సదరు సెక్సీసుందరి మూతి మీదికి దూకబోయింది. కానీ ఆ సుందరి కడుపునొప్పి పేషంటులా ఓ మూలుగు మూలిగి మూతి అవతలకు తిప్పుకుని ముక్కు మూసుకుంది. హిప్పీ రావు ఏడుపు మొహం పెట్టాడు.

జ్యోతి



మరుక్షణం తెరలో ఓ టూత్‌పేస్ట్‌తో ఓ డాక్టర్ ప్రత్యక్షమై చిన్న ఉపన్యాసం ఇచ్చేడు. హిప్పీరావు ఆ పేస్ట్ అందుకుని అర్జంటుగా పళ్ళుతోముకుని మళ్ళీ సెక్సీ సుందరిని ఢాం ఢాంమ్మంటూ వాటేసుకున్నాడు. సుందరి ముఖ్కా మూతీ వికసించేయి. వాళ్ళిద్దరి ముక్కూలూ, మూతులూ దగ్గరవుతుండగా అకస్మాత్తుగా ఓ పెద్ద టూత్‌పేస్ట్ ట్యూబ్ వచ్చి తెరనంతా ఆక్రమించేసింది.

"ఆ వెనకాల వాళ్ళిద్దరూ ఏం చేస్తున్నారు నాన్నా!" అని అడిగేడు మా రాస్కేల్.

"పళ్ళు తోముకుంటున్నార్లేరా!" అని వాడి నోర్మూసేను.

ఇంకోటి మొదలయింది. ఓ పాప తుమ్ముకుంటూ, దగ్గుతుంటూ ఏడుస్తుంటే సినిమాస్టార్‌లా వున్న ఓ లోకట్ జాకెట్ అమ్మ వయ్యారంగా వచ్చి ఏదో సీసా లోంచి కాస్త మందు తీసి ఆ పాప ముక్కూ, గొంతూ, రొమ్మూ, వీపూ మూ మంగలి కన్నా నేర్పుగా మాలీష్‌చేసి దుప్పటి కప్పింది. అర సెకన్‌లో ఆ పాప దుప్పటి తన్నేసి నవ్వుతూలేచి ఆ మందు సీసాను ముద్దెట్టుకుంది.

"మన పక్కింటి సీమిడి ముక్కుకి ఓ సీసా కొనుక్కెళ్దాం నాన్నా!" అని ప్రతిపాదించాడు మా రాస్కేల్.

"వాళ్ళ నాన్న మనకన్నా ఎక్కువ సిన్మాలు చూస్తాడు! వాళ్ళకామాత్రం తెలుసున్లేరా!" అని మళ్ళీ వాడి నోర్మూసేను.

ఈసారి ఫ్లాస్కుల కంపెనీ అడ్వర్టయిజ్‌మెంటు మొదలయింది. ఓ పదిమంది అమ్మాయిలూ, అబ్బాయిలూ తలా రెండు ఫ్లాస్కులూ చంకల్నేసుకుని స్కూటర్ల మీద పిక్నిక్‌కు వెళ్తున్నారు. దార్లో ఓ స్కూటర్ ఫ్లాస్కుల కంపెనీ ఆదేశం ప్రకారం దారితప్పి చెట్టుకు గుద్దేసి పచ్చడయిపోయింది. దానిమీద వున్న అమ్మాయీ, మాత్రం ఎగిరెళ్లి ఉన్న పిల్లో లా ఉన్న పచ్చగడ్డిమీద పడ్డారు. అందరూ స్కూటర్లు ఆపి ఆందోళన పడిపోతూ వారిచుట్టూ మూగేరు. వాళ్ళు నవ్వుతూ లేచి చంకల్లోని ఫ్లాస్కుల్లోంచి తలా కాస్త కాఫీ పంచిపెట్టి "చూశారా. స్కూటర్ పచ్చడయినా ఈ ఫ్లాస్కులు మాత్రం చట్నీ అవలేదు. మీ ఫ్లాస్కులన్నీ పగలగొట్టేసి అర్జంటుగా ఈ కంపెనీవి కొనుక్కోండి!" అని ఉపన్యాసం ఇచ్చారు. వాళ్లూ స్కూటర్లెక్కి అర్జంటుగా ఊళ్లోకి పరుగెత్తారు.



"బోడి సలహాలూ, బోడెదవలూను చెప్పినేగా నాన్నా! నేను చూడకతన్నేస్తే మన ఫ్లాస్క్ పచ్చడయి పోయింది. నువ్వు నా పిర్ర పగలేశావు కూడాను." అని సీట్లో చతికిలబడ్డాడు మా వాడు!

ఇంతలో తెరమీద ఓ లావుపాటి కుర్రాడు ప్రత్యక్షమయ్యాడు

"ఈ బోండాం గాడెవడు నానా!" అనడిగేడు మా రాస్కేల్!

ఆ బోండాంగాడు వాళ్ళమ్మ ఇచ్చిన డ్రింక్ తాగి స్కూలుకు గంతులేస్తూ పరుగెత్తేడు. అక్కడ క్లాసులో అడిగిన ప్రశ్నలకల్లా ఎన్సైక్లోపెడియాలా జవాబు లిచ్చి మెప్పు పొందేడు. మళ్ళీ ఇంటికొచ్చి ఇంకో కప్పు తాగి ఆటలకు వెళ్ళాడు. అక్కడ ఆటలన్నింట్లో ఫస్టు ప్రైజులు కొట్టేసి మళ్ళీ ఇంటికొచ్చి ఇంకో కప్పు తాగేశాడు. అక్కణ్నించి వెళ్ళి స్కూలు డ్రామాలో హీరోగా వేషం వేసి ఓ షీల్డు కొట్టేశాడు. మళ్ళీ ఇంకో కప్పు తాగాడు అందరూ 'మీ అబ్బాయికి సాటిలేరమ్మా' అని పొగుడుతూంటే సదరు బోండాం మదర్ నవ్వుతూ "అంతా ఈ డబ్బా మహత్యం" అని హ్యాండ్ బాగ్లోంచి ఓ డబ్బా తీసి చూపించి "మీరూ రోజుకిరవై సార్లు ఈ డబ్బానే తాగండి!" అని సలహా యిచ్చింది.

"ఆ బోండాంగాడు ఎప్పుడూ కాఫీ తాగడమేనా! అన్నం తినడేం నాన్నా!" అనడిగాడు మా రాస్కేల్.

తర్వాత చాలా షార్ట్లు వచ్చాయి. ఒక దాంట్లో హీరోయిన్ని విలన్లు లాక్కెళ్ళి ఏడిపిస్తుంటారు! హీరో చూస్తూ 'అరే నా కాళ్ళు కదలవేం! నా చేతులు లేవవేం!' అంటూ జుట్టు పీక్కుని అంతలో తను గడ్డం గీసుకోలేదని గుర్తుకు తెచ్చుకుంటాడు! 'ఏదీ నా రేజర్ ఏవీ నా ఫలానా కంపెనీ బ్లేడులు?' అంటూ అర్జంటుగా గడ్డం గీక్కుని పరుగెత్తుకెళ్ళి విలన్లను చావబాది హీరోయిన్ని అక్కున చేర్చుకుంటాడు. హీరోయిన్ అద్దంలాంటి వీడి గడ్డంలో చూసుకుంటూ చెదిరిన కురుల్ని, ఊడిన కోకను సరిచేసుకుంటుంది.

ఇంతలో ఓ పెద్ద బ్లేడు వచ్చి ఇద్దర్నీ కమ్మేసింది!

"వీడు గడ్డం గీసుకునేదాకా ఆ విలన్లు

దిక్కులు చూస్తూ అక్కడే ఎందుక్కూర్చున్నారు నానా!' అనడిగాడు మా వాడు.

"నీకు తెలీదులేరా! అంతా ఆ బ్లేడుల మహత్యం'' అన్నాన్నేను.

''మరయితే ప్రొద్దున్న నీ గడ్డం తెగి రక్తం కారితే. వెధవ బ్లేడులు అంటూ బూతులు తిట్టావేం!''

ఇంతలో ఇంకో షార్ట్ మొదలయింది. ఓ సిన్మాతార 'ఫలానా సబ్బే వాడండి. తెల్లబడటమేగాక నాలాగా సిన్మా ఛాన్సులు కూడా సంపాదించొచ్చు' అంది. ''మన పని మనిషికో సబ్బు కొందాం నానా! అది బాగా నల్లగా ఉంటుంది గదా!'' అన్నాడు మా రాస్కెల్.

ఓ మందు కంపెనీ వాడు ''మా విటమిన్ టాబ్లెట్ ఒక్కొక్కటి నాలుగు కిలోల అన్నానికి ఆరు కిలోల కూరలకి జాడీడు చింతకాయ పచ్చడికి సమానం! కనుక అదే మింగి బతకండి!'' అని ప్రకటించాడు. ఇంకో కంపెనీ వాడు ఇంకేదో చప్పరించి సుఖంగా బ్రతకమని సలహా పారేశాడు.

"అవీ—ఇవీ తినమంటారు గానీ అన్నంతినమని ఎవరూ ఏడవరేం నాన్నా!'' అనడిగాడు మావాడు!


''అది కావాలని ఏడవటం మనవంతు లేరా!' అని సర్దేను.

ఇంతలో డాక్యుమెంటరీ ఫిల్మ్ మొదలయింది. బియ్యం, గోధుమలు. పొదుపుగా వాడండి. అమెరికావాడు ఇప్పు డివ్వటంలేదు కందమూలాల్లో, గడ్డిలో, ఆకుల్లో విటమిన్లు చాలా ఉన్నాయి అవి తిని చావండి. కిరసనాయిల్ జాగ్రత్త చీకటి పడకముందే భోంచేసి ముసుగు తన్ని చావండి!'' అని దాని సారాంశం

"బాగుందే నానా! ఈ ఏడవన్నర సినిమాలు చూసేందుకు డబ్బెట్టి టిక్కెట్టు కూడా కొనాలా! పోదాం పద!' అని చిందులేశాడు.

"తప్పురా నాయనా! ఇలాగైతే రేపు నీ కెవడూ ఉద్యోగం ఇవ్వడు. స్కూల్లో సీటుకూడా దొరకదు, అలా అనకూడదు'' అని వాడి నోర్మూసి భద్రంగా సీట్లో కూర్చోబెట్టుకున్నాను.

అదృష్టం కొద్దీ ఇంతలో అసలు సినిమా మొదలయింది.




Benson-2141-TEL




"ఆడపిల్ల పెళ్ళయినా చెయ్యొచ్చుగాని నిరుద్యోగికి పెళ్ళవడం మాత్రం మహా కష్టం" ఎవరో అన్న మాటలు గుర్తుకొచ్చాయి రామనాథానికి.

"చూడండి. ఏం చదువుకున్నావు? ఏ హోదాకి? అనే రోజులు పోయాయి. ఇప్పుడెవరయినా ఉద్యోగమొచ్చిందా? జీతమెంత?

అనే అడుగుతారు. చదువుకున్న వాళ్ళలో చాలామందికి ఉద్యోగాలు రావన్న రహస్యం అందరికీ తెలిసిపోయింది. మీ అబ్బాయి ఇంజనీరింగ్ ఏ క్లాసులో పాసయితే మాత్రం ఏం లాభం? ఉద్యోగం లేందే! పైగా 'ఇంజనీరింగ్ చదివిన కుర్రాడికి మాత్రం పిల్లనివ్వద్దు. వాళ్ళకి ఉద్యోగాలు రావట' అని తెలిసినవాళ్ళంతా చెవినిల్లుకట్టుకొని చెపుతున్నారు. నిర్మొహమాటంగా మాట్లాడుతున్నానని బాధపడకండి. ఉద్యోగమొచ్చిన వెంటనే రాయండి. అంతవరకు మా అమ్మాయికి మరే సంబంధం రాకపోతే తప్పకుండా మీ అబ్బాయికే ఇస్తాను."

బస్సెక్కుతూ కాబోయిన వియ్యంకుడు యోగీశ్వర్రావన్న మాటలు చెవుల్లో ఇంకా గింగురు మంటున్నాయి. దుమ్ము రేపుకుంటూ పోతున్న బస్సులోంచి చెయ్యూపుతున్న యోగీశ్వర్రావుకి యాంత్రికంగా వీడ్కోలు చెప్పాడు. ఓ క్షణం పాటు నిశ్చేష్టుడై నిల్చున్న రామనాథం దుమ్ము పడిన బట్టలనోసారి దులుపుకొని కళ్ళీబడ్డీ పక్కకి తప్పుకున్నాడు, అలవాటు ప్రకారం మట్టిరోడ్డని తిట్టుకుంటూ — అదేం చిత్రమో! రోడ్డని తిట్టుకుంటాం రోడ్డుని బాగుచేయించలేని మనుష్యుల్ని కాదు-బహుశా వాళ్ళైతే బాధపడతారని!

పాతికేళ్ళుగా బడిపంతులుగా పనిచేసిన రామనాథం తన సర్వీసులో ఓ వాచీ కొనుక్కోలేక పోయాడు.(అతనితప్పుకాదు — ఉద్యోగంతప్పు!) టైముకోసమని కిళ్ళీబడ్డీ వంక చూశాడు — స్వాతంత్ర్యంవచ్చి పాతికేళ్ళయిందని గుర్తుచేస్తూ కిళ్ళీ బడ్డీ మీద జాతీయపతాకం గర్వంగా రెపరెపలాడుతోంది.

తొమ్మిదేళ్ళ క్రితం నరసింహారావుకి బి. ఇ. లో సీటొచ్చినపుడు ఎంతగానో మురిసిపోయాడుతను. "అంత పెద్దచదువు చదివించగలమా" అన్న పార్వతితో "తల తాకట్టు పెట్టైనా చదివిస్తాను. ఇంజనీరు సీటంటే మాటలా? వీడు తెలివైనవాడు గనుక వచ్చిందిగాని మిగతావాళ్ళు పేలు పెట్టి కొనుక్కోవాలి" అంటూ పెళ్ళీడు చేసే కొడుకు తెలివిని వివరించాడు.

"మాష్టారూ!—మీ నరసింహానికి ఇంజనీరింగ్ సీటొచ్చిందిట, గదూ?" పంచాయితీ ప్రెసిడెంటు పుల్లారెడ్డిగారు అడిగినప్పుడు "అవునండీ, మీ దయవల్ల పెద్ద ఇంజనీరుకి సీటొచ్చింది" అని నర్మగర్భంగా గర్వాన్ని ప్రదర్శించేవాడు, "పెద్ద" అనే పదంమీద స్ట్రెస్ యిస్తూ. దానికి కారణం లేకపోలేదు. అప్పటికే నాలుగేళ్ళో పాలిటెక్నిక్ చదివి హైదరాబాదులో "సూపర్వైజర్" ఉద్యోగం చేస్తున్న పంచాయితీ గుమాస్తా శంకరయ్య కొడుకే గొప్ప చదువు అతని గురించి ఊరంతా ఆ ఇంజనీరుగారని ఘనంగా చెప్పుకుంటుంటే అంతకంటే పెద్ద చదువన్న విషయం వాళ్ళకి స్ఫురించాలనే రామనాథం ఉద్దేశ్యం.

ఇంజనీరు తండ్రని తను గుర్తించి


ఊరు వాడా పెద్దగా చెప్పుకుంటారు. పీడీకి ఎంత తక్కువయినా అయిదొందలు జీతం వుంటుంది. ఉద్యోగం వచ్చిన తర్వాత పెళ్ళి చేస్తే "బంగారంవంటి పిల్ల" బోల్డు కట్నంతో వచ్చి పడుతుంది. ఇద్దరు చెల్లాయిల పెళ్ళిళ్లూ, చిన్నవాళ్లిద్దరి చదువులూ నరసింహమే చూసుకుంటాడు. తను హాయిగా కాలుమీద కాలు వేసుకొని ఇంజనీరు తండ్రి అయిపోయినట్టే కలలు కన్నాడు రామనాథం.

ఇప్పుడు తన కొడుకు ఇంజనీరింగ్ చదివాడని చెప్పుకోవటమే అవమానంగా భావిస్తున్నాడు. చదువు పూర్తయి మూడేళ్ళుగా ఉచితంగా రోడ్లు సర్వే చేస్తూ పోస్టల్ డిపార్ట్‌మెంట్ వాళ్ళకి వాయిదాల పద్ధతిమీద ముడుపు చెల్లించుకుంటున్న కొడుకుని చూస్తుంటే కొండంత కోపం... అతగాడికి టి. ఎ; డి. ఏలు ఇచ్చుకోలేక తను తల్లడిల్లి పోతున్నాడు. 'అబ్బాయి ఊళ్ళోనే ఉంటున్నాడు ఉద్యోగం రాలేదా?' అని రోజూ ఎవరో ఒకళ్ల ప్రశ్నించడమే! రాకేం! డిస్టింక్షన్‌లో పాసయ్యాడు కదా, పెద్ద వుద్యోగమయితే కాని—వెళ్ళడం ఇష్టంలేక" అంటున్నాడు తను లేని చిరునవ్వుని పెదవుల మీదకు తెచ్చుకుంటూ.

నరసింహారావు పట్నంలో ఉండి పెద్ద చదువు చదివినట్టు మాత్రం ఆ చుట్టు పక్కల బాగా ప్రచారమైపోయింది. పైగా కుర్రాడి బుద్ధిని గురించి రామనాథంగారి కుటుంబ ప్రతిష్ఠను గురించి అప్పటికే మంచి వాడుక ఏర్పడింది. చదువు పూర్తయిన దగ్గర్నుంచీ పెళ్ళిసంబంధాలు జోరుగానే వస్తున్నాయి. మొదట్లో ఉద్యోగమొస్తేగాని పెళ్ళి చెయ్యనని మొరాయించేవాడు రామనాథం. ఆ తర్వాత ఉద్యోగం అంత తేలిగ్గా రాదన్న చేదునిజం తెలిసి పెళ్ళయితే యింటల్లుడి ఖర్చుల బాధైనా తనకు తప్పుతుందని మంచి సంబంధం వస్తే చేస్తాననే నిర్ణయాన్ని ప్రకటించేశాడు. కొడుకు పాతికేళ్ళవాడయ్యాడు గనుక ఓ యింటివాడు కావడం ఇక ఆలస్యం కాకూడదనే పార్వతమ్మ తొందరకూడా రామనాథం ఈ నిర్ణయం తీసుకోవడానికి తోడు పడింది.

వచ్చినవాళ్ళంతా ఒకటే అడుగుతున్నారు — "అబ్బాయికి వుద్యోగం వచ్చిందా?" అని. "రాకేంచేస్తుంది— బి. ఇ. డిస్టింక్షన్‌తో పాసయ్యాడు" అనేవాడు రామనాథం తెచ్చిపెట్టుకున్న గర్వాన్ని ప్రదర్శిస్తూ. "తర్వాత కబురు చేస్తాంలెండి" అని వెళ్లిపోయేవారు వెళ్లినవాళ్ళు మళ్ళీ కనపడేవారుకారు.

ఇప్పుడు యోగీశ్వర్రావుగారి సంబంధం.... బంగారంలాంటి సంబంధం .... కుర్రాణ్ణి చూట్టిగాని తమ అంతస్థుకి రావలసిన సంబంధం కాదు ఊరూ నోటా ఇదే మాట అందమైన తీగలాంటిపిల్ల — అంతకు మించిన యాభై వేల రూపాయల కట్నం, అంత కట్నం ఇచ్చేటప్పుడు ఉద్యోగం




లేకపోతేమాత్రం యేం? .... తర్వాత ఎలాగూ వస్తుందికదా! అదే ఇడిగాడు తను. అల్లుడు పెద్ద వుద్యోగస్తుడని గొప్పగా చెప్పుకోడానికేగదా ఇంతకష్టం పొయ్యడం—డబ్బునిచూసి కాదు పిల్ల నివ్వడం....అబ్బాయికొచ్చే వుద్యోగాన్ని (జీతాన్ని) చూసి— ఆ ముద్రలేనిదే పిల్ల నివ్వటం కుదరదని నిష్కర్షగా చెప్పేశాడు యోగేశ్వర్రావు. అవును, ఎవరో అన్నట్టు డబ్బు డబ్బుని ప్రేమిస్తుంది.

ఈ సంబంధాన్ని పోనివ్వకూడదు.... మరొకళ్ళు తన్నుకుపో. ముందే జాగ్రత్త పడాలి .... ఎలాగైనాసరే నరసింహానికి వుద్యోగం సంపాదించాలి .... ఇంజనీరు కాకపోతే మరోటి....డబ్బు ఖర్చుపెడితే బ్యాంకు వుద్యోగాలొస్తాయి! మరో అయిదువేలు అప్పుచేసయినా సరే వుద్యోగం సంపాదించాలి ..ఆతర్వాత వాడి జీతం మీద నెమ్మదిగా తీర్చుకోవచ్చు,

వుద్యోగం కావాలి వుద్యోగం కావాలి వుద్యోగానికి డబ్బుకావాలి....

వూళ్ళోకి వెళ్ళడానికి ముందు తడుగేలాడు రామనాథం. ఇంతలో ఓ బస్సువచ్చి ఆగడం—ఆయన బస్సులోంచి పెవంట్ దిగడం — క్షణం తీరికలేనట్టు బస్సు దూసుకుపోవడం.. దుమ్ము అణిగిన తర్వాత గాని తెలియలేదు! వెనక వస్తున్న బస్సు ముందుకుపోతుందని పోటీబడి బస్సులు నడపటంవల్లే రోడ్డు ఇంత అధ్వాన్నంగా తయారైంది!

"నమస్కారం మాష్టారూ కులాసాగా ఉన్నారా?" బస్సులోంచి దిగిన వ్యక్తి పంచాయతీ గుమస్తా శంకరయ్య కొడుకు శ్రీనివాసరావు. అయిదో క్లాసు వరకు తన దగ్గరే చదువుకున్నాడు.

"ఏవిటోయ్ - హైదరాబాదు నుంచి ఇదేనా రావడం?"

"అవును మాష్టారూ! మా చెల్లాయికి సంబంధం వచ్చిందట!"

"అవునవును. మీ నాన్న చెప్పాడు."

"మాట్లాడ్డం కోసం రమ్మన్నాడు. పది రోజులు సెలవుమీద వచ్చాను. పైగా ఇంత అర్జంటుగా రావడం మీ అబ్బాయి ఉద్యోగం గురించి మీతో మాట్లాడుదామని అతనింకా ఖాళీగానే ఉన్నాడు కదూ?"

"అవును బాబూ."

"రండి మాట్లాడుకుంటూ వెళ్దాం" రిక్షాను పిలిచి సామాను వేయించాడు. రిక్షాలో సామాను చేరవెయ్యడంలో రామనాథంకూడా ఓ చెయ్యి వేశాడు. ఇద్దరూ రిక్షా ఎక్కి కూర్చున్నారు. ముందుకు పోతున్న రిక్షా మువ్వలు మోగుతున్నాయి.

"నా శిష్యుడు ఇంత గొప్పవాడు అయినందుకు నాకు చాలా సంతోషంగా వుంది బాబూ!" రామనాథం ఆనందంతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు. రిక్షామీద కూర్చోవడం అలవాటు లేని తను సింహాసన మెక్కినట్టు తడబడుతూ శ్రీనివాసరావుకి ఎక్కడ ఇబ్బంది కలుగుతుందోనని ఒదిగి కూర్చున్నాడు.


"మా కంపెనీలో 'డిజైన్ ఇంజనీర్' పోస్టొకటి వచ్చింది. రెండ్రోజుల్లో పేపర్లో పడుతుంది. చూసి అప్లై చెయ్యమనండి. పెర్సనల్ మేనేజర్ నాకు బాగా తెలుసు. నేను చెపితే వింటాడు కూడా, అంచేత మీ వాడికి ఉద్యోగం ఇప్పించగలననే నమ్మకం నాకుంది.'

"నీరా నమ్మకముంటే తప్పనిసరిగా పని జరుగుతుంది. మీ కంపెనీలో నీకున్న పలుకుబడి గురించి విన్నాను. పెద్దవాళ్ళకేం కావాలి? స్నేహం మీద ఎటువంటి పనులైనా చేసి పెడతారు." డబ్బు ప్రసక్తి వస్తుందేమోనని లౌక్యంగా కదలేశాడు రామనాథం.

"అంతేలెండి. కేవలం పరిచయంమీదే పని చేయించుకోవాలి. ఆయన డబ్బుకీ దస్కానికీ ఆశపడే రకం కాదు. ఈ పోస్టుకి ఎన్నికయినట్లయితే నెలకు ఆరొందలు జీతం వస్తుంది.'

ఆరొందలు జీతం అనేసరికి ఆకలితో వున్న వ్యక్తికి అన్నం ముద్ద కనిపించినట్టు రామనాథం మెదడులో 'ఎలక్ట్రిక్ స్పార్క్'లా మెరిసిన ఆశ అతని కళ్ళల్లో దేదీప్యమానంగా వెలిగిపోతోంది.

"ఆయన 'అలాంటి వ్యక్తి' కాకపోయినా మధ్య వాళ్ళెవరయినా కక్కుర్తి పడొచ్చు. అవసరమయితే వెయ్యో రెండు వేలో అప్పు చేసయినా తగలెడదాం. ఉద్యోగమొస్తే ఆ తర్వాత వాడే తీర్చుకుంటాడు'




"ఆ అవసరమేమీ రాదనుకుంటాను. స్వయంగా ఆయనతో నేనే మాట్లాడతాను."

"అంతకంటే కావల్సిందేముంది! వాడు నీ సోదరుడనుకొని ఈ ఉద్యోగం నువ్వే ఇప్పించాలి. ఆ బాధ్యత నీదే మరి." శ్రీనివాసరావు చేతిని ఆప్యాయంగా తన చేతుల్లోకి తీసుకున్నాడు.

"నైన్టీ పర్సెంట్ వస్తుందనే అనుకుంటాను ఆపైన అతని అదృష్టం."

"అదృష్టముండబట్టే సమయానికి నువ్వు దేవుడిలా వచ్చావ్. వాడి యోగమెలావుంటే అలా జరుగుతుంది, రాతనెవరూ తప్పించలేరనుకో...."

"ఆపవోయ్!"

మాష్టారు తుళ్ళిపడ్డారు. శంకరయ్యగారింటిముందు రిక్షా ఆగింది.

* * *

శ్రీనివాసరావు పలుకుబడిమీద రామనాథానికి ఘట్టి నమ్మకముంది. ఆ ధైర్యం చూసుకొనే 'మీఅబ్బాయి రికామీగా తిరుగుతున్నాడు, ఉద్యోగం రాదా?' అని దెప్పిపొడిచే వాళ్ళకి ఇప్పుడు హైదరాబాదులో శంకరయ్యగారబ్బాయి పన్చేస్తున్న కంపెనీలో 'డిజైన్ ఇంజనీర్ వుద్యోగం వచ్చింది. జీతం ఆరొందల యాభై' అని తలెత్తుకు చెప్పేసుకుంటున్నాడు.

ఆ వూరికి ఉత్తరం వైపున్న మురికాల్వమీద వంతెన శాంక్షన్ చేయించుకోడానికి ఊరుమ్మడి ఖర్చులమీద గ్రామపెద్దలంతా హైదరాబాదు తరలి వెళ్ళినప్పుడు అక్కడ శ్రీనివాసరావు పలుకుబడిని చూసి ఆశ్చర్యపోయారు. అతని సహాయమే లేకపోతే వంతెన శాంక్షనయి వుండేది కాదు. ఊళ్ళో పెద్ద కాపులమని

ప్రయాణం కట్టిన వాళ్ళు పరువూ నిశ్చేది కాదు. అందుకే ఊళ్ళో వాళ్ళతోబాటు శ్రీనివాసరావు పలుకుబడి మీద రామ నాథానికి కూడా అంత గురి.

నరసింహారావుకి ఉద్యోగం వస్తుం డన్న సంగతి చిలవలు - పలవలతో ఊరంతా పాకిపోయింది. ఈ వార్త తెలి సిన యోగీశ్వర్రావుగారు మళ్ళీ రామ నాథం గారింటికి నిజానిజాలు తెలుసు కోవడం కోసం రావడంతో ఆ సంబంధం ఖాయమైనట్టు కూడా చెప్పేసుకుంటున్నారు.

ఓ రోజు శంకరయ్య, శ్రీనివాసరావు కూర్చొని పిచ్చాపాటీ మాట్లాడుకొంటుం డగా పంచాయితీ నౌకరు అప్పన్న తన సందేహం కాస్తా తీరు కన్నాడు.

"బాబూ! నాకు తెలీకడుగుతాను మన మేష్టారబ్బాయి నరసింహంగారిది మీకంటే పెద్ద సదువా?"

శ్రీనివాసరావు కలవరపడిపోయాడు. తేరుకుని సమాధానం చెప్పేలోగా శంక రయ్య అందుకన్నాడు

"ఏం పెద్దలెమ్. ఉద్యోగం లేక మూడేళ్ళనుంచి ఊళ్ళో ఖాళీగా తిరుగు తున్నాడు,"

"మన నరసింహ్యారు కనిపెత్తున్న దాంటోనే యేదో వచ్చిందని సెప్పు కుంటున్నారులెండి. జీతం దా ఆరొం దలు పైనుంటుందంట."

శంకరయ్య ప్రశ్నార్థకంగా శ్రీని వాసరావుకేసి చూశాడు

"అబ్బే! ఇంకా రాలేదు. ఓ పదిహేను రోజుల్లో రావొచ్చు నా ద్వారానే ప్రయ త్నం చేస్తున్నాం," శ్రీనివాసరావు ముడి విడదీశాడు.

"రావాలి. వచ్చిందనుకోవాలి. ఇలా పాపం, ఆ కుర్రాడికి చాలా ఉద్యోగాలు తప్పిపోయాయి. పెద్ద రికమెండేషన్లు లేనిది ఈ రోజుల్లో ఉద్యోగం రావడం మాటలా? అక్కడికీ నేను ఆ మాష్టా రుతో చాలసార్లు చెప్పాను. శెళ్లి మా వాణ్ణి ఓసారి కలవమని ఆయనలా అడగటం చిన్నతనమనుకుంటాడు. మన వాడుండబట్టే కదా నా బంధువని ఈ వుద్యోగమిప్పిస్తున్నాడు," కొడుకు పేరు చెప్పి ఆ ఊళ్ళో పెద్దమనిషి తరహాను ప్రదర్శిస్తున్న తర్వాత శంకరయ్య ఈ రకమయిన ఉపన్యాసాల కలవాటు పడి పోయాడు. తండ్రి స్వభావం శ్రీనివాస రావు కంతగా నచ్చదు.

"సిత్రం .... మరి ఉజ్జొగం చూచే యోగీశ్వరం రు యాబయ్యేలు కట్నంతో పిల్లనిత్తానని కూడా సెప్పుకుంటున్నా రండి"

"ఉద్యోగం వచ్చే అవకాశముందిలే. ఆ ఖర్చేమిటో ఇస్తారో లేదో" శ్రీని వాసరావుకి ఎందుకో వాళ్ళను తప్పవేసి మాట్లాడం కిష్టం.

"వస్తా దొరా! ఇదిగో రోక అంటే ఇదిగో పుంటాదంటారు" అన రోక జ్ఞానాన్ని ప్రదర్శించి మరీ వెళ్ళిపోయాడు, నౌకరు అప్పన్న.

యాభై వేలనేసరికి శంకరయ్య గుండెల్లో రాయి పడింది. ఎనిమిదేళ్ళ క్రితం శ్రీను పెళ్ళయినపుడు అతని ఉద్యోగం చూసి పాతిక వేలు కట్నమిస్తేనే పెద్ద కట్నమని ఊరంతా చెప్పుకున్నారు. ప్రెసిడెంటు పుల్లారెడ్డిగారితో సహా తన అదృష్టాన్ని మెచ్చుకున్నారు. ఇప్పుడు యాభై వేల కట్నం వస్తుంటే మాష్టారి గురించి ఊరంతా మరింత గొప్పగా చెప్పుకుంటారు.

మనిషిలో బలహీనత.... తను ఎదగక పోయినా ఫర్వాలేదుగాని పక్కవాడు తన కంటె గొప్పవాడు కాకూడదు. మూడో మనిషి బాగుపడినా సహించగలడు.

శంకరయ్య ఎంత లౌక్యుడో శ్రీనివాసరావు అంత యోగ్యుడని ఊరంతా చెప్పుకుంటారు. శ్రీనివాసరావు హైదరాబాదులో స్థిరపడి పదేళ్ళయింది, అప్పటికీ ఇప్పటికీ అతని ప్రసక్తి వచ్చినప్పుడల్లా ఊళ్ళో చెప్పుకోదగ్గ మేధావిగా అతను జనవాక్యంలో నిలిచిపోయాడు,

నరసింహానికి ఈ వుద్యోగం రావడం శంకరయ్యకి సుతరామూ ఇష్టంలేదు. కాని శ్రీనివాసరావు తనమాట లెక్కచేసే రకం కాదని ఊరుకున్నాడు.

ఈ వుద్యోగం సంగతి శంకరయ్యకి ముందుగా తెలియటం రామనాథాని కిష్టం లేదు. శ్రీనివాసరావు చదువుకునే రోజుల్లో రామనాథం దగ్గరకు పరిగెట్టుకువెళ్లి సలహాచేసే శంకరయ్య అతనికి వుద్యోగమొచ్చిన తర్వాత రామనాథం కనిపించినా పలకరించడం మానేశాడు. పైగా ఒకటి రెండుసార్లు రామనాథాన్ని కలిసిన సందర్భాల్లో—"ఎందుకు వాణ్ణి డబ్బుతగలేసి ఇంజనీరింగ్ చదివిస్తున్నావ్ — వున్న వాళ్ళకే వుద్యోగాలు లేకపోతే" అంటూ వుచిత సలహాలిచ్చేవాడు.

అందుకే తరచు ఇంటి కెళ్ళడం ఇష్టం లేక శ్రీనివాసరావు హైదరాబాదు వెళ్ళిపోయే ముందు బస్టాండ్‌లో కలిశాడు రామనాథం....

"ఈ వుద్యోగంమీద చాలా ఆశ పెట్టుకున్నాను బాబూ! నీదే పూచీ మరి."

ప్రాధేయపడుతున్నాడు అయిదు పదుల పైబడిన రామనాథం....

"మీరిన్నిసార్లు చెప్పాలా మాష్టారూ. తప్పనిసరిగా ప్రయత్నిస్తాను. ఇంటర్వ్యూకార్డు రాగానే సరాసరి నా రూమ్‌కి రమ్మని చెప్పండి మీ వాడికి. ఎడ్రసు ముందే ఇచ్చాను"

"థాంక్స్ బాబూ!" రామనాథం కళ్ళల్లో కృతజ్ఞత తొణికిసలాడుతోంది.

రిక్షాలాగే ఈరాజు సామానుకింద పెడుతూ అడిగాడు.

"బాబూ మేత్రిగారబ్బాయికి కూడా తమరు పనిసేత్తున్న కంపెనీలోనే పెద్ద ఇంజనీరొత్తాడటగా.... జీతం ఎవరికెక్కువుంటుంది బాబూ?"

శ్రీనివాసరావు హృదయం కలుక్కుమంది. జవాబు చెప్పడానికి ఇబ్బంది పడిపోతున్నాడు. రామనాథం అతని అవస్థ గమనించి సర్దిచెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు.

"మావాడికింకా...."

బస్సువచ్చేసింది. హడావిడిగా సామాను బస్సులోకి చేరవేసి సమయానికి ఆదరాబాదరాగా శంకరయ్య కూడా వచ్చాడు..రేగుతున్న దుమ్ములో, బస్సులో కూర్చొన్న శ్రీను చేతి సంజ్ఞ తప్పిస్తే మరేం చెప్పడానికీ ఇద్దరికీ అవకాశం చిక్కలేదు.బస్సు పెద్దగా రొదచేసుకుంటూ వెళ్ళిపోయింది..!

* * *

ఉద్యోగం కావాలి.... చిరంజీవి నరసింహానికి వుద్యోగంకావాలి....

రామనాథం కునికిపాట్లు పడుతున్నా అతని మెదడు మాత్రం తీవ్రంగా ఆలోచిస్తూనేవుంది, ఆర్టీసీ బస్సు కుదుపుకి ఆలోచనలు విరిగిపడుతున్నాయి.

కళ్ళు తెరిచాడు రామనాథం. ఎదురు సీటులోవున్న వ్యక్తి మీద అతని దృష్టి పడింది. ఇంతకు ముందు ఆ సీటులో లేడు. పక్క స్టేజిలో ఎక్కినట్టున్నాడు.

"అనకాపల్లి దాటేశాం కదండీ?" ఎదురుగావున్న సీటువ్యక్తి నుద్దేశించి.

"ఇంకా ఎక్కడ అనకాపల్లి. మరో పది నిమిషాల్లో గాజువాక చేరుకుంటాం."

"టైమెంతయ్యిందంటారు?"

"మూడున్నర" రామనాథంకేసి పరిశీలనగా చూస్తూన్నాడతను.

"ఏమిటలా చూస్తున్నారు?"

"మీరు రామచంద్రపురం హైస్కూలులో చదివారు కదూ?"

"అవును. మీకెలా తెలుసు?" ఆశ్చర్యం, ఆనందం రామనాథాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.


"మీ పేరు రామనాథం."

"అవును."

అమాంతం కౌగలించేసుకున్నాడు అంత పెద్ద మనిషిను.

రామనాథానికి నోట మాట రావడం లేదు.

"నేను....నేను సుబ్బారావుని, ఒకే




బెంచీమీద కూర్చొనే వాళ్ళం. ఆ తర్వాత నేను కాలేజీలో చదువుతున్నప్పుడు కాకినాడలో ఒకటి రెండుసార్లు కలుసుకున్నాం."

"పాతికేళ్ళయింది కదూ, ఆఖరిసారిగా కల్సుకొని." రామనాథం గుర్తుకు తెచ్చుకుంటున్నాడు.

బస్సులో వాళ్ళంతా విడ్డూరంగా చూస్తున్నారు. కృష్ణ కుచేలుల్లాంటి ఇద్దరు పెద్ద మనుషులూ ఆలింగనం చేసేసుకున్నారని.

"మీరిప్పుడు ...." ఏదో అడగబోయాడు రామనాథం.

"ఫర్వాలేదు. నువ్వు అను. హైదరాబాదులో పనిచేస్తున్నాను. అనకాపల్లి బంధువులింటికి రావాల్సొచ్చింది. ఎలాగూ ఇక్కడదవరకూ వచ్చానుగదా అని యూనివర్శిటీలో ఓ ఫ్రెండుంటే చూడ్డానికెళుతున్నా. నువ్వప్పుడే ముసలాడివై పోయావు సుమా" సుబ్బారావుది విందు విగ్రహం. నలభై యేళ్ళవాడిలా కనిపిస్తాడు.

"ఏముంది? సంసార తాపత్రయం బెంగలూనూ," రామనాథం సుబ్బారావు సూటుకేసి ఓసారి చూసి, తన ముతక పంచె లాల్చీకేసి చూసుకొని సిగ్గుపడి పోయాడు.

"ఏం చేస్తున్నావు? పిల్లలెంతమంది? ఎవరైనా ఉద్యోగాలు చేస్తున్నారా? ఆడపిల్లలకు పెళ్ళిళ్ళయాయా? అంతా కులాసాగా వున్నారా?" ప్రశ్నమీద ప్రశ్న కురిపించేస్తున్నాడు సుబ్బారావు.

తాపీగా అన్నీ వివరించాడు రామనాథం.

"అయితే పెద్దాడు మూడేళ్ళగా ఖాళీగా వుంటున్నాడా? అరరే .... నువ్వు పది రోజుల క్రితం కనిపించి వుంటే మీ వాడికో మంచి ఉద్యోగం ఇప్పించే వాణ్ణి."

"జరిగిపోయిందానికేంగాని ఇకముందు చూసి పెడుదూ?"

"తప్పకుండా. మరిప్పుడెక్కడికి బయ ల్దేరావ్?"

"ఏవుంది? సంబంధం గురించి చెప్పానుకదా. అది తప్పిపోకుండా వుండాలంటే వాడికి వెంటనే ఉద్యోగం రావాలి. వైజాగ్‌లో మా వూరి ప్రెసిడెంటుగారి స్నేహితుడొకాయన ఉన్నాడు. ఆయన దగ్గరకు 'ఉత్తరం' తీసుకెళ్తున్నా- వాళ్ళ కంపెనీలో ఏదైనా ఉద్యోగం ఇప్పించమని."

"మీ వాడి మాటెలా వున్నా ఈ వయస్సులో నువ్వు హైరాన పడిపోతు న్నావు."

"ఏం లాభం? ఫలితం దక్కడం లేదు. మొన్న మీ హైదరాబాదులో ఒక వుద్యోగం నోటీవరకూ వచ్చిందే అందకుండా పోయింది. 'ప్రతిభ టూల్స్ లిమిటెడ్' అని ఓ పెద్ద ఫర్మ్ ఉందట. దాంట్లో శ్రీనివాసరావని మా వూరబ్బాయి సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి పెర్సనల్ మేనేజర్ బాగా తెలుసట తప్పని సరిగా ఉద్యోగం వస్తుందనుకున్నాం. ఇంటర్వ్యూకి కూడా ఇద్దర్నే పిలిచారట. ఇద్దరిలో మెరిట్ ప్రకారం మా వాడికే రావాలట. పైగా మానేజర్ మా శ్రీనివాసరావుకి మాటిచ్చాడటకూడా. కాని చివరకు అవతలవాడి దగ్గర డబ్బు తినేసి వాడికిచ్చేశాడట ఉద్యోగం."

కుతూహలంగా వింటున్న సుబ్బారావు సగంలో నిశ్చేష్టుడైపోయాడు.

"నరసింహారావు మీ అబ్బాయా?"

"అవును. నీ కెలా తెలుసు?"

"నేనే ప్రతిభా టూల్స్ పెర్సనల్ మేనేజర్ని. మీ వాణ్ణి ఇంటరువ్యూ చేసింది కూడా నేనే."

రామనాథం గుండెల్లో ఆటంబాంబు పేలినవైనం మొహంలో విస్పష్టంగా కనిపిస్తోంది.

"శ్రీనివాసరావుకు మీకూ ఏవైనా స్పర్ధలున్నాయా?" సుబ్బారావ్ అడిగాడు.

"అబ్బె ఏంలేవు. పైగా మేం కావాల్సినవాళ్ళం కూడా!"

"శ్రీనివాసరావు చాలా ఉత్తముడని నా అభిప్రాయం"

"ఊళ్లోకూడా అతని గురించి అందరికీ అదే అభిప్రాయముంది"

"ఇంటర్వ్యూ ముందు రోజు మీవాణ్ని తీసుకొచ్చి పరిచయంచేసింది శ్రీనివాస

రావే. నిజానికి ఇంటర్వ్యూలోకూడా మీ వాడే బాగా ఆన్సరు చేశాడు. వెంటనే శ్రీనివాసరావుని పిల్చి "మీవాణ్ని సెలక్ట్ చేస్తున్నానోయ్" అన్నాను.

అతను "నరసింహం నాకు కావాల్సిన వాడే. అయినా ఇలాంటి "రెస్పాంసిబుల్ పోస్ట్" విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇంతకు మునుపు అతను బాంకులో మూణ్నెల్లు పన్చేసిన తర్వాత ప్రవర్తన బాగుండక తీసేశారని తెల్సింది. పోనీ వాడిలు చెబుతున్నాననుకుంటే రెండో వ్యక్తి నాకు అసలు పరిచయంకూడా లేదని మీకు తెలుసు. ఆ తర్వాత మీ యిష్టం" అన్నాడు.

శ్రీనివాసరావు నిజాయితీమీద నాకు మంచి నమ్మకం, మీ వాడు అప్లికేషన్‌లో కూడా బాంకులో మూణ్నెల్లు పన్చేసినట్టు తెలియపర్చాడు. దాంతో "డిస్క్వాలిఫై" చెయ్యాల్సొచ్చింది. అంతే కాని నేను లంచం తీసుకోవడం మాత్రం అబద్ధం. కాని శ్రీనివాసరావు నా గురించి ఇలా చెప్పడం ఆశ్చర్యమే మరి!"

"అంతేకాదు. బాంకులో మా వాణ్ని "లీవ్ వేకన్సీ"లో వేశారు. ఆ టెంపరరీ సర్వీసును శ్రీనివాసరావు తన కథనంలో అందంగా వాడుకొన్నాడు."

"శ్రీనివాసరావు ప్రమేయం లేకపోతే మీ వాడికి ఉద్యోగం వచ్చివుండేది — తెలుసా?" సుబ్బారావు మరోసారి స్పష్టం చేశాడు.

శ్రీనివాసరావు హైదరాబాదు వచ్చేసే ముందు బస్ స్టాండ్‌లో జరిగిన సంఘటన రామనాథం కళ్ళముందు మెరిసింది. అర్థమైందన్నట్టు తలూపి, వేదాంతిలా చిరునవ్వు నవ్వాడు.

బస్సు ఒక్క కుదుపుతో స్టాండులో ఆగింది, ఇద్దరూ హడావిడిగా దిగారు ...

"అయితే శ్రీనివాసరావుకి మీమీద ఏద్వేషంలేకుండానే ఎందుకిలా చేశాడంటావ్?" సుబ్బారావుకి పజిలు విడిపోవడం లేదు.

ఎదురుగా గోడమీద, ఆర్టిస్టు ఏదో కొత్త అడ్వర్టయిజుమెంటు రాస్తున్నాడు. రెండు గీతలు గీశాడు. ఒక గీత పెద్దదిగా ఉండాలని రెండో గీతని తుడుపుతున్నాడు...

ఇద్దరి దృష్టి అటు పడింది.

"పక్కగీతను చెరిపేకంటే మొదటి గీతను పొడిగించే ప్రయత్నం చేస్తే బావుణ్ను" అన్నాడు రామనాథం—

అయోమయంగా చూశాడు సుబ్బారావు!

*

## జ్యోతి దీపావళి ప్రత్యేక సంచిక, 1973 లో నాకు నచ్చిన కథ

# సిద్ధార్థ

జ్యోతి దీపావళి ప్రత్యేకసంచికలో అన్ని కథలకీ ఓ ముగింపు ఉంది. ఓ కథ పూర్తిగాలేమ. ఎప్పటికీ పూర్తికాదని రచయితకూడా చెప్పేశారు. అవును. పూర్తి కాని కథ ఎప్పుడూ నిలిచిఉండే కథ, నిలిచి ఆలోచనలను నిలవేసే కథ. మంచి కథ అంటే చదివిన తర్వాతకూడా చదువుతూనే ఉండాలనిపిస్తుంది నాకు. అలా ఉంది కథ. ఇంతకీ కథ పేరు చెప్పలేదు కదూ! చెప్తాను—

అన్ని కథలకూ దాని సారం పిండి నట్లుగా కొన్నివాక్యాలను సంపాదకవర్గం కథ ప్రారంభించేచోట జతచేసింది. అలా జతచేసిన వాక్యాలు చదివితే కథ థీమ్ గ్రటా అరటిపండు వొలిచి ఇచ్చినట్లు అందేసుకున్నా, పూర్తికాని కథకు జత చేసిన వాక్యాలు ఆ కథకు, ఇతరకథలకు ఇచ్చినట్లుగా సమగ్రతను, స్పష్టతను ఇవ్వలేకపోయాయి. ఇవ్వలేవుకూడా. కథ అలాంటిది. ఇంతకీ కథపేరు చెప్పలేదు కదూ! చెప్తాను—అది ఆదివిష్ణు కలం అనే బోధి వృక్షంనుంచి ఉద్భవించిన కథ అనే జ్ఞానోదయం. ఎవరికి? పాఠకుడికే అందాం పోనీ, మంచి కథ చదవాలనే ఆశయం సిద్ధిస్తే అతగాడే సిద్ధార్థుడు! అవునౌను! ఆ కథపేరు సిద్ధార్థ.

డబ్బున్న వాళ్ళమీద, డబ్బులేనివాళ్ళ మీద, ఉన్నవాళ్ళమీద లేనివాళ్లు, లేనివాళ్ళ మీద ఉన్నవాళ్ళమీద ఎన్నోకథలొచ్చాయి అయితే ఇలాంటి కథ రాలేదు.

చెన్నయ్యలేనివాడు. అయితే అతనికి ఉన్నవాళ్ళమీద కోపం అందరిలేనివాళ్ళకు వలేకాదు. అతని అసలు రంగు కథచివర శోభించింది అంటే అసలు అతని కథ మొదలైందనే! "యజమానికున్న మేడా, కార్లూ, నగరంలో ఆయన వ్యాపారం, ఆ

---

జ్యోతి బ్యాలెట్ పోటీతో సహకరించిన పాఠకులందరికీ మా కృతజ్ఞతలు' ఎక్కువసంఖ్యలో బ్యాలెట్లు సంపాదించి బంగారు ఉంగరం బహుమతి పొందిన శ్రీ ఆదివిష్ణుకు మా అభినందనలు. జ్యోతి ప్రత్యేకసంచికపై వచ్చిన సమీక్షలన్నీ మూసపోసినట్లు ఒకే విధంగా వుండి, కేవలం కథలు బాగున్నాయి అంటూ కథల విశిష్టతను కొనియాడుతూ వచ్చినవే. నిర్మాణాత్మకమైన సలహాలతోగాని, విమర్శలతో గాని ఏ ఒక్క సమీక్షారాలేదు. 'ఉత్తమసమీక్ష' బహుమతిని ఏ పాఠకుడూ పొందలేక పోయారు. 'ఉత్తమ కథా సమీక్ష' బహుమతిని శ్రీ సుధామ గెలుచుకున్నారు.

—ఎడిటర్

వ్యాపారంలో అన్యాయం—అక్రమాలు తద్వారా పెరిగే ధనార్జనా ఆపైన అతని హోదా — ఇవన్నీ కూడా చెన్నయ్యకి కోపకారణాలే" ఎందుకు? తనకు లేనందుకే! అదే తేల్చాడు. అతను సమానత్వం కోరాడు. సమసమాజం కోరాడు, దేనికోసం? తనకోసం! తను ఉన్నవాళ్ళతో సమమైతే — తాసుకోరిన సమసమాజం సిద్ధించినట్లే అతనికి, ఇదంతా చివర మనకు అర్థమైపోతుంది.

ఉపేంద్ర ఎ ఫైన్ కారెక్టర్. తండ్రికి జ్ఞానబోధ చేసిన సిద్ధార్థుడు "ఎక్కడో వీధుల్లో మనకి విరోధులున్నారని పాఠాలు చెప్పావు అవునా? కానీ నీ ఇంట్లోనే వున్న నీ బద్ధ విరోధిని నీవు గమనించలేకపోయావు. అయ్ పిటీయూ....అస్టుపిడ్ చెన్నగాడు నీ ఉపన్యాసం విని పళ్లు నూరిన విషయం నేను గమనించేను ఆ జాకాల్ గాడి మనసులో ఎన్ని భయంకరమైన ఆలోచనలున్నాయో తెలుసుకోడానికి నేనే వాడిని కోరి నగరం చూపించమన్నాను వెధవలా నటించి వాడి ఆలోచనలూ, ఆవేశమూ తెలుసుకున్నాను...."

ఇవి కథలోంచి తీసిన వాక్యాలే. వ్యాఖ్యానం నేను చెప్పడంకన్న వాక్యాలను చెప్పడమే నాకు కథ నచ్చిందనడానికి నిదర్శనంగా సబబుగా వుంటుందని నాకనిపించింది.

సిద్ధార్థ కథ ఒక విధంగా పూర్తయ్యేది చెన్నయ్య అనేవాడికి తమకు పంచమని ఓ మహాత్ముడు పదివేలు ఇచ్చాడని ఆ పేదలకు తెలిసివుంటే. ఆ చెన్నయ్య అది తీసుకుని పరారీ అవుతున్నాడని వారికి తెలిస్తే అది తమకు చెందాల్సిన డబ్బు అని వాళ్ళకు ఆవేశం ఎవరేనా యదార్థంగా వివేచనతో కలిగిస్తే చెన్నయ్య కథా ఈ




శ్రీ ఆదివిష్ణు

కథకూడా ముగిసేవి. కానీ వాళ్ళకా సంగతి తెలియదు తెలియచెప్పే నాథుడు లేడు కాబట్టి ఈ కారణం వలన కూడా కథ పూర్తికాదు.

చెన్నయ్యని ఇంకా కుతంత్రంతో కూడిన ఆలోచనలతో బ్రతకనిస్తున్నాడు సిద్ధార్థుడు. తమనుండి వదుల్చుకుని వందలాది పేదవాళ్ళ పొట్టకొట్టి ఘనిగా ఎదగనిచ్చాడు సిద్ధార్థుడు. నిజంగానే పూర్తికాని అద్దం తిరిగిన కథ సిద్ధార్థ. ఈ సిద్ధార్థుడైన ఉపేంద్రుడు ఒక కోణంనుంచిచూస్తే క్షమార్హుడుకాదు. ముందటి చెన్నయ్యను అభివృద్ధిపరచి దోపిడీ విత్తానికి నీళ్లు పోసాడు సిద్ధార్థుడు.

సమకాలీన సమాజానికి అద్దం పట్టిన కథ వ్రాసారు ఆదివిష్ణు. శైలి, భాష కథనం హైలైట్. అన్నివిధాలా నాకు నచ్చినకథ సిద్ధార్థ.

—సుధామ



గణేష్ పాత్రో

కృష్ణమోహన్ పెళ్ళికి ముహూర్తం నిర్ణయమైంది. సరోజని కెందుకు తెలియనివ్వకూడదో అర్థం కాలేదు కాంతమ్మకి.

పార్వతీశం ముందే సపరివారంగా వచ్చేశాడు.

"బావగారూ! రుక్మిణీకళ్యాణం హరికథ ఏర్పాటు చేయించుతున్నాను పెళ్ళికి! భాగవతారుగారికి మీ తరఫున అడ్వాన్సు కూడా పంపేశాను. యక్షగానం లేందే పెళ్ళి రక్తి కట్టదు. హాస్య విషయంలేని పౌరాణిక నాటకం లాగా! మనం లెక్కలు తర్వాత చూసుకుందాం.. ఇహ పోతే. విడిది చూపించడం లాంటి వియ్యాలవారి మర్యాదలు మీరు మాకు జరపనక్కర్లేదు. మా యేర్పాట్లు మేం చూసేసుకుంటాం...." అంటూ పనిలో చొచ్చుకు పోయాడు.

వ్యవధి తక్కువైనా పెద్ద ఎత్తున యేర్పాట్లు జరిగిపోతున్నాయ్. కామాక్షి ఒక్కగానొక్క కొడుక్కి ఘనంగా చెయ్యాలనుకుంటున్న పెళ్లి — ఘనంగానే ఏర్పాటు చేస్తుంది.

మోహన్ సరోజని కొక ఉత్తరం రాశాడు. తన పెళ్లిసంగతి మోతాదు మీద తెలియజేయడానికి నిశ్చయించుకొని, ఒక చిన్న అబద్ధాన్ని కూడా జోడించాడు.

## సీరియల్

# జరిగిన కథ

శ్యామలరావు, కృష్ణమోహన్ స్నేహితులు. మానసికంగా బాధపడే అమ్మాయిని మాత్రమే పెళ్ళి చేసుకోవాలని శ్యామలరావు ఆశయం. కృష్ణమోహన్ ప్రేమించిన సరోజనికి ఫిట్స్ జబ్బు వుండటంతో వారి పెళ్ళికి అతని తల్లి ఒప్పుకోదు. శ్యామలరావు ఫిట్సుజబ్బువున్న సరోజను చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. కృష్ణమోహన్ తల్లి ఆడిన నాటకంతో శ్యామలరావు, సరోజల పెళ్ళి జరిగిపోతుంది. సరోజ నెమ్మదిగా కృష్ణమోహన్‌ని మరచిపోయి శ్యామలరావుని హృదయపూర్వకంగా ప్రేమించసాగింది. కృష్ణమోహన్ తన భర్త స్నేహితుడని, తమకి తెలియకుండా ఎన్నో నాటకాలాడి తన పెళ్ళి జరిపించారని తెలిసిన సరోజని కృంగిపోతుంది. సుజాత తన చిలిపి తనంతో కృష్ణమోహన్‌ని ఆకట్టుకోసాగింది. శ్యామలరావు హైదరాబాదు కాపురం పెట్టాడు అతనితోపాటు సాహు ఆతని చెల్లెలు కూడా వెళ్ళారు. శ్యామలరావుకి సరోజనికీ వ్యధ కృష్ణమోహన్ విషయమై ఘర్షణ వచ్చింది. సహుడినికీ శ్యామలరావుకీ సంబంధం ఆరోపించింది సరోజని. సరోజనికి తనపై ఇష్టం లేకుండా కాపురం చెయ్యడం కష్టంగా భావించిన శ్యామలరావు కృష్ణమోహన్‌ని పిలిపిస్తాడు, సరోజనిని చేసుకోమనీ, తానామెకు విడాకులిస్తానని అంటాడు. జబ్బుగా వున్న సరోజని సంతృప్తికోసం సరోజనిని చేసుకుంటానని మాట ఇస్తాడు కృష్ణమోహన్. సహుడినిని అల్లరిపెట్టిన వత్రాడిపై పగ పూనుతాడు సాహు. తమ సమస్యకి పరిష్కారం తను సుజాతను చేసుకోవడమే నని నిర్ణయం చేసుకుంటాడు కృష్ణమోహన్. పెళ్ళి ప్రయత్నాలు మొదలవుతాయి.

---

"బొత్తిగా నాలుగు రోజులుందిరా వ్యవధి. ఇక హైదరాబాదు కూడా రాస్తే బావుంటుంది. సరోజిని వొచ్చేస్తే కాంతమ్మ కూడా సరదాపడుతుంది కదా?" అంది ఒక్కుడూ గదిలో కూర్చున్న మోహన్‌తో, కామాక్షి.

"ఒస్తుందమ్మా, తప్పక వొస్తుంది. గానీ సరిగ్గా పెళ్ళి సరికే వొస్తుంది. ఈ లోపున రావడం నాకిష్టం లేదు. అంతే! రెండ్రోజుల్లో టెలిగ్రాం ఇస్తాను." జవాబు చెప్పాడు.

సుబ్బారావు పరిగెత్తు కొచ్చాడు.

"ఏంవయ్యా! పెళ్ళికొడకా! పెళ్ళి చేసుకొంటున్నావ్ బాగుంది, మరి మన 'శాంతి సమితి' సంగతేంటి? బొత్తిగా రావడం మానేసుకున్నావ్." అన్నాడు. వస్తూనే.

"చూడు సుబ్బారావూ! నువ్వన్నావు గుర్తుందా? దేశాన్ని ప్రపంచాన్ని పెద్ద చెర్లోపెత్తేసి మనవూరు సంగతి మనం ముందు చూసుకోవాలని? గానీ అంతకంటే ముందు — మన ఇంటి సంగతి కూడా చూసుకోవాలి కదూ.!" సుబ్బారావుతో అన్నాడు మోహన్.

"పోరీ నీ ఇల్లు బంగారం గానూ, ఇప్పుడు నువ్వు మమ్మల్ని నరకంలో ముంచేస్తావా?... లాభంలేదు, ఇవాళ శనివారం, మీటింగుకి నిన్ను తీసుకెళ్ళడానికి స్వయంగా వచ్చాను. పద పద..." ముందుకి తోశాడు సుబ్బారావు.

"సరే పద," అన్నాడు మోహన్

"సుజాతనికూడా పిలిస్తే?" అడిగాడు సుబ్బారావు.

"బాగోదులే మనం వెళదాం పద." నవ్వుతూ దారి తీశాడు మోహన్. ఇద్దరూ సమితి ఆఫీసుకి చేరేసరికి అప్పటికే చాలామంది సభ్యులు తమకోసం ఎదురు చూస్తున్నారు.

కార్యక్రమాలు అనుకొన్న ప్రకారం సాగిపోతున్నాయి. చాలా మంది కొత్త సభ్యులు చేరారు.

"అశాంతి ఎవరికైనా చుక్కెదురే! అది సహించుకోవడానికి సేవమార్గం అవలంబిస్తే అందరూ చేతులు కలుపుతారు. సందేహంలేదు. గానీ, అలా కలిసిన చేతులు మొత్తం జనాన్ని శాసించే శక్తి నిస్స్వార్థంగా వుండాలి. అవకాశవాదానికి గాని, అవసరాల బలానికి గాని లొంగిపోతే ఇంత వుత్పత్తి ఎందుకూ పనికిమాలిందై పోతుంది. అందువల్ల ఒక నాయకుడు మనకు అవసరమే! ఇవాళ ఎన్నుకుందాం." అన్నాను సుబ్బారావు. సుబ్బారావు అధ్యక్షుడయ్యాడు. కృష్ణ మోహన్ కార్యదర్శి అయ్యాడు. అంత త్వరలో ఒక క్రమమైన రూపాన్ని సంతరించుకుంది తమ సమితి. గనుక ఇక సంఘంలో కట్నకడగడమే తమ ధ్యేయం. దానికికూడా ఆ రోజే అంకురార్పణ చేశారు.


ఏడుగురు సభ్యులు, ఊర్లో చందాలు పోగుచేసి ప్రింటింగ్ మెషన్, ప్రెస్సు నడపడానికీ,—సమితిలో కొందరు నిరుద్యోగులను ప్రింటింగ్ వ్యవహారాల్లో నియమించటానికీ నిర్ణయం తీసుకున్నారు తొలిమెట్టుగా.

"మన సభ్యులు,—కార్యదర్శి, కృష్ణ మోహన్; మన సమితి సభ్యురాలైన సుజాతని కట్నం తీసుకోకుండా పెళ్ళి చేసుకుంటున్నారు." సుబ్బారావు ప్రకటించాడు.

అక్కడికక్కడ మరి కొందరు సభ్యులు తాము కూడా కట్నం పుచ్చుకోకపోవడానికి తమ సంసిద్ధతను వ్యక్తపరచగా,—ఆరుగురమ్మాయిలు కట్నం పుచ్చుకోని వరులు వచ్చేదాకా తాము అవివాహితలుగా వుండిపోవడానికి తీసుకున్న నిర్ణయాన్ని సభాముఖంగా తెలియపరిచారు.

అందరూ హర్షధ్వానాలు చేశారు.

ఆ అమ్మాయిల నుద్దేశించి సుబ్బారావు మాటాడుతూ, "మీరు అందమైనవాళ్ళుకూడా! మిమ్మల్ని వాళ్ళు ఎంత కాలమో అవివాహితలుగా ఉండనియ్యరు. ఎవరైనా ప్రేమించేస్తారు. మీ తెగువకూ, మీ సహకారానికీ కూడా సభ్యులందరి తరపునా మా కృతజ్ఞతలు




అందుకోండి. మనవర కారులో ప్రేమించి పెళ్ళి చేసుకునే ఉబలాటం ముమ్మరంగా వుంది కదా? ఆ కోరిక నెరవేరడానికి కూడా మనసమితి దోహదం చేస్తుంది. అబ్బాయిలూ కట్నాలు కోరకండి! అమ్మాయిలూ కట్నం ఇచ్చి పెళ్ళి చేసుకోవడం కంటే, కాకపోతే అవివాహితగానే గడపండి! ఆపైన మేమున్నాము. రాచకార్యాలు చక్కబెడతాం! ఈలోపున మీరు పరస్పరం ఉపద్రవంగా ప్రేమించేసుకోవడం మాత్రం మానకండి.” నవ్వుతూ సుబ్బారావు భరోసా ఇచ్చాడు.

శాంతిసమితులు ఊరుకొకటి వెలిస్తే ఏపాటి ప్రయోజనమైనా వుండక పోతుందా అనిపించింది, కృష్ణమోహన్‌కి.

* * *

“సరోజినీ! సరోజినీ!...” చాలా కంగారుగా శ్యామలరావు పిలుస్తూ లోపలకొచ్చాడు. సరోజని ఎదురుగా వెళ్ళింది. చెమటలు పోసి, ముఖం కందిపోయి శ్యామలరావు భయవిహ్వలంగా కనిపిస్తున్నాడు.

“ఏఁవయిందండీ?”

“ఏఁవయిందా? నీమూలాన; నీ ధర్మాన సాహు ఒక హత్య చేశాడు! హంతకుడయ్యాడు!! ఇంకా ఏం కావాలి?” చాలా ఆవేశంగా అరిచాడు.

“ఏఁవిటీ? హత్యచేశాడా?” ఆశ్చర్యపోయింది సరోజని.

“అఁ! హత్యచేశాడు. వాడు అసలే కోపిష్టి. ఆ యిల్లు మార్చరా అంటే వినిపించుకోకుండా అక్కడే తగలడ్డాడు. నువ్వు వసుదినిని మన కొంపనుండి తరి

లేచావు చూస్తున్నా, నిన్నా ఏ గొడవా లేదు. గానీ రాత్రి మరేం జరిగిందో ఏమో. ఇంట్లో కనిపెట్టుకొనుండి ఆ ఎదురింటి ఉగ్రాడు రాబోతూవుంటే — పట్టుకొని, మెడలువంచి గుండెలమీద బాదేశాడట. వాడు రక్తం కక్కుకొని చచ్చిపోయాడు. అంతపని జరుగుతుందని అనుకోకుండా కొట్టేశాడు పాపం.! లేకపోతే పాపం అలాంటివాడు కాదు.'' వివరంగా చెప్పాడు.

"ఆరే! అయితే ఇప్పుడేం చెయ్యడం?'' సరోజిని కూడా కంగారు పడింది.

"ఇప్పుడైనా కొన్ని రోజులపాటు కుముదినికి మనింట్లో నీడనిస్తావా? తల దాచుకోనిస్తావా? ఇప్పటి కప్పుడు వాళ్ళ వూళ్లో దిగబెట్టలేను ఇక్కడ నేనుండి చెయ్యవలసింది చాలా వుంది.'' అక్కసుతోనే భార్యను అనుమతి వేడాడు శ్యామలరావు.

అంత భయంకర పరిస్థితిలో కూడా శ్యామలరావుమీద సరోజినికి కోపం వచ్చింది. కాకపోతే ఆ ఎడగడ వేటికి? తనేమైనా ఇంట్లో కుముదిని ఉండొద్దు అందా? విషం మింగినట్టు మింగింది గాని కళ్లెత్తుమాట అనలేదు కదా?

"తప్పక తీసుకరండి.' తను కూడా ఉద్రేకంతోనే జవాబు చెప్పింది. "ఇది మీ ఇల్లు'' అని కూడా చేర్చింది.

బయలుదేరబోయిన శ్యామలరావు ఆ మాటతో గిరుక్కున వెనక్కి తిరిగాడు.

సరోజిని మొగంలో ఉడుకు పాత్రత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఈమారు క్షమించలేకపోయాడు శ్యామలరావు.

"అంటే? కుముదిని రావడం ఇష్టం లేదా?'' ఎర్రటి చూపులతో సరోజినిని కాల్చేసి. "ఇష్టంలేకపోతే చావు! మనిద్దరి మధ్యా సామరస్యం చెడకూడదని నిన్నడిగాను గానీ నీకు జడిసికాదు. నువ్వొద్దన్నా కుముదినిని తీసుకొచ్చి తీర్తాను నువ్వన్నట్లు ఇది నిజంగానే నా ఇల్లు నీకిష్టంలేకపోతే ఇక్కడ వుండటం మానేసి, నీ దిక్కున్న చోటికి పో! ఇచ్చిన మర్యాద నిలబెట్టుకోలేని దానివి, నిన్నింతకంటే గౌరవించడం నా చేత కాదు'' అనేసి సర్రున బయటకి వెళ్ళాడు శ్యామలరావు.

ఆరే!!

తాను నిజంగానే శ్యామలరావుని విడిచిపెట్టాలని తీసుకున్న నిర్ణయం ఎంత తెలివైన నిర్ణయం?

ఇంత సంకుచితంగా 'నా యిల్లు; నాయిష్టం పో'' అనగలిగే మగవాడు తన బలహీనతతో తన నేలుకుంటాడా? గౌరవమిచ్చి చూసుకుంటాడా?

చాలా మంచి పనయింది.

ఇకనితో తప్పక తెగతెంపులు చేసుకోవాలి.

బావకద్దనుండి వుత్తరమే ఇంకా రావాలి!

"పోస్ట్!'' అరిచాడు పోస్ట్‌మేన్.

ఉరకలు పరుగుల మీద గుమ్మంలో

వాలింది. ఉత్తరం అందుకుంది. కృష్ణ మోహన్ రాశాడు. సరోజని ఆనందానికి అంతులేదు ఉత్తరాన్ని గుండెల కదుము కొని లోపలికి పరుగు తీసింది. ముందు ముఖంగా రేడియో కట్టేసింది. ఫ్లాస్కు లోని బోర్నవిటా కప్పులో వొంపుకొని మెల్లిగా ఒక్కొక్క గుక్కా తాగింది. ఫేనుకింద సోఫాలో వెనక్కి చేరబడి ఉత్తరం చింపింది.

చదివింది.

"చిరంజీవి సరోజనికి,

సౌభాగ్యవతిగా ఆశీర్వదించి వ్రాయునది, నీ ఆరోగ్యం ఎలావుంది? ఇప్పుడు కొంత కోలుకున్నావనే ఆశించి నిబ్బరంగా నిజం చెప్పటానికి పూనుకుంటున్నాను. నీ ఆరోగ్యానికి జడిచే, ఉత్తరం ఆలస్యం చేశాను. హైదరాబాదు నుండి వస్తూనే అమ్మను ఈ విషయమై అడిగాను. నువ్వు అనుకున్నట్టే జరిగింది. అమ్మా నాన్నగారూ అంగీకరించలేదు. నన్ను క్షమించు. నేనీ విషయమై నిస్సహాయుడనయ్యాను.

మన కలయిక మరి సాధ్యంకాని కల ఇక! కనుక సుఖంగా నీ భర్తతో కాపురం చేసుకో!. శ్యామలరావు చాలా ఉత్తముడు. ఆసంగతి నీకు కూడా తెలుసును.

నేను నిన్ను మరిచిపోవటానికి ప్రయత్నిస్తున్నాను.

అమ్మ పెళ్ళిసంబంధాలు కూడా చూస్తోంది.

నేను త్వరలో పెళ్ళి చేసుకున్నా

నువ్వు ఆశ్చర్యపోవద్దు.

ఎందుకంటే, అమ్మ మాట నేను కాదనలేను.

నన్ను అపార్థం చేసుకోకు.

సదా నీ శ్రేయస్సును కోరుతూండే,

కృష్ణమోహన్.

ఈ ఉత్తరం చదివిన సరోజనికి కళ్ళు తిరిగిపోసాగాయి.

కాలికింద నేల చీలి పోతున్నట్టని పించింది.

ఆధారంగా వేలాడుతూన్న ఒక్క కొమ్మా, తెగి కిందపడి నాగు పాము కోరల్లో పడుతున్నట్లై భయం వేసింది.

దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది.

ఐతే నేను వంటరిని! అంతే?

తనని మరిచి పోతాడట!

పెళ్ళి కూడా చేసుకుంటాడట...... ...

కళ్ళలోని భయాలన్నీ కడుక్కు పోయినంతసేపు ఒక్కత్తీ కూర్చుని విలపించింది సరోజని.

తేలికైనట్టుంది.

నిశ్శబ్దంగా వుంది.

ఫేను తిరుగుతూన్న చప్పుడు విపరీతంగా వినిపించ సాగింది.

భయం వేస్తూంది.

కుముదినిని వెంటబెట్టుకొస్తానన్న శ్యామలరావు ఇంకా రాలేదు.

ఫేన్ కట్టెయ్యడానికి స్విచ్ బోర్డు దగ్గరకెళ్ళి చెయ్యెత్తి నిలుచుంది.

బాధ తనని మరచిపోలేదు. ఇంకా ప్రయత్నిస్తున్నాడు. గానీ ఆ ప్రయత్నం ఫలించనియ్యకూడదు. తాను వసుగత్తాలి, వెళ్ళాలి. "అమ్మ, అమ్మ" అని వెళ్ళాడు తున్నాడు మోహన్. ఆ అమ్మ కాళ్ళ పాదాలు పట్టుకుని ప్రార్థించాలి. తన బ్రతుకు బుగ్గిలో కలిసిపోనీయరాదని వేడుకోవాలి.

తను శ్యామలరావుతో కాపురం చెయ్యలేదు.

గౌరవంలేని కాపురం, ప్రేమలేని కాపురం. తనిక చెయ్యలేదు.


పోతే తాను లేకపోవడం శ్యామల రావుకి నష్టమేం కాదు.

స్విచ్ ఆఫ్ చేసింది.

ఒక్క మారుగా ప్రశాంతమైన, నిశ్శబ్దం!

గబగబా ఒక కాగితం తీసి శ్యామల రావుకి వుత్తరం రాసింది. అతని మంచితనానికి జోహారులర్పించింది. తన అసహాయతకు తన్ను తాను నిందించుకుంది. ఇన్నాళ్ళ స్నేహానికి జీవితాంతం కృతజ్ఞతతో వుంటానని చెప్పింది. కుముదినిని తప్పక పెళ్ళి చేసుకుని సుఖపడమని రాసింది. అది తన కోరిక కూడా అంది. భగవంతుడనుకూలిస్తే తాను కృష్ణమోహన్‌తో కలిసి హైదరాబాదువచ్చి సరదాగా కొన్నాళ్ళు గడుపుతుందని చెబుతూ వుత్తరం పూర్తి చేసింది సరోజని.

హృదయం ఒకపక్క తేలికై పోతూ వుంటే మరో పక్క బరువుకూడా కాసాగింది. ఎంత మంచి స్నేహితుడు




శ్యామలరావు! ఎంత ఉదారుడు. ఎంత సహృదయుడు! ఈమధ్య తానై అతని ఉంచితనాన్ని పక్కతోవలకు మళ్ళించింది. లేకపోతే అంతగొప్పవాడు తప్పక గొప్పవాడిగానే ప్రవర్తించి వుండేవాడు.

అనుకోకుండా కన్నీళ్ళు వచ్చాయి సరోజినికి.

గబగబా తుడుచుకుంది.

శ్యామలరావు రావడానికి ముందే చేతినుంచి సరుకుని, వుత్తరం హాల్లో టీపాయ్ మీద పెట్టి, మీద పేపరువెయిట్ వుంచి గోడమీద శ్యామలరావుకు చేతులెత్తి దండం పెట్టి, గుమ్మం బయటికి నడిచింది. తోటపని చేసుకుంటున్న బతకమ్మను పిలిపించింది

"నేను అర్జెంటుగా మావూరు వెళ్తున్నాను బతకమ్మా! బాబుగారు వస్తే ఈ తాళాలియ్యి." అని తాళాలతో పాటు, ఒక పదిరూపాయనోటుకూడా బతకమ్మ చేతిలో పెట్టింది.

బతకమ్మ ఆశ్చర్యపోయి నిలుచుండి పోయింది.

సరోజిని గబగబా రోడ్డుమీదకి వెళ్ళిపోయింది.

• • •

ఆ సాయంత్రంగాని శ్యామలరావు ఇల్లు చేరలేదు. "అమ్మ-బీగాలిచ్చిన్రు, అమ్మగారు" అని బతకమ్మ తాళాలిస్తుంటే శ్యామలరావు తెల్లబోయాడు. "ఎక్కడికెళ్ళింది బతకమ్మా?" అడిగాడు.

"ఊరికంట పోయిన్రు" అని చెప్పింది

తాళాలు తీసి, [illegible]తో లోపలకి

అదురుబెట్టిన శ్యామలరావు-అనుమానించి వచ్చే ఉత్తరం చిక్కబడింది కంగారుగా చదివాడు.

"ఏమయింది?" కుముదిని అడిగింది.

"చెప్పకుండా వూరొదలి వెళ్ళిపోయింది చూడు." అంటూ బాధగా చేతిలోని ఉత్తరాన్ని కుముదిని కందించి కూర్చున్నాడు.

ఈ పాటికి సరోజిని సగం ప్రయాణంలో వుంటుంది. తాను ప్రయత్నించి ఫలితమేమీ వుండదు. గానీ సరోజిని ఇవాళ ఇల్లువిడిచి వస్తున్నట్టు సీతాపతి గారికి గాని, కృష్ణమోహన్‌కి గాని తెలియజేయడం చాలా అవసరమనిపించి శ్యామలరావు అప్పటికప్పుడే బయల్దేరి టెలిగ్రాఫ్ ఆఫీసుకెళ్ళాడు.

"అయ్యా టెలిగ్రాఫ్ డిపార్ట్‌మెంట్ దేశం మొత్తంమీద స్ట్రైకులో వుంది. మీ టెలిగ్రాములు చాలా ఆలస్యంగా అందుతాయి; అందితే! లేకపోతే అదీ లేదు. మేం గ్యారంటీ ఇవ్వలేము. ముమ్మరంగా సాగుతోంది స్ట్రైకు. మేం సూపర్‌వైజరుం మాత్రమే, చాలా అర్జంటు టెలిగ్రాంలైతే డిస్పాచ్ చెయ్యడానికి దళాలుం తెరిచాం." అని చెప్పాడొక సుబ్బారాయుడు.

"నా టెలిగ్రాం చాలా అర్జంటండీ!" ఆతృతగా అన్నాడు శ్యామలరావు

"డెత్ మెసేజీనా?" అడిగాడాయన.

కాదు. కాదు ..గానీ...అర్జంటుగా ఇంటిమేషన్ "

తీసిపారేయండి! ఎవరైనా చావాలి. లేదా తుఫాన్లు రావాలి, ఈ రెండు రకాలకే మా లెక్కలో అర్జన్సీ. మరేరకం టెలిగ్రాం అయినా చిరాకు పుడితే చింపిపారేస్తారు మావాళ్ళు. ఇవ్వండి టెలిగ్రాం, గానీ ఎందుకైనా మంచిది, ఒక ఉత్తరంకూడా రాయండి "టెలిగ్రాం ఫాలోస్ 'అని...రెండింట్లో ఏదైనా అందుతుందేమో!...." హితవు చెప్పాడు సుబ్బారాయుడు.

"టెలిఫోన్స్‌లో కాంటాక్ట్ చెయ్యొచ్చునా?"

"అబ్బె వాళ్ళుకూడా సింపతీ స్ట్రైక్ చేస్తున్నారుగదా?"

"ఎలాగండీ...చాలా అర్జంటు" కంగారు నంతటినీ వ్యక్తపరిచాడు శ్యామలరావు.

'అయ్యా! మరీ అంత అర్జెంటయితే, డూ వన్ థింగ్! ఆ రైల్వేవాళ్ళ స్ట్రైకులూ గట్రా అనకముందు బండెక్కి వెళ్ళిపోండి. అంతకంటే బెస్ట్ థింగ్ లేదు." చెప్పేసి సుబ్బారాయుడుగారు లోపలికి పోయారు.

తలవంచుకుని వెనక్కి వచ్చాడు శ్యామలరావు.

సరోజిని తొందరపడింది. మోహన్ ఆదరిస్తాడని నమ్మకం లేదు తనకి. భగవంతుడే అనుకూలించాలి. తోవ చూపాలి.

నెమ్మదిగా ఇల్లుచేరాడు శ్యామలరావు.

(సశేషం)

# వస్తుగుణ విశేషములు

సుగుణ

## కరక్కాయ

కరక్కాయలో ఆరు రుచుల్లోని ఉప్పు తప్ప మిగతా రుచులన్నీవున్నవి త్రిదోషహరమైనవి.

కరక్కాయ ఎరుపుగా, గుండ్రముగా, పెద్దదిగానుండి, నీటిలోవేసిన మునగనిది, శ్రేష్ఠమైనది.

ప్రతి ఉదయము బెల్లము, కరక చూర్ణము సేవించుచుండిన ఎటువంటి మూలశంక వ్యాధియైనను కుదురును.

ఉదయము, సాయంత్రము ఒక్కొక్క కరక్కాయ చొప్పున తినుచుండిన రెండు నెలల కెటువంటి యుదరరోగమైనను పోవును కరకచూర్ణము తేనెతో సేవించిన వాంతులు కట్టును. గోరు వెచ్చని నీటిలో కరకచూర్ణము కలిపి యిచ్చిన ఎక్కిళ్లు కట్టును. గర్భిణీ స్త్రీలు మాత్రము కరక్కాయ వాడగూడదు కరక కషాయములో తేనె కలిపి త్రాగిన కంఠరోగము లన్నితగ్గును కరక్కాయ కంఠస్వరమును బాగుచేయును.

బెల్లము, కరక్కాయ సమభాగములగ సేవించిన ఉబ్బురోగములు తగ్గును

కరక్కాయ, పిందెలుకూడా విరేచనకారి. జీర్ణముచేయును కరక్కాయ కంటికి చాలా హితమైనవి. ఆవునేతిలో వుడికించి కంటిపైనవేసి కట్టినను, లోపలికి పుచ్చుకొన్నను, సమస్త నేత్ర వ్యాధులు తగ్గును. కరక్కాయలో బుద్ధిని వికసింపజేయు గుణమున్నది. కుష్ఠురోగులకు మంచిది క్రిములను నశింపజేయును

కరక్కాయ, పిప్పళ్ళు శొంఠి, మిరియాలు సమభాగములుగా తీసుకొని పొడి చేసి ఒక టేబుల్ స్పూన్ పొడి అర లిటర్ నీళ్ళలో వేసి పావులిటర్ నీరయే వరకు కాచి వడగట్టవలెను. కాచేటప్పుడే తగినంత తాటిబెల్లం చేర్చవలెను ఈ కషాయం రోజుకు మూడు పర్యాయములు పుచ్చుకొన్నచో జ్వరం తగ్గును జ్వరం వచ్చేసూచన కన్పించగానే ఈ కషాయం పుచ్చుకొన్న రాకుండా కాపాడును జలుబుకుకూడా మంచిదీ కషాయం.

కరక్కాయ పెచ్చునోటిలో వుంచుకొని పూట మింగుచున్న దగ్గు, కొండనాలుక, కంఠం వాపు, పొడిదగ్గు తగ్గును. దీని చూర్ణముతో పండ్లుతోముకున్న పండ్లను గట్టిపరచును. కరక్కాయ ఇలా అనేక విధముల ప్రయోజనకారి

# గీత



## అంగర వెంకట శివప్రసాదరావు

తను పేపరు చూస్తున్నాడు. తన కళ్లు వార్తలు చదువుతున్నాయి. కాని.... తన మనసు తన ఆధీనంలో లేదు।

మరెక్కడుంది?

"ఇండ్ల ప్లానులు అమ్మబడును."

ఇళ్ళు.... రెండు రకాలు.... సొంతిళ్లు అద్దిళ్ళు.... తనకి సొంతిళ్ళు లేదు. అద్దిళ్లు మాత్రమేవుంది.

అద్దె....ఏభై .... కాదు .... అది నా వయస్సు....ఎవడు బతికేడు మూడేభైలు ఇంటద్దె మూడేభైలు మరి తన జీతం? మూడొందలు....ముష్టి మూడొందలు.... ఇంటద్దె మాత్రం నూట ఏభై ....

ఇంటి యజమాని....రాతి గొడవ.... రెండు నెల్ల అద్దె....నెలాఖరు....25వ తారీఖు ..వస్తొస్తే మూడునెల్ల అద్దె బాకీ.... పాపం పెరిగినట్టు....

అయిదు రోజుల్లో వస్తొస్తుంది.... పట్టుకు ఆపినా రాకమానదు. అయిదు.... తన సర్వీసు యింకా అయిదు సంవత్సరాలే వుంది.అయిదుగురు పిల్లలు పంచరత్నాలు.

తను చిన్నతనంలో కవిత్వంరాసేవాడు తనస్నేహితుల పెళ్లిళ్ళకి 'పంచరత్నాలు" రాసి బహూకరించేవాడు.

"పెళ్ళి" పెళ్లి చెయ్యాలి తన మూడో కూతురు 'గీత'' పెళ్లి చెయ్యాలి. దాని గీత బాగులేదు. తన గీత బాగుంటే ఏడ్చిందనా? తండ్రికి కూతురేగా కాని అపరంజి బొమ్మ ....అందాల రెమ్మ .... మళ్ళీ కవిత్వం ఉబుకుతోంది....ఏయ్! మనసూ! గొడవపెట్టకు... బీకామ్....

ఔను ... బీ.కామ్....తనకొడుకు బీ. కామ్ గ్రాడ్యుయేట్ ....బ్యాంకులో ఉద్యోగం,.ఉద్యోగం వచ్చిందనే యిలుమార్చాడు మునుపైతే ముచ్చటగా ఒకటివున్నరగది, మూపైయూపాయలు.

తన కష్టాలకి ఐదిలీ లేకపోయినా తన కొడుక్కి ఐదిలీ, అదీ ప్రమోషన్‌మీద ఆ మాట వినేసరికి తనకి మూడు రోజులు నిద్రపట్టలేదు. కొడుకుని వొదిలి వుండలేనన్న బెంగతోకాదు భయంతో. హైద్రాబాద్ బదిలీ అక్కడినుంచివాడు పైసా పంపించలేడు. ఇక్కడ సంసార చక్రం కాసహూడ ముందుకు నడవదు.

అశోకా మూవీస్‌వారి 'సంసారచక్రం" నేడే విడుదల. "నీలగిరి కాఫీనే వాడండి"

'ఇదిగో కాఫీ తీసుకునా....''

పొగలు సెగలుకక్కే కాఫీ వచ్చింది. నాలిక చురుమంది మరో 'సిప్' మొహం వెగటుగా మారిపోయింది.

"హైద్రాబాద్‌లో పంచదారరేషన్"

"పంచదార" ... కాఫీలో పంచదార తక్కువైంది. లేకపోతే అసలే వెయ్య లేదేమో.. ఏమో...!

"ఇదిగో కాస్త పంచదార..."

"అఁ... లేదూ..."

ఔను .... 'లేదు' ... చెంచాడు పంచదారలేని బతుకు తనదీ వో బతుకేనా వెధవబతుకు...

వెధవ... తన వెధవ కొడుకు.... కాదు కాదు తన కొడుకు వెధవ డబ్బు పంపలే నంటూ వుత్తరం రాస్తాడా?

"ఉత్తరం" గీతని చూడ్డానికి వచ్చిన

పెళ్లివారు, కాఫీ, టిఫెన్లు భోజనంలా మెక్కి అమ్మాయెలావుందని అడిగితే రాస్తామంటూ కడుపులు తడుముకుంటూ వెళ్ళారు.

"కడుపు" తన పెద్దమ్మాయి కడుపుతో వుంది, పురిటికి తీసుకెళ్ళమంటూ వియ్యంకుడు వుత్తరం రాసాడు.

తన వియ్యంకుడికి రెండు పూట్లా మస్తుగా టిఫెన్ వుండాలి. లేకపోతే భోజనం అరగదు. అంతేకాకుండా ఆకలి కూడా వేస్తుందట.

"ఆకలి" తనకాకలి వేస్తుందిప్పుడు ఒకటి... రెండు... మూడు... తొమ్మిది. ఆఫీసుకి టైమైంది. ఆఫీసుకెళ్ళేముందు టిఫిన్ చేసి వెళ్ళడం తనకి అలవాటు. హైలెవెల్ టిఫిన్ తీసుకురావడం గీతకి అలవాటు

కాని ఆ దినాలలో పెట్టినా పొరపాటు జరిగిందా ... వి గ్రహపాటు తప్పులేక పోతే దానిదా పొరపాటు కల్లోకూడా అది పొరపాటు చెయ్యదే.

'కల' తనకోసారి కలవచ్చింది. అది మామూలు కల కాదు 'ఈస్ట్‌మన్‌కలర్‌లో' తనకి లాటరీలో లక్షరూపాయలు వచ్చినట్టు ఈ వెధవ ఉద్యోగం వదిలేసి చక్కగా బిజినెస్ పెట్టినట్టు ప్లిమత్తో, అంబాసిడరో కారుకొన్నట్లు ఆ కార్లో ఈ ఇరుకుసందులో ఈ గుమ్మం ముందు కారాపి లోపలికి వస్తుంటే చుట్టుప్రక్కల వెధవలు తొంగి తొంగి చూస్తుంటే "స్టాప్ లకాడికాదివి. బిజినెస్ చేస్తున్నావ్. మంచి సొంత కారుంది. ఈ దిక్కుమాలిన యిరుకు సందులో మున్సిపాలిటీ మురిక్కాలువ ప్రక్కన వెలిసిపోయిన రంగు సున్నం మేడలో ఇదీ ఉంటున్నావా! డర్టీ డీష్ ఐ హేట్ ఓర్పిట్" అంటూ అర్థం తిరిగింది మనసు.

ఉంటే కలకి అర్థంలేదు. ఉంటే

అది కలెలా అవుతుంది. నిజమవుతుంది.

“కల నిజమాయెగా....కోరిక తీరెగా....

అమ్మా ఆకలేస్తోంది. కాస్త సద్దెన్నం వుంటే పెట్టించండమ్మా వీధిలో ముష్టి వాడి గోల.

మళ్ళీ నా ఆకలి గుర్తొచ్చింది.

“అమ్మాయ్ టిఫిన్ పట్రా పైపై పోతోంది” తన అరుపు వంటింట్లో సీతకి వినిపించేవుంటుంది, ఈపాటికి ఏవుప్మానో కలియబెడుతూ వుంటుంది.

వెళ్ళిన రబ్బరు బంతి తిరిగొచ్చేసింది. ‘లేదు’ ఏమిటిలేదు. ఉప్మాకి నూకలేదు. రొట్టెలకి పిండిలేదు. మరేముంటుంది? ‘లేదన్న’ పదం రెడీగావుంది.

తనది వెధవ బతుకు.

వేగిరం ఆఫీసుకి వెళ్ళకపోతేఆ వెధవ దెబ్బలాడుతాడు.... కాదు. ఏడుస్తాడు. తన పర్వెంత వయసులేని వెధవ తనకి బాసా? పైగా చిన్నంతరం పెద్దంతరం లేకుండా తిడతాడా!

• • •

ఆఫీసు గడియారం ‘ఆకలో’ అంటూ నీరసంగా అరిచింది.

ఆవురావురుమంటూ తను డైనింగ్ హాల్లోకి పరిగెట్టాడు. డైనింగ్ టేబిల్ చూస్తుంటే కడుపునిండిపోతోంది. తన జన్మలో ఇలాంటి టేబిల్ కనీసం అందులో పదోవంతు ముక్క కొనగలడా?

లేదు....కారణం తనది వెధవబతుకు.

ఈ వెధవింకా కారేజితేడేం? ఎవరా వెధవ? అప్పారావెధవ. ఎవరా అప్పారావు? ఆఫీసులో ప్యూను.

అదుగో వచ్చాడు వెధవ. తప్పు తప్పు అన్నపూర్ణేశ్వరుడు సాక్షాత్తు అన్నం తీసుకొస్తున్నాడు. వాణ్ణి ‘వెధవ’ అని తిడితే పట్టెడు పచ్చడి మెతుకులుకూడా వుండవు.

ఎప్పుడూ పచ్చడి మెతుకులే తింటాడు.

సీత కారేజీ ధగధగా తోమింది.

ఈ మొదటి గిన్నెవచ్చి చావదు, ఆఖరి గిన్నెలో అన్నం గిన్నె నొక్కి మరీ పెట్టింది. తిమ్మని వాసన సాంబారు వాసన. అరవ సాంబారు. సుందరన్ సాంబారన్నం తింటున్నాడు వాసనక్కడ్నించి ఆ వాసన తన కారేజీలోంచి కాంచనకానికి కారణం నీళ్ళవారు వచ్చిపెసర పచ్చడే ప్రత్యక్ష సాక్ష్యం.

పోనీ పైగిన్నెలో ఏముందో!

'ఆశ' మనిషిని బతికిస్తుంది.

పైగిన్నె ఖాళీ ఏదో కాయితంవుంది, కొంపతీసి తన పెళ్లాం ప్రేమలేఖ రాయలేదుకదా!

"కారేజీలో ప్రేమలేఖ' చక్కటి పాంఘిక నవల.

ఉత్తరం:—

కందిపప్పు అయిపోయింది. కూర కొంటాన్కి డబ్బులులేవు.

సీతమ్మ.

ఇంటికెళ్లేటప్పుడు కాపీ పుస్తకం కొనాలి, ఆ చేత్తోటే వో పెద్దబాలశిక్ష.

ఆఖరికి యివాళ తనకి పచ్చడి మెతుకులే గతన్నమాట. వాడుకూడా పచ్చడి మెతుకులే తింటూవుంటాడు.

అదేమిటి! పచ్చడి అన్నం జుర్రేస్తున్నాడు. అది పచ్చడన్నం కాదు గంజి... గంజినీళ్ళు తాగుతున్నాడు. వాడు పచ్చడి మెతుకులకూడ నోచుకోలేదన్నమాట మరి వాడికి అసంతృప్తిలేదా?

చెయ్యెత్తి నాకు దంటున్నాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడు అభయహస్తం చూపిస్తూ గీతోపదేశం చేస్తున్నట్లనిపించింది.

అవును నా గీత బాగోలేదు. లేకపోతే నా అందాల అపరంజి బొమ్మ 'గీత'కి పెళ్ళికాకపోవడమేమిటి? దంచాడు పంచదారకి, ప్లేటుడు టిఫెన్‌కి ఆఖరికి కూరా అన్నంలేకుండా ఈ పచ్చడి మెతుకు లేమిటి?

ఆ పచ్చడి మెతుకులుకూడా లేని వాళ్లెందరో!

పచ్చడీ అన్నం కలుపుతూ అప్పారావు వేపు చూసాడు. వాడి మొహంలో నిర్మలత్వం కొట్టిపడుతోంది.

---

"మేము అద్దెకుంటున్న యిల్లు అన్ని వసతులతోనూ చాలా బాగుంది. అయితే యింటి ఓనర్ మాత్రమే బాడుగని 'ఓవర్'గా అడిగేస్తున్నాడు"

"అలాగా?"

అవును! గతవారంరోజుల్లోనూ పదిసార్లయినా వచ్చి అడిగివుంటాడు వెధవ"

# ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

## ప్రవేశ రుసుములేదు   మీరు తప్పక బహుమతిని పొందగలరు.

| | | | |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |
| | | | |

మొదటి బహుమతి. ఒక స్కూటర్ లేక అంబాసిడర్ [illegible] కటర్ లేక [illegible] సెట్. 2 వ బహుమతి ఒక [illegible] లేక ఆటోమేటిక్ కెమేరా. 3 వ బహుమతి (100) రూ.275/ ధరగల [illegible] జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ సగం ధరలో ప్రతి [illegible] బహుమతి.

పైన ఇచ్చిన 13 (పదమూడు) నుండి 28 (ఇరవై ఎనిమిది) వరకు గల అంకెలను నింపగా, అడ్డముగా [illegible] 82 (ఎనభై రెండు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై గడులను పూరించవలెను [illegible] సంపూర్ణముగా [illegible] ఉపయోగించవలెను.

ఎంట్రీలు పంపు ఆఖరి తేదీ : 29-1-74   ఫలితములు తేది 31-1-74

నమూనా కొరకు [illegible] 78

| | | | |
|---|---|---|---|
| 16 | 19 | 22 | 1 |
| 23 | 20 | 1 | 18 |
| 25 | 28 | 15 | 12 |
| 14 | 13 | 24 | 27 |

పోటీ నిబంధనలు : (1) [illegible] మరియు [illegible] పోటీలో [illegible] (2) [illegible] యొక్క సక్రమము మా ఆఫీషియల్ సీలు [illegible] (3) [illegible] (4) మొదటి బహుమతి (1) ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సక్రమముగా [illegible] దానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి (1) పైన అడ్డముగా [illegible] (6) మూడవ బహుమతులు (100) మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, ఏ సంఖ్యలోనైనా సమానముగా [illegible] దానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు [illegible] చెల్లించవలెను. (8) ఫలితముల కొరకు 45 పైసల స్టాంపులు పంపాలి. (9) [illegible] నిబంధనల కాపీ ఉపయోగార్థం మీ వద్ద ఉంచుకోండి.

B. B. & C. Corporotion (M J M—82)

POST BOX NO. 1635; DELHI-6




ఉదయం పదిగంటలవేళ. ఎండ చురుగ్గా వేడిగా ఉంది. చింత చెట్టు క్రింద జనం గుమిగూడారు. సత్తెవమ్మ తలా గుండెలు బాదు కుంటూ రాగాలుతీసి ఏడుస్తూంది. రమణమూర్తి అంత్య క్రియల కోసం చురుగ్గా ఏర్పాట్లు జరుగు తున్నాయ్.

ఆ సమీపంలో ఉన్న నూతి చపటా మీద నూతి గట్టుకి ఆనుకుని నిల్చుని. రమణమూర్తితో శాశ్వతంగా సంబంధం తెంచేసి తన బతుకులో నిప్పులు పోసిన ఆ చింతచెట్టు వైపు, నిర్జీవంగా పడివున్న రమణమూర్తి వైపు, శివాలాడి రాగాలు పెట్టే సత్తెవమ్మ వైపు చైతన్య రహిత మైన శిలా ప్రతిమలా వుండిపోయిన అన్న పూర్ణ చూస్తోంది ఆమె సత్తెవమ్మలా ఏడ వడంలేదు. ఆమె గుండెల్లో దుఃఖం

పేరుకుపోయింది. ఆమె కనుల్లో నీరు చిప్పిల్లటంలేదు.

కాంతి తరిగిన ఆమె కనులలోని దైన్యం, వ్యధ, బాధ, లేదనీ, విరక్తే, చూడలేని జనం, ఆమె వైపు వింతగా, ఆశ్చర్యంగా, ఇంకా అసహ్యంగా చూస్తున్నారు. కనీసం పసుపు కుంకుమల కోసమన్నా ఏడవటం లేదని.

ఒల్లకే నీకేం? నువ్వేం బొట్టు చెరుపుకోవాలా? తాడు తెంపుకోవాలా? అయ్యన్నీ చెయ్యవలసినమ్మ నిబ్బరంగా వల్లకుంటె నువ్వేటి అలా ఏడుస్తావు. మారు పసుపు గోళ్ళం మనకేటి అని సత్తెవమ్మను ఓదారుస్తున్నారు.

“నా వెలాఒల్ల కోనర్రో! నా రవణమూర్తిగోరూ, నన్నొగ్గేసి ఎలా ఎలిపోనారండీ! నన్నొగ్గేడానికి మీ మనుసు ఎలా వప్పిందండీ! రవణమూర్తి గోరూ. సుకపు ముఖుసునేదండీ మీ మనుసుకు సుఖమే లేదండీ మీ బార్య మీ మనసులో ఆగ్గెట్టేసినారండీ. మీరునేకుండ నాను బతికేనండీ. నానూ మీ కాడికే వచ్చేత్తానండి మరీగట్టిగా ఏడవడం మొదలుపెట్టింది సత్తెవమ్మ.

నూతి సిమ్మెంటు చప్టా వేడెక్కింది. గట్టు వేడెక్కింది. అన్నపూర్ణ పాదాలు, వెన్ను చురుకుమన్నాయి. కాని అన్నపూర్ణ పట్టించుకోవటంలేదు. తెల్లని దుప్పటికప్పి, కట్టెపై తాళ్ళతో బిగించి కట్టబడి ఉన్న రవణమూర్తి శరీరం వైపు చూస్తూంది.

విప్రలబ్ధమైన ప్రేమతో, ముడి వేసుకున్న బంధం పట్టుదలలతో పదిలించుకొని, అవివేకంతో ఆవేశంతో, జీవితం నిస్సారంచేసుకొని, చివరకు తాను ప్రేమించిన ప్రేమమూర్తిని, ఆఖరుసారిగా తాకలేని తన దీనత్వం తన మీద తనకే జాలి, కసి, గుండెల్లో తీవ్రమైన ఆవేదన, బాధ, వ్యధ, ఇవే కనుల్లో, ఆమె చూపుల్లో తొణికిసలాడుతున్నాయి. ఆఖరు సారిగా వారంరోజుల క్రితం రవణమూర్తిని చూసింది. ఆమె మనసు గతాన్ని చదువుకుంటూంది.

ఆమె రవణమూర్తిని ఎంతగా ప్రేమించింది! ‘అతని కోసమే పుట్టాను. అతని కోసమే బ్రతుకుతున్నాను’ అన్నంతగా ప్రేమించింది. అన్నపూర్ణ వీధిబడిలో మూడవతరగతి చదువుతున్నప్పటి నుంచీ రవణమూర్తి అంటే ఇష్టం ఏర్పరచుకుంది. తనతోటి ఆడపిల్లల్ని వదలి ఆరవతరగతి చదివే రవణమూర్తి అంటే అదో ఇది. ఆ ఇష్టమే వయసు వచ్చేటప్పటికి ప్రేమగా మారింది. ‘నేను రవణమూర్తినే పెళ్ళిచేసుకుంటాను’ అంది అన్నపూర్ణ నాన్నకి. అన్నపూర్ణను పెద్ద స్థితిమంతునికివ్వాలని ఆలోచిస్తున్న ఆమె తండ్రి తెల్లబోయాడు. ‘ఆస్తిలేదు అంతగా చదువులేదు. నా అన్నవారులేరు- అలాంటి రవణమూర్తినా నా కూతురుకోరుకుంటుంది’ అని బాధ పడ్డాడు. తర్వాత ఎన్నో విధాల ఆ అభిప్రాయం మార్చు

కోపమని నచ్చజెప్పచూశాడు-కాని అన్నపూర్ణ అతన్నే పెళ్ళిచేసుకుంటాననీ, తొందరగా పెళ్ళి జరిపించమనీ, ఖచ్చితంగా చెప్పేసరికి అతను ఎదురు తిరిగాడు అతనికిచ్చిమాత్రం పెళ్ళి చెయ్యనని శపథం చేశాడు. కాని అప్పటికే పరిస్థితి చెయ్యి దాటిపోయిందనీ, అన్నపూర్ణ గర్భవతి అయిందనీ తెలుసుకున్న అతను గుట్టు చప్పుడు కాకుండా రమణమూర్తికీ, అన్నపూర్ణకీ వివాహం జరిపించేశాడు. కూతురికి రెండెకరాలపొలం తమ ఇంటి ఎదురుగా ఉన్న మిద్దెల్లూ చిన్నిల్లూ స్త్రీధనం. అల్లుడికి కరణీకం [illegible] ఇచ్చాడు.

అన్నపూర్ణ ఇద్దరు పిల్లల తల్లి అయ్యేవరకు వాళ్ళ దాంపత్య జీవితం సుఖంగానే, ఆనందంగానే గడిచిపోయింది.

మూడవసారి అన్నపూర్ణ గర్భవతి అయినప్పుడు ఆమె ఆరోగ్యం దెబ్బతిన్నది. పట్నం ఆస్పత్రిలో పదిరోజులుండవలసి వచ్చిందామె.

* * *

'కాఫీ తెమ్మన్నారేటి రమణమూర్తి గారూ' అంటూ గదిలో అడుగుపెట్టింది తొలిసారిగా, చిన్నకాపు కూతురు పదహారేళ్ళ సత్తెవమ్మ.

ఆమె అలా చనువుగా వచ్చి అడిగేసరికి తడబడ్డాడు రమణమూర్తి. సత్తెవమ్మ ఎరగనిదికాదు. తన పొలంలో కూలిపనికి వస్తూంటుంది. కాని ఆమె ఏమిటో అతని కళ్ళకు కొత్తగా కనిపిస్తూందివాళ.

సత్తెవమ్మ కుంపటిలో బొగ్గులు రాజేసి కాఫీచేస్తూంటే ఆమె ఒంపుసొంపుల్ని ఓరకంట చూశాడు రమణమూర్తి.

కాఫీగ్లాసు అతని చేతికందిస్తూ తన చేతివేళ్ళను అతని చేతివేళ్ళకు తగిలించి చప్పున సిగ్గుపడినట్టు చెయ్యి వెనక్కి తీసుకుంది సత్తెవమ్మ.

రమణమూర్తి నరాలు జివ్వుమన్నాయి. చనువుగా ఆమె చెయ్యిపట్టుకున్నాడు.

చెయ్యి వెనక్కి తియ్యలేదు సత్తెవమ్మ. 'ఎవరన్నాచూస్తారు' అంది [illegible].

ఆరాత్రి అతను అన్నంతిన్న కంచం గిన్నెలూ కడిగేస్తానంటూ వచ్చింది సత్తెవమ్మ. 'నీకెందుకువే శ్రమ' అని రమణమూర్తి అంటున్నా వినిపించుకోలేదు సత్తెవమ్మ. 'మీయత్తా అమిత లేదుగనుక నేను గదిపలోకి వచ్చినాను గాని అమ్మగారుంటే రానిత్తురటండి. ఎలాగున్నారండి అన్నపూర్ణమ్మగోరు. పిల్లలు బాగున్నారాండి.' అని యోగక్షేమాలడుగుతూ గిన్నెలు కడిగేసింది. అప్పటికి [illegible] దాటిపోయింది. అన్నపూర్ణ తండ్రిపోయాడు. అన్నపూర్ణ తల్లి కూతురితో పట్నం వెళ్ళింది. ఆమె కొడుకు పట్నంలో చదువుకుంటున్నాడు. ఇటూ,అటూ, ఈ ఊరికీ పట్నానికీ తిరుగుతున్నాడు రమణమూర్తి. అన్నపూర్ణ ఆరోగ్యంగురించి అతని మనసు కలతగానే వుంది. అతనూ అన్నపూర్ణను ప్రాణాధికంగా ప్రేమించాడు.

గిన్నెలు కడిగిన సత్తెవమ్మ వెళ్ళిపోలేక, తలుపుకాడ నిల్చుంది. తొలి యవ్వనంలో ఉన్న సత్తెవమ్మ వైపు అలా చూడకూడదనుకుంటూనే చూస్తున్నాడు రమణమూర్తి. వత్తుగా, కోరికగా వెళ్ళిపోకుండా అలా నిల్చున్న సత్తెవమ్మ వైఖరి కొంచెం అర్థం అవుతూన్నా బైటపడెయ్యడానికి జంకుతున్నాడు. చివరికి కొన్ని క్షణాల తర్వాత 'మీ అయ్య లేడా ఇంట్లో. అలా నిల్చుండిపోయావు.' అడిగాడు నవ్వుతూ,

'నేడండి రేత్రిరికిరాడు. తలుపు తాళ వెట్టేసినాను. నన్నెవరు మీ ఇంటికి రావడం చూడలేదు. మా అయ్య పొలం కాపుకి పోయిండు' అంది సత్తెవమ్మ.

మరి రమణమూర్తి మగ మనసు ఆగలేదు. కట్టుతప్పిపోయింది. తలుపు మూడియవేసి సత్తెవమ్మను దగ్గరకు తీసుకున్నాడు. ఆమె అభ్యంతరం చెప్పలేదు. అతని చేతుల్లో ఒదిగిపోయింది,

తర్వాత అనుకున్నాడు 'అన్నపూర్ణకు ద్రోహంచేస్తున్నానా?' అని, మళ్ళీ ద్రోహమేమిటి? నేను మగవాణ్ణి. ఒక స్త్రీతో సరిపుచ్చుకోవడం కష్టం అప్పుడు శ్రీరామచంద్రుడెవడున్నాడీలోకంలో, అని నవ్వుకుని. మళ్ళీ సత్తెవమ్మని దగ్గరకు లాక్కున్నాడు. అన్నపూర్ణకన్నా సత్తెవమ్మ దృఢంగా, ఆరోగ్యంగా, అనుభవంతో చాలా బాగుందనిపించింది. సత్తెవమ్మ తనచేతుల్లోంచి జారిపోకుండా చూసుకోవాలనుకున్నాడు. సత్తెవమ్మని మునసబు కంట పడనివ్వకూడదనుకున్నాడు

'అన్నపూర్ణగారికి మన గురించి తెలిస్తేనో!' అంది సత్తెవమ్మ బెదురుగా అతని మొహంలోకి చూస్తూ. 'తెలియనివ్వకుండా జాగ్రత్తపడదాం. కాని నువ్వు మన మునసబుతో మాట్లాడకూడదు. అలా అయితే నిన్ను జీవితంలో వదలను' అన్నాడు రమణమూర్తి.

'ఇంత మనసైనవారితో సంబంధం ఒగ్గేసుకుంటాననండి. మీమీద నాకెన్నాళ్లయో మనసు, అంది సత్తెవమ్మ.

ఆ వల్లెటూళ్ళో, సత్తెవమ్మకీ, రమణమూర్తికీ ఉన్న సంబంధం అన్నపూర్ణకు తెలియడానికి ఎన్నోరోజులు పట్టలేదు.


భరించలేకపోయింది అన్నపూర్ణ 'ఏదోమగవాడు. నీ అనారోగ్య కారణంగా కాలుజారాడు పోనీ, అని తల్లి చెబుతూన్నా సరిపెట్టుకోలేకపోయింది. రమణమూర్తి ప్వర్శంటే ఆమెకు గిట్టడంలేదు. సత్తెవమ్మనితాకిన చెయ్యితననూ తాకుతూంటే సహించలేకపోతూంది. అవును సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్నాడంటె నమ్మలేకపోతూంది. తనను ఆప్యాయంగా పూర్ణా! అని పిలుస్తున్నాడు. ఆరోగ్యం గురించి ప్రశ్నిస్తున్నాడు. మందులు వాడమని హెచ్చరిస్తున్నాడు. ప్రేమగా తల నిమురుతున్నాడు. సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్న అతను అలా ప్రవర్తించగలడా! అనుకుంటుంది. అందరూ అనేమాట అబద్ధం. తనకూ సత్తెవమ్మకూ సంబంధం ఏమీలేదని ఒకని నోటిమీదుగా వింటేచాలు. తనమనస్సుకి తృప్తి, అనుకున్న అన్నపూర్ణ, ఓ రోజు తనను దగ్గరకు తీసుకోబోతున్న రమణమూర్తి చేతులను వెనక్కుతోసేస్తూ అడిగింది "సత్తెవమ్మకీ మీకూ ఏదో సంబంధం ఉందట. అమెను మీరు ... ఆమెను ... మీరు'...అన్న అన్నపూర్ణ వణికే పెదవులపై కన్నీళ్లుజారాయి

రమణమూర్తి మనస్సు ద్రవించింది తనను ఆరాధించే దేవతతో అబద్ధం ఆడకూడదనుకున్నాడు. 'నన్ను. నా బలహీనత ను క్షమించు పూర్ణా! నిజమే, అని ముఖం చాటువేసుకున్నాడు.

నిజమా! నిజమా! ఏమిటన్నారు సత్తెవమ్మతో మీరు సంబంధం పెట్టుకున్నది నిజమా! అంటూ అతన్ని పట్టుకు కుదిపేసి ఏడ్చింది. నిందించింది, నిష్ఠూరాలాడింది. నిస్సహాయంగా సత్తెవమ్మని శపించింది తర్వాత సత్తెవమ్మతో సంబంధం ఒదులుకోమని బ్రతిమిలాడింది. కాని రమణమూర్తి సత్తెవమ్మని వదలలేకపోయాడు. సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్న రమణమూర్తిని, అతని బలహీనతనీ క్షమించలేని అన్నపూర్ణ అతనితో దాంపత్యజీవితం అంగీకరించలేదు. ఇద్దరిమధ్యా పొరపొచ్చాలొచ్చాయి. ఇద్దర్కి ఎప్పుడూ ఓ దారికితేలేకపోయారు సత్తెవమ్మతో సంబంధం ఒదులుకోడు రమణమూర్తి. అతనితో సంసారంచెయ్యడానికి అంగీకరించదు అన్నపూర్ణ.

కొన్ని రోజులు దొర్లాయి.

ఆ సంవత్సరం, ఇదేరోజుల్లో, ఇలానే చింతచెట్టు తెగ కాసింది. ఆ నాడు కూడా సరిగ్గా ఇదేటైముకో సత్తెవమ్మ చింతచెట్టుకాయలు దులిపిస్తూంది. అన్నపూర్ణకు




ళ్ళు మురిగిపోయిఉంది. ఆ చెట్టు తనది. తనకు తండ్రి వ్రాసిఇచ్చిన జాగాలో ఉన్నది. ఇదెవరు కాయలు దులిపించ డానికి. దీనికెవరిచ్చారు ఈ హక్కు అనే రోషంతో. చెట్టు క్రిందికెళ్ళి పిల్చుని. 'ఎవర్రా కాయలు దులపమన్నది?' అడిగింది చెట్టుకొమ్మపై కూర్చున్న వ్యక్తి వైపు చూస్తూ.

'సత్తెవమ్మ గోరండి.' అతని జవాబు.

'ఈ చెట్టుకాయలు దులిపించడానికి సత్తెవమ్మ ఎవత్తిరా? దాని బాబు నాటాడా చెట్టు? దిగుముందు, దానిపనీ నీపనీ చెప్తాను. డబ్బుకి వళ్ళుఅమ్ముకునే ముండ అదిచెబితే నువ్వు దులుతావా?' అంది అన్నపూర్ణ కోపంగా. ఆ చెట్టుకిందే తనకు కొంచందూరంలో నిలుచున్న సత్తెవమ్మ వినాలనే.

'అన్నపూర్ణమ్మగోరు.మాటలు తిన్నగా రానియ్యండి. రమణమూర్తిగోరితో చెప్పి నానంటె వళ్ళు ముప్పయిపోద్ది,' అంది సత్తెవమ్మ. అప్పటికి సత్తెవమ్మకి బాగా విప్పురం వచ్చేసింది. రమణమూర్తి భార్యను ఏలుకోవడం లేదనీ, అడపా దడపా ఆమెపై చెయ్యి చేసుకుంటున్నాడనీ తననెంతో ప్రేమగా చూసుకుంటున్నాడనీ తెలుసుకుంది.

ఈ మాటలు అన్నపూర్ణ హృదయంలో శూలాల్లా గుచ్చుకున్నాయి. తన భర్తను దోచుకుంటూన్న సత్తెవమ్మ తననెంత చులకనచేసి మాట్లాడుతూంది! అవి సహించలేని అన్నపూర్ణ, రాలిన కాయలన్నీ గోనెకెత్తేసి, కాయలు దులిపినవాణ్ణీ, సత్తెవమ్మనీ నోటికి వచ్చినట్టు కసిగా తిట్టింది.

సత్తెవమ్మ పడి ఊరుకోలేదు. 'నువ్వు

నువ్వు అంటూ అన్నపూర్ణను చేతుల్తో తోసేస్తూ జవాబుగా తిడుతూంది.

చింత చెట్టుక్రింద జనంపోగయి, సవతుల కయ్యం చూసి ఆనందిస్తున్నారు.

అంతలో రమణమూర్తి వచ్చాడక్కడికి. సత్తెవమ్మ మాటలూ, తిట్లూ, అతనికి సహజమే అనిపించాయి. కాని అన్నపూర్ణ నడి వీధిలో నిలుచుకుని వింటూండగా అలా రెచ్చిపోయి సత్తెవమ్మతో కలియబడి పోట్లాడటం అతనికి నచ్చలేదు. అసహ్యమనిపించింది.

'ఇంట్లోకి నడువు నువ్వు ముందు.' అంటూ అన్నపూర్ణ జబ్బ పట్టుకు ముందుకి తోశాడు రమణమూర్తి.

ఆవేశంలో ఉన్న ఆమెలోని వివేకం పూర్తిగా నశించింది. అలా ఎక్కువా, తక్కువా, అని లేకుండా తిడుతూన్న సత్తెవమ్మని ఏమీ అనలేదతను. పైగా విషయం తెలుసుకుండా తననే మందలిస్తున్నాడు అని రమణమూర్తిని తిట్టింది కసిగా. 'నువ్వు పిజాయి. లేనివాడివి. సిగ్గూ ఎగ్గూ తెలియని వాడివి. జాతి తక్కువ వెధవవి.' అంతే: అన్నపూర్ణ చెంపలు కందిపోయాయ్. ఆమె జుట్టు ముడి పట్టుకు ఇంటివైపు నడిచాడు రమణమూర్తి.


అతని చేతులు కరిచి, అవమానం భరించలేని అన్నపూర్ణ నూతివేపు పరుగులు తీసింది.

జనం వినోదం చూస్తున్నారు.

చచ్చిపోతాను అని నూతి చపటా ఎక్కింది అన్నపూర్ణ. ఆమెతల్లి కలుగజేసుకుంది. అన్నపూర్ణ చెయ్యిపట్టుకుని 'రా మన ఇంటికి పోదాం. వాడిదగ్గరకు నువ్వు వెళ్ళనవసరంలేదు. నిన్ను నేను పోషిస్తాను' అంటూ పెనుగులాడుతూన్న అన్నపూర్ణను తన ఇంటికి తీసుకుపోయింది. అంతే ఆ నాటినుంచి ఈనాటివరకూ అన్నపూర్ణ రమణమూర్తి గడపలో కాలుపెట్టలేదు.

'పిల్లలున్నారు పట్టుదల సడలించుకో.' అని రమణమూర్తి కొన్నిరోజులు రాయబారాలు నడిపాడు. కాని అన్నపూర్ణ అతని ఇంటికి వెళ్ళటానికి అంగీకరించలేదు. మూడవసారి ఆడపిల్ల పుట్టి వెంటనే మరణించింది అన్నపూర్ణకి. ఆ రోజు రమణమూర్తి పొలంలోకి వెళ్ళలేదు. అన్నం తినలేదు. మూగగా రోదించాడు. సత్తెవమ్మ సంబంధంతో ఏర్పడిన మానసిక ఆందోళన అన్నపూర్ణ ఇల్లు వదిలి వెళ్ళిపోవడంతో వేదనగా మారింది. పిల్లలుకూడా తల్లివెనుకే వెళ్ళిపోవడంతో.

వారిద్దరిదీ చిత్రమైన అనుబంధం. ఉదయంలేచాక ఆమెను చూడాలని ఆమె కోసం వెతుకుతాయి అతని కళ్ళు. అతన్ని చూడాలనే బయటకు వస్తుంది అన్నపూర్ణ. క్షణమో రెండుక్షణాలో చూపులు కలుసుకుంటాయి. విసురుగా లోపలికి వెళ్ళిపోతుంది అన్నపూర్ణ. వీధిలోకి వెళ్ళిపోతాడు రమణమూర్తి.




కొడుకులకి ఎలిమెంటరీ స్కూలు చదువు పూర్తి అవగానే హైస్కూల్లో చేర్పించాడు రమణమూర్తి. అన్నపూర్ణ దగ్గర డబ్బులున్నా అడపాదడపా పుస్తకాలూ, బట్టలూ కావాలంటే తండ్రినే అడిగేవాళ్ళు పిల్లలు. 'కాదు, లేదు.' అనేవాడు కాదు రమణమూర్తి. వారి బాధ్యత పైన వేసుకున్నాడు.

"ఆ ముండకి సత్తెవమ్మకి ఐదు తులాల గొలుసు చేయించాడట. నీ మొగుడు ఉద్యోగం ఎవరిప్పించారో, ఇల్లెవరిదో వాడికి తెలియకుండా ఉంది. కళ్ళకు పొరలు కమ్మాయి వాడికి. ఇల్లు ఖాళీ చేసి పొమ్మంటాను." అని తల్లి రమణమూర్తిని ఇల్లు ఖాళీ చేయించడానికి ప్రయత్నిస్తే, ఏడ్చింది అన్నపూర్ణ 'అతన్ని చూడనిదే నేను బ్రతకలేనమ్మా! ఉండనీ' అంది. జాలిపడింది ఆమె తల్లి.

పిల్లల్ని కాలేజీలో చేర్పించడానికి డబ్బులేక దిగాలు పడిన రమణమూర్తికి సత్తెవమ్మ ఆదుకుంది. ముందు తన ఇంటి మీద ఋణం ఇప్పించింది. తర్వాత తనకు తండ్రి మిగిల్చి పోయిన గరువులమ్మి డబ్బు ఇచ్చింది. లంచం పెట్టి కొడుకు లిద్దరికీ ఉద్యోగాలు వేయించాడు రమణమూర్తి.

అన్నపూర్ణ ధైర్యం నశించింది. కొడుకుల పట్ల ఉన్న వల్లమాలిన ప్రేమ, తాను మనసారా ప్రేమించి తాళి కట్టించుకొని, అతనికో స్థానం గౌరవం కల్పించిన తనను ఎంత మోసం చేశాడు! తాను అసహ్యించుకొని ద్వేషించే సత్తెవమ్మతో సంబంధం ఏర్పరుచుకుని, ఇరవై సంవత్సరాలు తన బ్రతుకు శూన్యం చేశాడు.

తనకోసం సత్తెవమ్మని వదలలేక పోయాడు. తను అతన్ని ఎందుకా ఇంట్లోంచి ఆ ఊరి నుంచి తరమలేకపోయింది? అతన్ని ఆ ఊరినుంచి తరిమెయ్యాలనుకుంటె తనతో సహకరించే పెద్దలు చాలామంది ఉన్నారు. తన మనసేమిటో తనకు తెలియదు. సత్తెవమ్మ చచ్చిపోవాలని కోరుకుంటుంది కాని రమణమూర్తిని కాదు. రమణమూర్తిని ఆమె ఇంకా ప్రేమిస్తూందా? ప్రేమిస్తే అతని దగ్గరకెందుకు వెళ్ళలేక పోతూంది? సత్తెవమ్మతో సంబంధం పెట్టుకున్నాడనే అసూయతోనా?

ఆమె అందమైన చీరలుకడితే, తలలో పూలు ముడిచుకుంటె ఆమెవైపు ఆశగా కోరికగా చూస్తాడు రమణమూర్తి. ఆచూపు కోసం ఆమె అందంగా అలంకరించుకుంటుంది. రమణమూర్తి అలా తనవైపు చూస్తున్నప్పుడు-కవ్వింపుగా, సవాలుగా, కసిగా, ఇంకెలా ఎలానో చూసి నవ్వుకుంటుంది.

ఆతను తిట్టుకుంటాడు. వెధవ షోకు సానిముండ అంట్లముండ అని. అలా అలంకరించుకుంటున్న ఆమెను అందరూ అనుమానించేవారు. ఆమె వారానికో సారి పొరుగూరు వెళ్ళి సినిమా చూసి ఆ రాత్రి ఆ ఊళ్లో పరిచయస్థుల ఇంట్లో పడుకుని తెల్లవారి వచ్చేది. రాత్రి అన్నపూర్ణమ్మగారు వెళ్ళిపోయారు అని జనం నీలాటి రేవుల్లో, రచ్చబండ దగ్గర గుస గుస లాడేవారు. వెలికెయ్యాలి దాన్ని, చంపెయ్యాలి అనుకునేవాడు ఆ క్షణాల్లో రమణమూర్తి.

చదివి ఉద్యోగస్తులైన కొడుకులిద్దరూ తల్లిదగ్గరకువచ్చి, తండ్రితో మాట్లాడేవారు కాదు. విరక్తిగా నవ్వుకునేవాడు రమణమూర్తి. వాళ్ళకు తండ్రిపై తమకు చదువు చెప్పించి ఉద్యోగాలు వేయించాడన్న విశ్వాసంకన్నా తల్లికి అన్యాయం చేశాడనే ద్వేషమే ఎక్కువ.

'పాపం అతనికి మాత్రం ఎవరున్నారు? మీకు చదువు చెప్పించి మిమ్మల్ని ఇంతవి వాళ్ళని చేశాడుగదా' అని ఎవరన్నాఅంటే, ఎవరికోసం చేస్తాడు? అతని విధి చేశాడు, అనేవారు నిర్లక్ష్యంగా.

అన్నపూర్ణ రమణమూర్తిని చూసి వారం రోజులైంది. ఆ వేళ సాయంత్రం ఐదు గంటల వేళ సిగ చుట్టుకొని ఒక వైపు ముద్దబంతి పువ్వు ముడుచుకొని, చిలకాకు పచ్చరంగు చీరా అదేరంగు జాకెట్టూ వేసుకొని, మూతిపన్నం కూజాబిందె చంకన పెట్టుకొని కాలవానే చెరువుకి నీళ్ళకోసం బయలుదేరింది. నీళ్ళకోసం కాదు. పొరుగూరునుంచి కాలినడకన ఆ తోవమీదుగానే రాబోయే రమణమూర్తి కోసం.

ఇటునుంచి వెళ్తున్నది తానొక్కతే. అటునుంచి వస్తున్నది అతనొక్కడే. చాలా కాలంనుంచి ఇలా ఇద్దరూ ఎవరూ మధ్య లేకుండా తారసపడలేదు. అలసిన అతని మొహంలోకి కనులలోకి చూసి అడిగింది అన్నపూర్ణ.

ఆమెవైపు, ఆమెకట్టిన చీరవైపు, సిగ

వైపు, సిగలోని పూవువైపు. కసికదిలే కళ్ళతో చూశాడు రమణమూర్తి. 'సాని ముండ. చావరాదూ' అంటూ ముందుకి నడిచాడు.

కిలకిలా, సవాలుగా, కవ్వింపుగా నవ్వింది అన్నపూర్ణ.

'పూర్ణా!' అని వెనుతిరిగి నిల్చున్నాడు రమణమూర్తి. ఆమె అందమైన పలువరుస, గులాబి పెదవులూ, ఆ నవ్వులోని కవ్వింపు అతన్ని రెచ్చ గొట్టింది. చంపేస్తాను అంటూ చెయ్యెత్తాడు.

'అలా చెయ్యండి. అదే తెరిపి. నన్ను చంపిన మిమ్మల్ని ఉంచరు. ఈ నరకం లాటి బ్రతుకులు ఈడ్చేకన్నా చావడం నయం ఇద్దరం." అన్న అన్నపూర్ణ గొంతు వణికింది.

ఛీ. ఛీ. అని ఉమ్మి విసురుగా వెళ్ళిపోయాడు రమణమూర్తి. షుమారు ఇరవై సంవత్సరాల తర్వాత, చింతచెట్టు క్రింద తగువచ్చి వెళ్ళిపోయిన తర్వాత. అన్నపూర్ణ తనతో మాట్లాడింది ఈ రోజే. నరకంలాటి బ్రతుకులా! తనదే నరకం లాటి బ్రతుకనుకుంటున్నాడు. తానెంత కట్టుదిట్టం చేసినా సత్తెవమ్మ మునసబుతో మాట్లాడుతూనే ఉంది. అన్నపూర్ణ అవసరం తీర్చుకోవటానికి పొరుగూరు పోతూంది. ఎంతో మమతతో ప్రేమతో చేరదీసి పెద్ద వాళ్ళని చేసిన కొడుకులు తనతో మాట్లా

డదు. తన బ్రతుకు నిర్వీకం కాని పూర్ణకేం? డబ్బుగల తల్లి పోషిస్తూంది. కొడుకులు అభిమానిస్తున్నారు. ఆమె బ్రతుకెందుకు నరకమైంది అనుకున్నాడు రమణమూర్తి.

చెరువుగట్టున బిందెపెట్టి ఎందుకో గుండె బరువు దించుకోవటాని కన్నట్లు ఏడ్చింది అన్నపూర్ణమ్మ. బొగ్గుల కోసం గంధపు చెట్టు కొట్టారట. అలా సత్తెవమ్మ కోసం తన బ్రతుకు నాశనం చేశాడు. మునసబుతో తిరిగే సత్తెవమ్మ అతనికి ఇష్టం. ఛీ. ఛీ. ఎంగిలికూడు తినే వాడికి పవిత్రాన్నం ఏం సహిస్తుంది? పట్టుదలతో బ్రతుకులు బండలు చేసుకున్నా రంటా రందరూ అతనిదా, నాదా పట్టుదల? అనే ప్రశ్నకు అన్నపూర్ణకు జవాబు దొరకలేదు.

ఇద్దరిదీ మూర్ఖమైన పట్టుదలే అని పిస్తూంది. మునసబు మంచివాడు కాదు. ఎందరితోనో తిరుగుతూ ఉంటాడు. అతని భార్య అతన్ని వదిలి పుట్టింటికిపోయిందా? అయితే తనదేనా తప్పు. కాదు రమణమూర్తిదే? మనస్సు ఎదురుతిరుగుతూంది.

ఇలా తెగని ఆలోచనల్లో, గతం పున రావలోకనం చేసుకోవడంలో పొద్దు గుంకి పోయింది. గబగబా బిందె చంకెన పెట్టుకుని ఇంటి ముఖం పట్టింది. మర్నాడు రెండవనాడు, మూడవరోజు కూడా రమణమూర్తి అన్నపూర్ణకు కనిపించలేదు.

'కరణంగోరికి జ్వరమంట. తెగడం లేదంట' పనిమనిషి చెబుతూంది తల్లితో. తానెరుగున్నంతలో రమణమూర్తికెప్పుడూ లేవలేనంత జ్వరంరాలేదు. మనస్సు కలవ రపడినా బైటికి నిబ్బరంగానే ఉంది అన్నపూర్ణ.

రమణమూర్తి ఇంటికి వైద్యులూ, పరిచయస్థులూ, రాత్రీ, పగలూ తిరుగు తున్నారు. అన్నపూర్ణకు అన్నం సహించలేదు నిద్రపట్టడంలేదు. అందరిలా తానూ ఒక్కసారి వెళ్లి చూసెయ్యాలని మనస్సు ఉరకలా వేసింది.

జనం రమణమూర్తికి సేవచేసే సత్తె వమ్మని పొగుడుతున్నారు. అన్నపూర్ణను నిందిస్తున్నారు.

ఇవాళ ఉదయం సత్తెవమ్మ 'రమణ మూర్తిగోరు ఎల్లిపోనారండి!' అని గట్టిగా ఏడ్చింది.

అదరిపాటుగా అన్నపూర్ణ ఇవతలి కొచ్చింది. రమణి శరీరాన్ని చింతచెట్టు క్రింద గడ్డిపరిచి పడుకోబెట్టారు. అలా అతనివైపే చూస్తూ నూతి చపటా మీద నిల్చుంది అన్నపూర్ణ. జనం మూగారు అతని చుట్టూ.

ఇదీ గత కథ.

సూదర్రా ఎలా చూస్తోందో, దానికి ఇదాంవేటి? అంటున్నారు జనం అన్న పూర్ణవైపుచూసి. అన్నపూర్ణకు అంత రాంతరాల్లో అతనిపై ప్రేమ కలిగిఉండడనీ, అతను కావాలనే కోరికా, అతన్ని చూడా లనే తపనా ఉన్నాయని ఎవరికీ తెలియదు. అంతేకాదు పొరుగూరినుంచి వచ్చే రమణ మూర్తికోసం ఎదురుచూసేది అన్నపూర్ణే

కాని సత్తెవమ్మకాదనీ ఎవరికీ తెలియదు. శిలా గుండెలూ బాదుకుని ఏడ్చే సత్తెవమ్మ దుఃఖంకన్నా, అన్నపూర్ణ దుఃఖం వెయ్యింతలు ఎక్కువనీ ఎవరూ తెలుసుకోలేదు.

రమణమూర్తికట్టెను నలుగురు భుజాల మీద పెట్టుకున్నారు. నిర్జీవ శిలాప్రతిమలా నిల్చున్న అన్నపూర్ణ గుండెల్లో దావానలం రగిలింది.

'నేను బతకలేను రమణమూర్తిగారూ!' అని దొర్లి దొర్లి ఏడుస్తోంది సత్తెవమ్మ. 'నెగు నెగు, ఏటా ఏడుపు? నేను నీకు నేనేటి' అన్నాడు మునసబు, సత్తెవమ్మ చెయ్యి పట్టుకుంటూ.

రమణమూర్తి పాడె చెరువు గట్టువైపు వెళ్తోంది. అదే చూస్తోంది అన్నపూర్ణ.

అతని పాడె కనుమరుగయ్యింది.

అన్నపూర్ణ శరీరం నూతిలో పల్టీలు కొట్టి తేలిపోయింది.

*

---

## పద్మవ్యూహం!

"ఏమిటి సార్! కారు షెడ్‌లో పెట్టేసి బస్సులో వస్తున్నారు!"

"పెట్రోలు గొడవండీ బాబూ!"

"ఇదిగో నిన్నే! ఏమిటి, రెండో కూర వండటానికి కూడా బద్ధకమేనా?"

"సర్లెండి! కూరల ధరలు మీకు తెలవనట్లుంది, రెండు కూరలు వండితే ఇరవయ్యో తేదీనుంచి పస్తులు పడుకోవలసిందే!"

"ఏం రా బాబూ కాలేజి లేదూ?"

"స్ట్రైక్ చేస్తున్నాం. ప్రిన్సిపాల్ పది గంటల తర్వాత గేట్లు మూసి స్ట్రైక్ చేస్తున్నాడని!"

"ఏమండీ పబ్లిషరు గారూ! పత్రిక ఇంత ఆలస్యంగా పంపితే ఎలాగండీ!"

"ఏం చెయ్యమంటారు చెప్పండీ, న్యూస్ ప్రింట్ సంక్షోభం పత్రిక గొంతు పిసికేస్తోంది"

"ఇన్ని గొడవల మధ్య ఈ కష్టాల్లో బ్రతికేకంటే ఓ గుక్కెడు విషం తాగరాదూ?"

"అయ్యో, అదీ ప్రయత్నం చేశానండి! విషం కూడా స్వచ్ఛమైనది దొరకడంలేదు. అంతా కల్తీ. నాలుగు సార్లు విషం పుచ్చుకుంటే అది పని చెయ్యలేదు!"

అయ్యది సంగతి!

# నేననుకోలేదు!

—దాట్ల నారాయణ మూర్తి —జూ

ఇలా బొతుందని
ఇలా అర్ధాంతరంగా మానవుని
జీవితం ఆగిపోతుందని
చైతన్య రహితమై, వివేక శూన్యమై
పోతుందని
నేననుకోలేదు!
కత్తుల పొదలాంటి మనిషి ఎదలో
సౌభ్రాత్వపు పుష్పాలు పూస్తాయని.
కరడు కట్టిన మానవుని గుండె
ఏ నాటికైనా కరగి కన్నీరుగ
మారుతుందని
జీర్ణించుకు పోయిన అసూయ-ద్వేషాలు
అంతమయి, వినూత్నమైన మూర్తిత్వం
ఏర్పడుతుందని
వివేకం మానవుని హృదయాబ్జపు
రేకులపై వెల్లి విరుస్తుందనుకున్నాను
కాని....
చీకటిలో కూర్చుని, చీకటి బ్రతుకు
బ్రతుకుతాడని
నిజ గుడికి దారి చూపించేవాడు
నట్టేట ముస్గుతాడని
తను నడిచే దారిలోనే కంటకాలు
జల్లుకుంటాడని
మంటలు సృష్టించుకుంటాడని
నేననుకోలేదు!
శ్రామిక జన చైతన్యం లేవదీస్తాడని
ఆకలి చావులు, చాకిరీ సేవలు
పూడ్చి వేస్తాడని
మానవత్వంతో మసలుతాడని
అనుకున్నాను
రంగులు మార్చి, ఫిరంగులు పేర్చి
పేదవాడి నెత్తురుని చూస్తాడని
విషమ స్థితికి విజయగీతి
పాడుతాడని...
నేననుకోలేదు!

## విలపించిన విగ్రహం!


**అది 1957 వ సంవత్సరం, మే నెల పదమూడవ తారీఖు.**

ఇటలీదేశంలో "రొకాకోర్వెట్టా" ఒక చిన్న గ్రామం. ఆ గ్రామానికి వెలుపల సుందరమైన ఒక పెద్దతోట. తోట మధ్యన అందమైన చర్చి. చర్చి బయట ఆవరణలో రకరకాల కొయ్య బొమ్మలు. వాటిని దేవతా విగ్రహాలుగా అక్కడి ప్రజలు ఆరాధిస్తుంటారు.

ఆ రోజు ఉదయం పదిగంటలప్పుడు అక్కడ అతి విచిత్రమైన సంఘటన జరిగింది. "జుంజుమా" తల్లిగా పూజలందుకునే ఒక పెద్ద స్త్రీ కొయ్య విగ్రహం అకస్మాత్తుగా ఏడ్వటం ప్రారంభించింది. కళ్లలోనుండి చుక్కలు చుక్కలుగా నీళ్లు కారుతున్నాయి.

దేవాలయానికి వచ్చినవారందరూ అది చూసి హడలిపోయారు. కొందరు పరుగెత్తుకు వెళ్ళి గ్రామపెద్దలకు విన్నవించుకున్నారు. అందరూ కలిసి హడావిడిగా వచ్చారు. అందరికీ ఒకటే ఆశ్చర్యం, కొయ్యవిగ్రహంలో ప్రాణంలేని ఆ కళ్ళల్లో నుండి నీరెలా వస్తుందో అర్థంకాలేదు. కొందరు భయపడిపోయారు. మరికొందరు దేవతకు ఏదో అపచారం జరిగివుంటుందని, ఆగ్రహించి శపిస్తోందని భ్రమించి, పెద్ద పెట్టున పూజలు, పునస్కారాలు ప్రారంభించారు.

ఈ నమ్మలేని వార్త ఇలా అలా పట్టణంలో ప్రాకిపోయింది. దానో 'దైవ మహత్తు' అని పరిశోధకునే [illegible]



గ్రామస్థుల్లోలాగ పట్టణవాసులకు సాధారణంగా వుండదు. ఎవరో 'యింజనీయర్' ఏదో ట్రిక్ చేసి యిలా అందర్నీ ఫూల్స్ చేస్తున్నాడని కొందరు ఆరోపించారు. ఎక్కడో మారుమూల వున్న "రొకోకోర్నెట్టా' గ్రామం అందరి దృష్టిన పడి మంచిపేరు తెచ్చుకోవాలన్న ఆశతో ఎవరో ఏదో సాధనాన్ని విగ్రహం లోపల అమర్చి అలా నీళ్ళు తెప్పిస్తూండవచ్చని మరికొందరు అన్నారు.

ఎవరు ఏమనుకుంటే ఏం?

పదిమంది కలిసి ఆ విచిత్రం ఏమిటో, అందులోని రహస్యం ఏమిటో కనుక్కుందామని బయల్దేరారు. వీళ్ళ కళ్ళముందే ఓ రోజు ఆ విగ్రహం ఏడ్వడం ప్రారంభించింది. చూస్తుండగానే మనిషి ఏడుస్తున్నట్టుగా వారందరూ నోళ్లు వెళ్ళబెట్టి నిలబడిపోయారు. ఆ రోజు అలా ఒకగంట సేపు ధారాపాతంగా అది ఏడుస్తూనే వుండిపోయింది.

ఒకరు కారుతున్న కన్నీటిని ఒక "టెస్ట్ ట్యూబ్"లో పట్టుకెళ్లి పోలీసుల కందించారు. రోమ్ నగరంలోని పోలీస్ పాథలాజికల్ లాబొరేటరీలోని సైంటిస్టులు పోలీసులందించిన ఆ నీటిని రెండుగంటలు పరీక్షచేసి మరో ఆశ్చర్యకరమైన వార్తను బయటపెట్టారు. ఆ నీళ్ళు అచ్చంగా కళ్ళ నీళ్ళేనట! అంటే, సాధారణంగా మనం దుఃఖిస్తే మన కళ్ళల్లో తిరిగే నీళ్లు ఏయే రసాయనాల మిశ్రమంతో కనిపిస్తాయో అచ్చం అదే గుణాలతో వుందది.

ఒక కొయ్యబొమ్మ ఏడ్వటమా? అదీ మనిషి కన్నీళ్ళతో?

ఈ వింత సంఘటన ప్రపంచంలోని మేధావులందర్నీ ఆశ్చర్యపరిచింది "ఇది ఇలా ఎందుకు జరుగుతోంది?" అన్న ప్రశ్నకు తగిన జవాబుకోసం అసలు రహస్యం కోసం అందరూ తహతహలాడారు. ఎన్నెన్నో ప్రయత్నాలు చేశారు కాని ఫలితం లేకపోయింది.

అలా మూడేళ్ళు ఆ విగ్రహం అలా ఏడిపిస్తూనేవుంది. రొకోకోర్నెట్టా ప్రజలందరికీ త్వరలోనే ఏదో ప్రళయం ముంచుకు రాబోతుందని ఒకటే దిగులు ప్రభుత్వానికి విన్నవించుకున్నారు—దేశం మొత్తంగా శాంతి పూజలు జరిపించే ఏర్పాట్లు చేయమని. వాళ్ళవత్తిడికి లొంగి చివరకు ఇటలీ ప్రభుత్వం విగ్రహం రహస్యాన్ని ఆరాతీయడానికి 1960లో ఒక 'చర్చికమీషన్' ని కూడా నియమించింది.

మేకరారి అనే నిపుణుడి నాయకత్వంలో వాళ్ళు ఆ గ్రామానికి వెళ్ళారు. ఆ కొయ్య విగ్రహాన్ని బయటకు తీసి ఎక్స్‌రే తీయించి పరీక్షించారు. లోపల ఏమీలేదు. కొయ్యలో వుండవలసిన మామూలు స్ట్రక్చర్ తప్పితే లోపల ఎలాంటి రహస్యాలు గాని, సాధనాలు గాని కనిపించలేదు.

బయటకు తీసిన కొయ్యబొమ్మను

"డబుల్-లాక్‌డ్" గ్లాస్ కేస్‌లో అమర్చి బయట తాళం వేసారు. గోడకు ఆనించకుండా, ఎటూ ఏవిధమైన సపోర్టు లేకుండా గది మధ్యన ఎత్తుగా నిలబెట్టి, పటిష్టమైన అలారం సిగ్నల్స్ ఏర్పాటు చేశారు. గది వంతటినీ ఫ్లష్‌లైట్లతో పట్టపగలుగా మార్చేశారు. దానికితోడు సిద్ధంగా ఒక సినీ-కెమెరాను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాదు, యిద్దరు పోలీసు ఆఫీసర్లని కాపలాకోసం నిలబెట్టారు. ఎవరైనా ట్రిక్ చేస్తున్నా, కొయ్యబొమ్మతో ఆడుకుంటున్నా వాళ్ళ ప్రయత్నాలు యిక సాగవు. ఈ కట్టుబాట్లు చూసి బెదిరిపోవాలని కమీషన్ మెంబర్ల ఆలోచన.

అది నిజమేనేమో. వరుసగా నాలుగు రోజులు మౌనంగా గడిచిపోయాయి. ఆ కొయ్య బొమ్మ నుండి నీరు ఒక చుక్కయినా రాలేదు. ఆఫీసర్లు పజిలు కాస్త కుదుటపడ్డారు.

అయిదవ రోజు వుదయం. ఇక ఆ జోకర్‌గాడి చేష్టలు మన దగ్గరసాగవు అని అనుకుంటూండగానే, ఆఫీసర్ల ముందే—అకస్మాత్తుగా మళ్ళీ ఆ మాష్లేని కళ్ళల్లో నీళ్ళు తిరగసాగాయి. వెంటనే ఆఫీసర్లు సినీ-కెమెరాను ఆన్ చేశారు. విగ్రహం ఆ రోజు ఏడు గంటల పాటు అలా ఏడుస్తూనే వుంది. కనికట్టేమో అనుకుని తిరస్కరించడానికి వీలు లేక

పోయింది. నీళ్ళు కారటం అబద్ధం కాదని నిరూపించడానికి తగిన ఆధారంగా సినీ కెమెరా ప్రక్కనే వుంది. కమీషన్ మెంబర్లు తలలు పట్టుకొని కూలబడి పోయారు.

ఆ బొమ్మను చేసిన కొయ్యలో ఎక్కడో తడివుంటుందనీ అప్పుడప్పుడూ అది అలా కళ్ళ నీళ్ళ రూపంలో బయట పడుతుందేమో నని కొందరు వాదించినా, పరీక్షలో ఆ కొయ్య 300 సంవత్సరాల నాటిదనీ, బాగా ఎండిపోయినదనీ, తేమకు ఆస్కారమే లేదనీ, బయట పడింది.

అయితే ఏమిటీ మిస్టరీ?

వేకరారి వరిచేతులతో తిరిగి వెళ్ళిపోవటానికి అంగీకరించలేదు. సైంటిఫికల్‌గా తగిన కారణాలు తాము చూపించలేకపోయినా, ఎప్పుడూ ఏడ్వని ఆ కొయ్య విగ్రహం అకస్మాత్తుగా ఏడ్వటం ప్రారంభించిందంటే కారణ మేమై వుంటుంది?

వేకరారి తీవ్రమైన పరిశోధనలు చేశాడు. గ్రామస్తులందర్నీ ప్రశ్నించాడు. రెండునెలలు ఆ గ్రామంలోనే వుంటూ విగ్రహం ఏడ్చినరోజున-అటు గ్రామంలో ఏదైనా వింతగానీ, విడ్డూరం — చావు పుట్టుకలు, ప్రమాదంగానీ జరిగిందేమోనని ఆరా తీశాడు.

చిట్ట చివరకి రహస్యం బయటపడింది.

ఆ గ్రామంలో ఏదైనా మరణం సంభవిస్తే చాలు, అక్కడ దేవాలయంలోని విగ్రహం కళ్ళల్లో నీరు. ఒకప్రాణి మరణిస్తే అక్కడ ఆ 'జుంజుమా' తల్లి మొహంలో ఆవేదన, మనసులోని బాధ కళ్ళనీళ్ళ రూపంలో బయట పడుతోంది.

మానవాతీత శక్తి, దైవమహత్యం అంటే యిదేనా?

గజేంద్రుడి పిలుపు విని నారాయణుడు పరిగెత్తి వచ్చాడని విన్నాం. భక్తుడి సుఖదుఃఖాలని దేవుడే తీసుకుంటాడని చదివాం. రోకాకోర్నెట్టా ప్రజలు కళ్లారా చూస్తున్నారు.

1960లో ప్రపంచం మొత్తం మీద సంచలనాన్ని కలిగించిన వార్త అది. అప్పటి నుండి ఎంతో మంది స్వయంగా ఆ గ్రామానికి వెళ్లి విచిత్రమైన ఆ విగ్రహాన్ని, దాని అద్భుతాన్ని కళ్లారా తిలకించి రావడం ప్రారంభించారు.

యిప్పుడు ఆ గ్రామంలో కొయ్య విగ్రహానికి ఒక చక్కటి దేవాలయం వెలిసింది. యిప్పటికీ ఆ విగ్రహం విలపిస్తూనే వుంది.

కొయ్య విగ్రహంలో ఈ కన్నీళ్ళు ఎక్కడినుండి ఎలావస్తోంది? మానవతీతమైన అద్భుతం కాదంటే మరి దీన్నే మనాలి?

గత పదమూడేళ్లుగా దాని రహస్యం కనుక్కోవడానికి శతవిధాల ప్రయత్నాలు జరుగుతూనే వున్నాయి. అయినా అది 'మిస్టరీ'గానే ఈ ప్రపంచంలో అనేక వింతగానే మిగిలిపోయింది.

*



# ప్రతిజ్ఞ

బద్దారి నరసింహం

నాకు శకునాల్లో నమ్మకంలేదు.

లేకలేక పట్నంకు ప్రయాణం కడితే గడపలోంచి కాలు బయట పెట్టగానే ఎదురైన పిల్లి, అందులోనూ కరిగించిన తారు పీపాలో మునిగి లేచినట్లున్న నల్ల పిల్లి దారి కడ్డంగా పరుగెత్తడంతో రెండో కాలు గడప దాటడానికి కాస్త వెనక ముందు లాడింది.

అప్పుడెప్పుడో చదివిన పిట్ట జ్ఞాపకమొచ్చింది. వెనకటి కెవడో చాకలాడు కాశీకి బయలుదేరుతూండగా దారికడ్డంగా కుక్క పరిగెత్తిందట. వెంటనే ఎదురుగా వస్తున్న ఓ బ్రాహ్మణున్నాపి "ఏమండీ! కుక్క కుడి నుంచి ఎడమకు వెళితే మంచిదా! ఎడమ నుంచి కుడికి వెళితే మంచిదా!" అని అడిగాట్ట. తొందర పని మీద వెళుతున్న ఆ బ్రాహ్మడికి కోపమొచ్చి "మీద బడి కరవకుంటే మంచి"దని చెప్పి చక్కా పోయాట్ట.

అలాగే ఉంది నా వ్యవహారం. "ఈ ఇరవయ్యో శతాబ్దంలో కూడా ఇటువంటి ఆలోచన్లేమిటి?' అనుకుని తొందర తొం



వరంగా బస్సు స్టాండు చేరుకున్నాను.

"ఎక్కడికండీ మీరు వెళ్ళేది?" ఎవరో పలకరించారు. తెలిసిన ముఖంలా లేదు. కొందరి కదో అలవాటు. పని వున్నా లేకున్నా అదేపనిగా మాట్లాడేస్తూంటారు. ఆ బాపతే అనుకున్నా. పైగా పెద్ద మనిషి లాగున్నాడు. బదులు చెప్పకపోతే బాగుండదనుకుని "హైదరాబాదు కండీ" ముక్తసరిగా చెప్పి ఊరుకున్నాను.

"నేనప్పుడే అనుకున్నా మీరు హైదరాబాద్ వెళ్ళేవాళ్ళే నని, నేనూ అక్కడికే పోతున్నాను" ఇదేంటి ఇలా చెబుతాడూ, ఎవరడిగా రితన్ని అనుకున్నాను. "ఇప్పుడు టైమెంతయింది?" అతనే అడిగాడు కాసేపాగి.

"పది ముప్పయ్"

"పది ముప్పయ్యే! నే నప్పుడే అనుకున్నా కనీసం ఓ అరగంటన్నా లేటుంటుందని. బస్సులు సరియైనవేళకొస్తే ఈ దేశం ఇట్లా ఎందుకు తగులడుద్దీ?" అన్నాడు. బస్సులు లేటుగా రావడానికి దేశమిలా తగలడ్డానికీ (ఆయన దృష్టిలో ఎలా తగలడిందో) లంకె ఏమిటో నాకు బోధపడ్లా.

"ఔనండీ! సరిగ్గా సెలవిచ్చారు" నాకు తెలీకుండానే అనేశా నప్రయత్నంగా — టిక్కెట్టుందో లేదో నని జేబులోంచి తీసి చూసుకుంటూ.


"మీరు రిజర్వేషన్ చేయించినట్లున్నారు" అస్తమానం ఏదో ఒకటి మాట్లాడ్డం ఆ పెద్దమనిషి తత్వమనుకున్నాను.

"ఔను. ప్రొద్దున్నే మా అబ్బాయిని పంపి రిజర్వు చేయించుకున్నాను."

"నేనప్పుడే అనుకున్నా మీరు తప్పకుండా రిజర్వు చేయించుంటారని" నేనదేం వినిపించుకోటం లేదు దూరంగా బస్సు వస్తున్నట్లగుపించింది. చేతిలో సూట్‌కేస్ సర్దిపట్టుకున్నాను బస్సు వచ్చేలోపల ఆదరా బాదరా డజన్ అరటిపళ్ళు కొనుక్కున్నాను, ఎందుకైనా మంచిదని.

దిగేవాళ్ళని దిగనీకుండా ఎక్కేవాళ్ళు తోసుకెళుతున్నారు పైకి. రిజర్వేషన్ చేయించాను గదా అని తొందరపడకుండా కాస్త దూరంలో నిలబడి చూస్తున్నాను. ఆ పెద్ద మనిషి మహ యాతన పడుతున్నాడు తొందరగా ఎక్కాలని. ఆ కండక్టర్ అందర్నీ క్రిందకు తోసేసినంత పని చేశాడు. దిగేవాళ్ళు దిగేదాకా ఎవర్నీ ఎక్కనీటంలేదు. కిక్కురుమనకుండా పెద్దమనిషి నావద్దకొచ్చి "నేనప్పుడే అనుకున్నా ఈ రోజు రద్దీ బాగా ఉంటుందని. చూడండి. మీరూ చూస్తున్నారుగా .... వీళ్ళందరికీ తేరగా బస్సులే దొరికాయా! రైళ్లోనూ పోవచ్చుగా. అందరూ కట్టకట్టుకొని ఇక్కడికే రావాలా?" నేనడగకుండా ఉండలేక పోయాను "మరి మీరు రైల్లో వెళ్ళలేక పోయారూ?"

"నేనప్పుడే అనుకున్నా మీ రలా అడుగుతారని. ఏదో తొందరపనుండి ఈ బస్సుకోసం వచ్చాము గాని నేనెప్పుడూ రైల్లోనేగా ప్రయాణంచేస్తా" వెధవ నవ




స్తునా వెధవ గొణుగుడూనూ అనుకున్నా.

ఇంతలో సందడి తగ్గింది. మెల్లగా ఎక్కి నా సీటునెంబరు చూసుకుని కూర్చున్నాను. కిటికీ పక్కగా ఉండడం వల్ల హాయిగా ఫీలయ్యాను.

నే నెప్పుడూ సినిమా కెళ్లినా, ఎక్కడికైనా ప్రయాణం చేసినా ప్రక్క సీటు ఖాళీగా వుంటే కాసేపు జేబురుమాలేసి ఉంచుతాను, ఎవరైనా తెలిసిన వారొస్తే పిలవొచ్చని. అది ఇద్దరు కూర్చునే సీటు. అలవాటు ప్రకారం జేబురుమాలు వేసి కూర్చున్నా.

"మీరిక్కడ కూర్చున్నారా?" మళ్లీ అదే పెద్ద మనిషి. హతోస్మి!! ఇక్కడ కూడా వదిలేట్టు లేడనుకున్నాను.

"నాకు సీటు దొరకలేదండీ చూస్తున్నారుగా, సీట్లు ఖాళీగా వున్నాయిగాని ఎవరొచ్చి అడిగినా వచ్చే స్తున్నారంటున్నారు. ఇప్పుడెలా?" అంటూ నా పక్క సీటు మీదున్న కర్చీఫ్ వంక చూస్తున్నాడు. ఎందుకో అతని తీరు చూసి జాలేసింది నాకు.

"ఫర్వాలేదు. ఇలా కూర్చోండి" అంటూ జేబురుమాలు తీసేస్తున్నాను. అతనికి ఓ సూట్ కేసుంది. పైనున్న నా సూట్ కేసును కాస్త ప్రక్కకు జరిపి ప్రక్కనే తనదీ పెట్టుకున్నాడు.

నెమ్మదిగా ప్రక్కన కూర్చుంటూ "నే నప్పుడే అనుకున్నా ఇలాంటిదేదో జరుగుతుందని. రిజర్వేషన్ చేయించరా

అంటే విన్నాడు కాదు మా వాడు........ పెద్దాళ్ళు చెప్పిందానికి పిల్లలు బొత్తిగా విలువివ్వరు సుమండీ!'' భారతం మొద లెట్టాడు మళ్ళీ; గాలికిపోయే కంపను కాలి కంటించుకుంటాదంటే ఇదే కాబో లనుకొన్నాను. అంతలో బస్సు కదిలింది. విండు గర్భిణిలా బరువుగా.

'మెస్సీమర్ష ఏమైందో తెలుసాండీ!'

"తెలవదు'' అన్నాను చిరాకెత్తి.

"పూర్తిగా చెప్పంది మీకు మాత్రం ఎలా తెలుస్తుంది నా పిచ్చిగానీ. ఆఁ కొనండోయ్! పిచ్చంటే గుర్తొచ్చింది. కిందటి నెల్లో మా దూరబ్బంధు వొకా యనకి పిచ్చెక్కింది'' "ఇంకా నయం మీకు పట్టిందికాదు'' అందామనుకున్నాను. ఆ పెద్ద మనిషి వినిపించుకునే మూడ్‌లో లేడు అదేదో లోకంలో ఉండి చెప్పుకు పోసాగాడు. "ఆయన్ని తీసుకెళ్ళి నేనేగా పిచ్చాసుపత్రిలో చేర్పిస్త'' అన్నాడు మహా ఘనకార్య మైనట్లు.

'మంచి పని చేశారు '' కనీసం నేను వినే మూడ్‌లో లేనైనా గుర్తించాలా. ఊహుఁ తన ధోరణి తనదే.

"ఏం మంచోలెండి ఒకరి కొకరు ఆ మాత్రం సాయం చేసుకోకపోతే ఎలా చెప్పండి. మిమ్మల్నే చూడండి. మీకి సీటుగనక ఇవ్వకపోతే నాగతేమయ్యేది? నే వాగిపోవాల్సిఁ దే కదా? ఎంత అర్జంటు పనున్నా. నే నప్పుడే అనుకున్నా లెండి. ఏదో మీలోటి వారున్నారు. కాబట్టి ఈ కలియుగంలో ధర్మం ఇంకా ఒంటి కాలి మీద నిలిచివుంది. లేకపోతే ప్రపంచ ప్రళయమెప్పుడో జరిగివుండేది కాదు ఉండీ.'' దగ్గుతెర వచ్చినట్టుంది. నామీంచి వంగి కిటికీలోంచి బయట కుమ్మేశాడు.

తలాతోక లేకుండా కాలికివేస్తే మెడకి మెడకి వేస్తే కాలికి ఏమిటేమిటో చెబు తూంటే ఇక నేను వినటం మానేశాను.

వాగి వాగి అతనూ అలసిపోయినట్టు కాస్త గమ్మునున్నాడు.

బస్సు కాస్త వేగం పుంజుకుంది.

చేతిసంచిలో పెట్టుకున్న అరటిపళ్ళను చూస్తే కడుపులో ఆకలిగా ఉన్నట్టని పించింది. ఒకటి తీశాను బయటికి.

"నేనప్పుడే అనుకున్నా దగ్గర్లో ఎవరి దగ్గో అరటిపళ్ళున్నాయని. లేక పోతే అలాటి వాస నెందు కొచ్చుద్దీ ఇహి.. హి....హ్హి....ఉహ్హి'' మరోసారి లేచి వంగి కిటికీలోంచి ఉమ్మేశాడు "ఏడిసి వట్టుంది జ్యోతిషం' అనుకున్నాను. ఆయన అలా గుడ్లప్పగించి చూస్తూ వుంటే అరటిపండెలా తినను? ఒకటి తీసిచ్చాను. నాకు ఇంకా తినాలని మనసు పీకుతున్నా ఎలాగో ఆపుకున్నాను 'ఈ శని నెక్కడ దాపురించిం' దనుకుంటూ.

"ఎలా కొన్నారండీ? రూపాయకి డజను కదూ?''

అడిగాడూ, నేననుకుంటూనే వున్నా

ఏదో ఒక టడగుతాడని. మాటాడకుండా తలమాత్రం ఊపి ఊరుకున్నా 'నౌన'న్నట్టు-మాట్లాడితే మళ్ళీ ఏ రామాయణమో వినవలసొస్తుందని.

"నేనప్పుడే అనుకున్నా ధరలు ఆకాశాన్నంటే ఈ రోజుల్లో రూపాయకి కాక పన్నెండణాల కెవ డిస్తాడండీ....!"

హత విధీ! ఏమిటీ గతి!! ఇది పవి గాదనుకుని నాకు నిద్దరొస్తున్నట్టు నటించి ఆవులిస్తూ కళ్ళు మూసుకున్నాను. కాసే పయాక మగతగా నిద్దఁకూడా వస్తున్నట్లే వుంది.

ధన్! ధబ్ ! ధన్....న్....న్ !!!

మణుగు బరువున్న ఆ పెద్దమనిషి



సూట్‌కేసు అంచెలవారీగా మొదట నా తలమీద, ఆ పిదప మోకాళ్ళమీద, అక్క ణ్ణుంచి అరికాళ్ళమీదా పడి ఆగింది, మూత ఊడి.

"నేనప్పుడే అనుకున్నా ఈ సూట్ కేసేదో నా కొంప ముంచుతుందని. వద్దని ఎంత మొత్తుకున్నా మా ఆవిడ విన్నది కాదు. బంధువుల పిల్లలకి చెరుకుముక్కలు పంపిస్తారుటండీ ఎవరైనా! అవి మరీ ఇన్ని ముక్కలా సూట్ కేసు నిండుగా... ఇంకా నయం పెట్టె దెబ్బలే తగల్లేదు...." మాదసాగారు చుట్టు పక్కలున్న వారంతా చూసి నవ్వుకుంటున్నారు తమలోతామే.

అరికాలిమంట నెత్తికెక్కింది నాకు. కానీ ఏం చేయగలను. కొండనున్న కొరివితో తల గోక్కోక తప్పటం లేదు. మూణ్ణాళ్ల కసరత్తు చేసి మూలనున్న ముసలమ్మను కొట్టినట్లు ఆ పెద్దమనిషి నేమన్నా అంటే నలుగురూ నన్నే అంటారు. గత్యంతరంలేక విషం మ్రింగినట్లు కోపమంతా మ్రింగి ఊరుకున్నా.

మూడు గంటల సేపూ ఆ పెద్దమనిషి చెప్పిన మాటలు, చేసిన చేష్టలూ వ్రాస్తే పిచ్చెక్కి మీరూ చదవడం మానేస్తారు అందుకని నేరుగా హైదరాబాదు వొచ్చేస్తాను.

డిపోలో బస్సు ఆగిందో లేదో "హై మెంతయుందండీ" అడిగాడు మళ్ళీ. అప్పటికలా అడగటం ఇరవై ఐదవసారని నే నంటే మీ రెవ్వరూ నమ్మరనుకుంటా.

ఈ బాధ ఇంతటితో వదిలిపోయేదే గదా అనుకుని టైం చెప్పాను "ఒకటి నలభై"

"నేనప్పుడే అను.... "

"నే నెప్పట్నించో అనుకుంటున్నా పెద్ద మనిషి బిత్తరపోయాడు. అతన్ని అర్థాంతరంలో ఆపి నేనలా అంటున్నందుకు 'మాశారూ! నేను ఇంట్లోంచి బయలుదేరేటప్పుడు అనుకున్నా ఇవాళ తిప్పకుండా ఏదో మూడుతుందని. ఇంత ఇదిగా మూడుతుందని మాత్రం కల్లో గూడ అను "లేదు" అంటూ వేరం గూ ... చేయక హడావుడిగా రిక్షాలో కూర్చున్నాను 'టప్' మంటూ ... గుద్దుకుంది. ముందె బాబోయ్ తల బొప్పి కట్టింది.

"పిల్లి కాదు గదా ఎలుక అడ్డమైనా సరే ఇప్పట్నించి ప్రయాణాలు వాయిదా వేస్తుకుంటా" - పోతూపోతూ మనసులోనే ప్రతిజ్ఞ బూనాను.

---

"అరేయ్, ఒరేయ్!" అంటూ తండ్రి పరిగెత్తుకొచ్చాడు రెండేళ్ళ కొడుకు దగ్గరికి.

"మనవాడి సామర్థ్యం చూసారండీ? ఈ ఒక్క వారం రోజుల్లోనే ఇరవై గ్రామఫోను రికార్డులు నేలకేసి కొట్టి 'రికార్డు బ్రేక్' చేశాడండీ, నా చిట్టితండ్రి" భార్య వివరించింది మహదానందపడిపోతూ.

# ఆలిండియా పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుము లేదు! బహుమతి గెలవండి!

**మొదటి బహుమతి**. ఒక వెస్పా స్కూటరు లేదా ఆల్విన్ రెఫ్రిజిరేటరు లేక స్టాండర్డు టెలివిజన్ లేక రు 4000/- వరకు విలువచేయు 200 చదరపు గజముల ప్లాటు

**రెండవ బహుమతి**: ఒక స్టాండర్డ్ రేడియో కమ్ ట్రాన్సిస్టర్ లేక ఆటోమాటిక్ కెమెరా లేక రు 2000/- విలువచేయు 100 చదరపు గజముల స్థలము.

**మూడవ బహుమతి**: (20 ) టోయో జపాన్ మోడల్ పోర్టబుల్ మూడు బ్యాండ్ల ట్రాన్సిస్టరు. విల. 270/-.

నమూనా: మొత్తం 42

| | | | |
|---|---|---|---|
| 9 | 14 | 7 | 12 |
| 18 | 3 | 16 | 5 |
| 11 | 10 | 13 | 8 |
| 4 | 15 | 6 | 17 |

4 నుంచి 19 వరకూ గల అంకెలను ఒక్కొక్క నంబరు ఒకేసారి ఉపయోగించి ఖాళీ గడులలో అన్నివైపుల మొత్తము 46 వచ్చునట్లు పూరించవలెను.

| | | | |
|---|---|---|---|
| 10 | 15 | 8 | 13 |
| 19 | 4 | 17 | 6 |
| 12 | 11 | 14 | 9 |
| 5 | 16 | 7 | 18 |

ఎంట్రీ పంపుటకు ఆఖరు తేది : 22-12-73

ఫలితముల తేది : 2[illegible]-1[illegible]-73

**పోటీ** నిబంధనలు జాగ్రత్తగా చదువవలెను: 1. ఎంట్రీలు పంపుటకు సాదా కాగితము నుపయోగించవలెను. 2. కుటుంబానికొక్కరు మాత్రమే ఎంట్రీ పంపవచ్చును. 3 దిద్దులు తుడుపులు, కొట్టివేతలతో వచ్చిన ఎంట్రీలు నిరాకరించబడును 4. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. యీ పోటీలో ఇది ఒక ముఖ్యమైన షరతు 5. ఎంట్రీల సక్రమములు మా అఫిషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సరిపోల్చి చూడబడును 6. మొదటి బహుమతి (1) అఫిషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నదానికి ఇవ్వబడును 7. రెండవ బహుమతి (1) పైన అడ్డముగా వున్న మూడు వరుసలతో సమానమైనదానికి ఇవ్వబడును 8. మూడవ బహుమతి (200) మా అఫిషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, ఏ సంఖ్యతోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును 9. గెలుపొందిన వారికి ఆ విషయము పోస్టుద్వారా తెలుపబడును. గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి ప్యాకింగ్, లైసెన్సు ఫీజులు చెల్లించవలెను. 10. మూడవ బహుమతి పొందినవారు పోస్టేజి వగైరా ఖర్చులుగాక ట్రాన్సిస్టరు ధరలో సగం చెల్లించవలెను 11. నగదు బహుమతులు ఇవ్వబడవు 12. ఫలితములు ఎక్స్‌ప్రెస్‌లో పొందుటకు 50 పైసలు స్టాంపు పంపాలి. 13. ఫలితములు నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం మీవద్ద ఉంచుకొనండి. 14. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే చేయాలి

**ATLAS ENTERPRISES, Contest deptt. (JYM-46)**
**Jaiganj, Aligarh.**

# సరాగమాల పోటీ 15

## రూ 1260-00ల బహుమతులు

### నిబంధనలు తు. చ. తప్పక వ్రాయాలి

## శ్రీ ఉమా ప్రొడక్షన్స్ మరపురాని మనిషి

| | |
|---|---|
| పదకొండు బహుమతులు | 528-00 |
| నగదు బహుమతి | 102-00 |

## శ్రీ కల్పనాలయ మేమూ మనుషులమే

| | |
|---|---|
| పదకొండు బహుమతులు | 528-00 |
| నగదు బహుమతి | 102 00 |

అందరు అతి స్వల్ప వ్యయ ప్రయాసలతో పాల్గొనదగిన అతి సులభమయిన నిబంధనలు.

1. పోస్టు కార్డుపై మీకు ఆ సినిమాలో నచ్చిన పాట ఒకటి, నచ్చని పాట ఒకటి వ్రాసి, వాటి ప్రక్కనే దానికి కారణం (రచన, వరస, వాద్యగోష్ఠి, పాడటం, సన్నివేశం, చిత్రీకరణ, నృత్యదర్శకత్వం, సెట్ లేక ఔట్ డోర్: యివే వీటిలో ఒకటే వ్రాయాలి.)

2 దాని క్రిందుగా ఆ సినిమా గురించి ఒకే వాక్యం స్లోగన్ లాంటిది వ్రాయాలి

3. అడ్రసు వ్రాసే చోట మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయటమేగాక దానిపై ఫలానా సినిమా పోటీ అని వ్రాయాలి. దానికి మొదటి ప్రక్క ఖాళీ జాగాలో

పిన్‌కోడ్ నంబరుతో సహా మీ పూర్తి అడ్రసు, యింతకు ముందు గెలుపొందిన పోటీల వివరాలు వ్రాయాలి.

4. ఒక కార్డులో ఒక సినిమా గురించే వ్రాయాలి.

ముగింపు తేదీ జనవరి పదిహేను. ఆ నెల 25 వ తేదీకంతా బహుమతులు (48 రూపాయల విలువచేయు రికార్డులు, పుస్తకాలు) రిజిస్టర్ పోస్టుద్వారా, నగదు మనియార్డరు ద్వారా విజేతల కందగలవు. ఫిబ్రవరి సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V. A. K. Ranga Rao
2, Sixth Main Road
Bhakthvatsalu Nagar
Madras 600 020
TEL : 77016

---

## జ్యోతి సరాగమాల (13) పోటీ విజేతలు

పదా లోకం: నగదు రూ 100-00లు సి. ఎల్ ఎన్. కామేశ్వరరావు, వరంగల్ రూ 50-00 పి. నూకరాజు, పిఠాపురం. తక్కిన బహుమతులు: 1. ఆర్. గోపాలరావు, కాకినాడ 2. కె. సాయిబాబ, వాకాడు 3. పి. అల్లికుమార్, నెల్లూరు 4. డి.వి.వి.ఎస్ నాగేంద్రప్రసాద్, పిఠాపురం 5. జి వి. నాగిరెడ్డి, గుంటూరు 6 ఆర్. ఎస్. ఎన్. మూర్తి, అమలాపురం 7. కె. రాంబాబు, రాజమండ్రి 8. వి. సోమ సుందరం, ముక్కామల 9. కె పెంచలయ్య చెట్టి, వెంకటగిరి 10 దేవరకొండలక్ష్మి, పిఠాపురం.

విశాలి: నగదు రూ 50-00 లు ముగ్గురికి 1 కె. మురళీబాబు, కాకినాడ 2 కె సీతారామయ్య తెనాలి 3 జి. వి మురళి, నెల్లూరు తక్కిన బహుమతులు. 1 ఎస్. కృష్ణమూర్తి కాకినాడ 2 జి. రేణుక, హైదరాబాదు 3 కె. సత్య నారాయణ, పిఠాపురం 4 పి శ్రీ కృష్ణరాజారావు, బందరు 5 కె బంగారయ్య, బంగారుపేట 6 డి. తులసిపద్మలక్ష్మి, పిఠాపురం 7 కె. ఎస్. బాబు, నిడిగుంటపాలెం 8 పి ఎస్. అప్పారావు, గుంటూరు 9 కె వి. మోహనరావు, విశాఖ 10 ఎమ్ విశ్వ నాథం, చంద్రగిరి

రికార్డు రివ్యూ :

# ఈ నెల విడుదలలు

• 'హై హై ధింతననా.... హై హై ధింతననా....'

'హలా! ఏమి చెలీ ఆ ఆనందము! ఏలనో ఆ సంబరము?'

'ఎట్టకేలకు 'అందాల రాముడు' ఎల్. పి. వచ్చెన్ నా జన్మ తరియించెన్!'

'నిక్కువమా! నొప్పులాగిన ఆర్నెల్లకు మార్జాలము కూనలు వేసిన పగిదియా!'

'అవు! అవు!!'

• కోవెలలకు సంతలుండనా యిత్యాది ప్రశ్నా పరంపరలకు ఒకరూ సరియైన జవాబు వ్రాయలేదోచ్చి! కాబట్టి బహుమతి మేమే స్వాహా చేస్తున్నా మోచ్చి! జవాబు కావాలేనంటే పిల్లి, కుక్క గోరీ మార్కుతో నవంబరు నెలలో వెల్వడిన సౌతిండియన్ రికార్డుల కేటలాగు చూడండి.

• ఇంతకు ఒక్కటి చెప్పుకోవాలి గుడ్డిలో మెల్లన్నట్లు అందాల రాముడు ఎల్. పి. కవరు స్వర్ణవర్ణాలతో ముగ్ధ మోహనంగా వున్నది. దానికి ముఖ్య కారకు లెవరో తెలిసిన మొదటి పాఠకునికి నగదు రూ 25.00లు తక్షణం ఎం. ఓ. కార్డులే, కేరాఫ జ్యోతియే!

• పాలిడర్ రికార్డుల పాలిట హిందీ చిత్రాలు కల్పవృక్షాలై నిలిచాయి. బిందియా ఔర్ బందూక్ 'చిత్రంలో ఆశా పాడిన నాలుగు పాటలూ 'చోరీ లుట్ గయే, బిందియాలగావూంగీ, కేలే ఆన్ ఆసే, నజరియా ఝుకేకా' చాలా బాగున్నవి. 'గద్దార్'లో 'తూ గద్దార్ నహీ' ఉత్సాహ జనకమైన చిత్రీకరణ వలనా, 'మై మై మై జగయీ' వాంగి దొర్లే పద్మాఖన్నా సెక్సీవలనూ బేష్‌గా వున్నవి.

'దో షికారీ'లో నటుడు బిశ్వజీత్ పాడిన 'ఏక్ దిల్ మేరీ జాన్' కొత్త గాయకుడు దీవార్ జింగ్ పరదేశీ పాడిన 'జిందగీ మే జిందగీ' 'బహార్ బీత్ నే వలీ హై' ఫరవాలేదు. లతా 'సజనా దరాతీ హై,' ఆశా! పాగల్ హవా' మెహబాసు.

'హీరా'లో 'దేర్ న కరో' లతా, 'చల్ చల్ రే పవన్' లతా బృందం 'మై తురు పే మిల్నే' లతా, రఫీ మెచ్చుకోదగినవి.

• మరొక మంచి ఓలిడార్ రికార్డు వామెల సింగ్ పాడిన రెండు మీరా భజనలు పాడవలసిన రీతిలో పాడిన యి. పి. దీనికి సంగీతం భక్తి చిత్రాలలో కూడ దర్శ్యా సంగీతం ప్రవేశ పెట్టి (ట్రంకు కాదు) శాస్త్రీయ కచేరీలలో వాయులీనం పై రక రకాల శబ్దాలు చేయించి. క్రిం జేడు విదేశీ ఆహూతుల సమక్షంలో ఎం.

ఆర్ విజయ అన్న వాయస కంఠిచే 'బింగ్ ఎ బాంగ్ ఫ్రమ్ బేండ్ అవ్ మూజిక్' అవి పాడించీ ఘనత వహించిన అద్వితీయ విద్వాంసులు కున్నక్కుడి వైద్యనాథన్. ఆశ్చర్యం. ఇలాంటి హాయి గొలుపు వరసలు ఆయన చేశారంటే. బహుశ. ఆక్షణాన మీరా భక్తి పారవశ్యం ఆయన్నావహించి అలా చేయించి వుంటుంది

* ఇక హ్యావ్ భే కంపెనీ

వార్తలు

వింత కథ 45 GE13010 11, వాదురాలు 45 GE13601 మేమూ మనుషులమే BOEC 425 ఇదా లోకం BOE 5432, BOEC 741 విజరూపాలు BOE 5424 (ఎ. వి. యన్. మూర్తి పాడిన 'ఓడిపోదురా న్యాయం) విసీకొన దగ్గ మంచి పాటలున్న రికార్డులు.

జ్యోతి చదువరులకు యీనెల నుంచీ ప్రత్యేక సదుపాయం ప్రవాసాంధ్రులకు కావలసిన రికార్డులు అక్కడ దొరకకపోతే క్రింద విలాసానికి పూర్తి పైకం పంపుతూ వివరాలు వ్రాస్తే, పది రోజుల్లోగా రిజిష్టర్ పోస్టుద్వారా రికార్డులు పంపబడుతాయి ఎస్. పి రు 8-00లు ఐ పి. రు 15-00లు ఎల్. పి 40-00లు. పాతిక రూపాయలకు తక్కువ ఆర్డరుకి రెండు రూపాయలు అదనంగా పంపాలి తమ చందా నంబరు ఉదహరించు జ్యోతి చందాదారులకు యీ అదనపు చార్జీలు వుండవు. ఎల్. పి లు మూడుకి తక్కువ పంపబడవు మీరు కోరిన రికార్డులు యిక్కడి డీలర్ల దగ్గర జాగ్రత్తగా చూచి కొని. పాక్ చేయించి, వారి బిల్లుతో సహా పంపబడును

**Ooha Enterprises**
**2. Sixth Main Road**
**Bhaktavatsalu Nagar**
**MADRAS 600020**

---

పాఠకులకు

# క్రొత్త సీరియల్


వచ్చే సంచికలో

మీ అభిమాన రచయిత్రి శ్రీమతి మాదిరెడ్డి సులోచన

కలం నుండి వెలువడిన నవల

# నిరీక్షణ

## చిరునవ్వులతో సేవ



జాతీయం చేయబడ్డ బ్యాంకులలో ఒకటైన సిండికేట్ బ్యాంకు వివిధ రంగాలకు చెందిన ప్రజలకు ఎన్నో రకాల పథకాలతో ఋణ సౌకర్యాలూ ఇంకా ఇతర సౌకర్యాలూ సమకూరుస్తోంది ఇటీవల మద్రాసు టి నగర్ బ్రాంచిలో 'ఉమెన్స్ వీక్' నిర్వహించిన సందర్భంలో జరిగిన సభలో సిండికేట్ బ్యాంక్ తన కస్టమర్లకు చేస్తున్న సేవను గురించి వివరించారు ఆ బ్రాంచి మేనేజరు శ్రీమతి కుట్టియమ్మ ఆ సందర్భంలో జరిపిన సభకు శ్రీమతి లీలానాయిర్ (స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ డిప్యూటీ డైరెక్టరు) అధ్యక్షత వహించారు ప్రముఖ సినీనటి దర్శకురాలు విజయనిర్మల ముఖ్య అతిథిగా విచ్చేశారు

కేవలం మహిళా ఉద్యోగులచే నిర్వహిస్తున్న టి నగర్ బ్రాంచిలో మేనేజర్ శ్రీమతి కుట్టియమ్మ సామర్ధ్యమైన నాయకత్వాన ఉద్యోగులందరూ సహనంతో నవ్వు వీడని ముఖాలతో కస్టమర్సు కందిస్తున్న సేవ ప్రశంసనీయమయినది విసుగు లేకుండా ఎవరికి కావలసిన ఎటువంటి సమాచారమయినా అందించి బ్యాంకు సేవలను ప్రజలు ఎక్కువగా పొందేలా కృషి చేస్తున్న శ్రీమతి కుట్టియమ్మాళ్ అభినందనీయురాలు 'ఉమెన్స్ వీక్' నిర్వహించిన సందర్భంలో సిండికేట్ బ్యాంక్ స్త్రీలు తమకు లభించే ప్రతి సందర్భంలోనూ ఖర్చు తగ్గించి డబ్బు ఆదా చేయడంవల్ల దాని ఫలితం దేశంయొక్క ఆర్థికస్థితిపై ఎంతో బాగుంటుందని వివరించారు

# సినిమా

## జీవి 'తరంగం'


మానవ జీవితం సుఖదుఃఖాల తరంగాల మధ్య నడిచే పడవలాంటిది. సుఖాల తరంగాలపైనే ఎక్కువగా పయనించాలనుకొన్న మానవుడు అందుకోసం పకడ్బందీగా ఓ సంఘాన్ని ఏర్పరచుకొన్నాడు. మనుషుల విపరీత ప్రవర్తనల్ని అరికట్టేందుకు కొన్ని నియమాలూ ఏర్పరచుకొన్నాడు. అంత విపులంగా ఆలోచించగలిగిన మానవుడే అంత ఇరుకుగానూ ఆలోచించగలుగుతున్నాడు. సంఘంలో ఆచారాల పేర ఎంతోమంది వ్యక్తుల జీవితాల్లో విషం చిలకరించబడటానికి కారణమౌతున్నాడు. ఆర్థికంగా సరైన ఆధారంలేని ఓ సనాతన సాంప్రదాయాలను పాటించే కుటుంబంలోని ఒక యువతి పరిస్థితుల నెదిరించి నిలబడి, తనను తాను బలిచేసుకొని కుటుంబానికి ఆసరాగా నిలబడిననాడు కుటుంబంలోని అందరూ ఆనందించారు, సుఖసౌఖ్యాలు అనుభవించారు. అయితే అదే కుటుంబ సభ్యులు ఇంతటి త్యాగమూర్తిని నీచురాలిగా నిందించి నిలబెట్టిననాడు ఆ యువతి పరిస్థితి ఎలా వుంటుంది? ఈనాటి సమాజంలోని అతి ముఖ్యమైన సమస్యను అద్దం పట్టినట్లు చూపించే 'జీవితరంగం' చిత్రం యీ ప్రశ్నకు సమాధానమిస్తుంది. యీ చిత్రంలో కథానాయికగా ప్రమీల మరపురాని నటన విశేషాకర్షణ. డాక్టర్ వారు నిర్మించిన యీ చిత్రంలో యింకా చలం, యస్వీ రంగారావు, గుమ్మడి, రావుగోపాలరావు ప్రభృతులున్నారు. సంగీతం: రాజేశ్వరరావు.

## శోభన్‌బాబూ-చిత్ర నిర్మాణం

సినిమా నిర్మించే ఉద్దేశ్యంగానీ, దర్శకత్వం చేపట్టే ఉద్దేశ్యంగానీ లేదని ప్రకటించిన, ప్రముఖ హీరో శోభన్‌బాబు తన ఆశయాలకనుగుణంగా మంచి కథల్నెన్నుకొని, మంచి నటుడిగా ప్రేక్షకులకు మరింత దగ్గరవుతున్నాడు. శోభన్



నళినశ్రీ వారి చిత్ర ప్రారంభోత్సవంలో సూర్యకాంతం.



విజయ కృష్ణా మూవీస్ వారి 'మీనా' చిత్రంలో ఒక దృశ్యం

నటించే చిత్రాలన్నీ దాదాపు వర్ణ చిత్రాలే! విశిష్టమైన సంగతేమిటంటే శోభన్‌బాబు నటిస్తున్న చిత్రాలలో ఎక్కువ భాగం ఇతర భాషా చిత్రాలు ఆధారంగా నిర్మించబడ్డ చిత్రాలే వున్నాయి.

## తండ్రికి తగ్గ తనయుడు!

ప్రముఖ దర్శకులు ప్రత్యగాత్మ కుమారుడు బాబు సత్యా ఎంటర్‌ప్రైసెస్ పేరకో చక్కని సాంఘిక చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కృష్ణంరాజు, భారతి ముఖ్య పాత్రలలో నటిస్తున్న, తండ్రికి తగ్గ తనయుడనిపించుకొంటున్న బాబు ఈ చిత్రానికి కథ, స్క్రిప్టు, దర్శకత్వం నిర్వహిస్తున్నారు. ఈ చిత్రంలోని సి. నారాయణరెడ్డి పాటలకు బాణీలు కూర్చింది టి. చలపతిరావు.

## ఒకరి దర్శకత్వంలో మరొకరు!

పద్మశ్రీ రామారావు దర్శకత్వంలో నిర్మించబడుతున్న రామకృష్ణా సినీ స్టూడియోస్ చిత్రం 'తాతమ్మ కల' చిత్రంలో పద్మశ్రీ భానుమతి ఒక ముఖ్య పాత్ర

పోయింది కొండట. తీరా వెళ్ళి వచ్చాక ఏదో పిక్నిక్ కి వెళ్ళి వచ్చినట్టు, దానిలో పాల్గొన్నట్టు [illegible] మధురానుభూతి మాత్రం ఎప్పుడూ మరిచిపోనివ్వదు' అని చంద్రకళ, 'ఎంత చక్కటి మర్యాద అక్కడ' అని భారతి, 'అదిగో ప్రమీల అని జనం చుట్టూ మూగినా [illegible] [illegible] అని అనుకుంటూంటే జనం అంతా [illegible]గా ఉంది' అని ప్రమీలా [illegible] [illegible] లో పాల్గొన్న [illegible] [illegible] [illegible] పెట్టిన [illegible] [illegible] భరత్ ఆర్ట్ ఫిలింస్ [illegible] పి. [illegible], ప్రకాశరావు, కె. [illegible] సంబంధించినది.

అభినవ విషయం !


[illegible] 'దేవుడు చేసిన [illegible]

[illegible]

[illegible]

[illegible]

# హీరో హరనాథ్ ఏం చేస్తున్నాడు ?



[illegible] చిత్ర [illegible] [illegible] పోయాడు. [illegible] [illegible]

[illegible]

[illegible]

[illegible]



అనంతలక్ష్మి ఆర్ట్స్ వారి 'ప్రేమలు పెళ్ళిళ్ళు' చిత్రంలో జయలలిత

చిత్ర విజయానికి తోడ్పడిన శ్రీ రామారావుగారు ఈ ఉత్సవానికి హాజరు కాకపోటం దురదృష్టం!' అని హీరో కృష్ణ తన బాధను వ్యక్తపరిచారు

## సినిమా రాజకీయాలా!

'దేవుడు చేసిన మనుషులు' చిత్ర శత దినోత్సవానికి పద్మశ్రీ రామారావు హాజరు కాకపోవడానికి కారణమేదైనా కృష్ణకూ, రామారావుకూ మధ్య అల్లూరి సీతారామరాజు చిత్ర నిర్మాణం విషయంలో పొడచూపిన భేదాభిప్రాయాలే యీ 'కారణాన్ని' అంట గట్టేస్తున్నారు పరిశీలకులు, రామారావు హాజరు కాకపోవడమనే లోపానికి, జగ్గయ్య, నాగేశ్వరరావు, శోభన్ బాబులు ఆ ఉత్సవంలో భాగం పంచుకోవటం తెలుగుసినిమా రాజకీయ పరిశీలకులకు మంచి ఆహారాన్ని అందించింది

## నా కోసం అయితే నేను మళ్ళీ పుట్టను

'నేను పుట్టింది నా కోసం కాదు పదిమంది కోసం నా కోసం అయితే మళ్ళీ పుట్టను' అని తనను గురించి చెప్పుకొన్న ప్రముఖ హాస్యనటుడు రాజబాబు ఇటీవలే తన 38వ జన్మదినోత్సవం చేసుకున్నారు 'నేను మనిషిని కాదు అమ్ముడు బడిపోయిన బొమ్మను నా బాధలు ద్రింగుకుంటూ మిమ్మల్ని నవ్వించే బొమ్మను చూడా మనిషి కాదా అని సరదా! కాని నేను అలా అయితే మీ రెవ్వరూ నాతో మాట్లాడరు నేనూ మీతో మాట్లాడలేను అందుకే అందరూ 'మంచి' అనే పదాన్ని 'పెరగనివ్వండి' అంటాడు రాజబాబు

## రామారావుకు అందాల(ల)త జోడీ!

పద్మశ్రీ రామారావు సరసన అందాల తార లత కథానాయికగా నటిస్తున్న

# శ్రీ మాత అస్తమయం



శ్రీ అరవిందాశ్రమ మాత 1878 ఫిబ్రవరి 21న నవ నాగరికత కాటపట్టయిన ప్యారిస్‌లో జన్మించారు. తల్లిదండ్రులామెకు 'అల్ఫాన్సా మీరా' అని పేరు పెట్టారు. పూవు పుట్టగానే పరిమళించినట్లు ఆమెకు బాల్యమునుండే ఆధ్యాత్మిక జ్ఞానము అలవడింది. కర్మయోగియైన శ్రీ అరవిందుల ఉపదేశములు ఆమెను బాగా ఆకర్షించాయి. ఆధ్యాత్మిక సాధనకు భారతదేశం సరైనదని నిశ్చయించుకొని ఆమె తన భర్త 'పాల్ రిచర్డ్‌తో' కలిసి 1914లో పాండిచ్చేరి వచ్చారు. శ్రీ అరవిందయోగిని దర్శించారు.

1926లో 20 మంది సాధకులతో శ్రీ అరవిందులు ఆశ్రమం ప్రారంభించినప్పుడు, దాని నిర్వహణ బాధ్యత శ్రీ మాత స్వీకరించారు. వారి నిరంతర కృషితో అభివృద్ధి గాంచిన ఆ ఆశ్రమంలో నేడు 2000 మంది పైగా వున్నారు. సర్వమానవ శ్రేయస్సే మాతారవిందుల లక్ష్యం. అందర్నీ కన్నబిడ్డలుగా చూసుకుంటూ తమ దర్శనానికి వచ్చిన వారికి చల్లని తమ అమృత హస్తాలతో ఆప్యాయంగా స్పృశించి ఆశీర్వదించే ఆ ప్రేమమూర్తి దివ్యజనని 17-11-73 రాత్రి పరమపదించారు. 'భౌతికంగా లేనప్పటికీ దైవ స్వరూపిణియైన శ్రీ మాత శక్తి సర్వత్రా నిండి వుంది.

—యస్. సుగుణాదేవి

ప్రథమ చిత్రం రంగుల్లో నిర్మించబడుతోంది. ప్రముఖ నిర్మాత వై. వి. రావ్ నిర్మిస్తున్న యీ చిత్రానికి దర్శకత్వ ఎస్. డి. లాల్. గొల్లపూడి రచన, పెండ్యాల సంగీతం నిర్వహిస్తున్న యీ చిత్రంలో రంగారావు, రాజబాబు, సత్యనారాయణకూడా నటిస్తున్నారు.

## రెండు వారాల్లో రెండు చిత్రాలా?

కేవలం రెండు వారాల్లో కన్నడంలోనూ, తెలుగులోనూ చిత్రం నిర్మించి రికార్డు సృష్టించారు మహాగణపతి మూవీస్ వారు 'పట్టి కలలు' పేరిట తెలుగులోనూ 'బిళ్లిదుర' పేర కన్నడంలోనూ నిర్మితమైన ఈ చిత్రం అన్ని విధాలా సంచలనం సృష్టిస్తోంది. ధూమకేతు నిర్వహించిన ఆరుద్ర, శ్రీ లలితలు సినిమా రంగానికి పరిచయం చేయబడుతున్నారీ చిత్రంద్వారా. కథ స్క్రిప్ట్



నూతన నటుడు అరుణ్ "పగటి కలలు" చిత్రంలో.

---

పాటలు, దర్శకత్వం నిర్వహించిన శ్రీకృష్ణ నాగరాజు కన్నడ జర్నలిస్టు.

ప్రణయ స్వాతంత్ర్యం, స్వేచ్ఛాజీవితం అన్న ఆధునిక భావాలమత్తులో పడి కొట్టుమిట్టాడుతున్న ఆధునిక యువతీ యువకుల మనస్తత్వ చిత్రీకరణ, మానసిక సంఘర్షణ ఉత్కృష్టంగా తీయబడిన కథ యిది. కలలుగా, రంగుల హంగులతో కల్పించే జీవితం కేవలం కలలకే పరిమితమని, నిజజీవితానికి అతి దూరమని తెలుసుకొన్న యువతి మనో భావాలు ఎలా వుంటాయి? కన్న కలలు బుడగల్లా పేలిపోయిన నాడు ఆ యువతి భావి జీవితం ఏమౌతుంది? ఈ చిత్రంలో ప్రధాన సమస్య ఇది.

సంభాషణలు అతి స్వల్పంగా ఉండి, సంగీతంతోనే సంభాషణలు నడిపించబడటం ఈ చిత్రంలో నూతనత్వం. అసలు పాటలే లేని ఈ చిత్రానికి 'నేపథ్య సంగీతం' ఎంతో తగినట్టుగా అమర్చబడుతోంది.

ఎన్నో ప్రశంసలు పొంది, అతి తక్కువ పెట్టుబడితో, అంతకు మించి ఎంతో ఆశ్చర్యకరంగా 'ఎరిక్ సో' ప్రైం నిర్మించబడ్డ ఈ 'పగటి కలలు' చిత్రం తెలుగు చిత్రసీమకు మంచి ప్రఖ్యాతిని కలగజేయవచ్చును.

## సంక్షిప్త సమాచారమ్

* ఆనంద్ ఆర్ట్స్ పిక్చర్స్ వారు నాగేశ్వరరావు, శారద, జయలలితలు, ముఖ్య పాత్రలతో నిర్మించిన 'ప్రేమలు పెళ్ళిళ్ళు' త్వరలో విడుదల అవుతుంది. దర్శకత్వం వి. మధుసూదనరావు

* జెమిని వారి రంగుల చిత్రం శోభన్ బాబు, వాణిశ్రీ, లత ముఖ్య భూమికలలో నటిస్తున్న రంగుల చిత్రం 'కన్న వారి కలలు' నిర్మాణం పూర్తయి త్వరలో విడుదల కాబోతూంది. దర్శకత్వం ఎస్. ఎస్. బాలన్

* శ్రీ వాణీ ఆర్ట్ కంబైన్స్ కృష్ణ, జమునలు నాయికా నాయకులుగా నిర్మిస్తున్న చిత్రం పూర్తి కావచ్చింది. కథ నిర్మాతలైన వి. సుబ్బారావు గారు, మాటలు త్రిపురనేని మహారథి. దర్శకత్వం వి. చంద్రశేఖర రెడ్డి.

* ఫణిమాధవీ కంబైన్స్ వారు నట

సామ్రాట్ నాగేశ్వరరావు నాయకుడిగా ప్రారంభించిన వర్ణ చిత్రానికి త్రిపురనేని మహారథి మాటలు రాస్తున్నారు. 'దొరబాబు'గా పేరు రిజిస్టరు చెయ్యబడ్డ ఈ చిత్రానికి దర్శకులు తాతినేని రామారావు. హీరోయిన్ మంజుల.

• రజతోత్సవ చిత్రం 'ఇల్లు-ఇల్లాలు' నందినీ ఫిలింస్ వారి ప్రొడక్షన్ నెం:3లో పద్మశ్రీ భానుమతి, భారతి, సుమ్మడి, రాజ్‌బాబు, శ్రీధర్, రమాప్రభ నటిస్తున్నారు. దర్శకుడు పి. చంద్రశేఖర రెడ్డి.

• నవశక్తి ప్రొడక్షన్స్ వారు కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో నిర్మించిన 'జీవితాశయం' చిత్రం పూర్తయింది. కృష్ణంరాజు కథానాయకుడు. సంగీతం : రాజేశ్వరరావు.

• ఫిలిం అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన యువదర్శకుడు రామిరెడ్డి దర్శకత్వంలో నిర్మించబడ్డ 'అభిమానవంతులు' డిశంబరు 14న విడుదలవుతోంది. కృష్ణంరాజు, శారద, ఎస్వీరంగారావు, అంజలీదేవి ప్రధాన పాత్రలలో కన్పిస్తారు. నిర్మాణ సంస్థ : రామకృష్ణా ఫిలింస్.

విజయనిర్మల స్క్రిప్టు వ్రాసి దర్శకత్వం వహించిన 'మీనా' చిత్రాన్ని కృష్ణ డిశంబరు 28న ప్రేక్షకులందుకు తెస్తున్నారు. విజయ కృష్ణా మూవీస్ పతాకం క్రింద నిర్మించబడ్డ ఈ చిత్రంలో కృష్ణ, విజయనిర్మల నాయికా నాయకులు.




నూతన నటి శ్రీలలిత "పగటి కలలు" చిత్రంలో.

• శ్రీ పద్మజా మూవీస్ పతాకం క్రింద కోగంటి కుటుంబరావు 'దీక్ష' చిత్రం నిర్మిస్తున్నారు. కె. ప్రత్యగాత్మ దర్శకత్వాన ఈ చిత్రంలో పద్మశ్రీ రామారావు, జమున ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

• చిత్రభాను ప్రొడక్షన్స్ వారి 'సహోదరులు' చిత్రంలో హీరోగా గిరిబాబు. హీరోయిన్‌గా భారతి నటిస్తున్నారు. విజయబాబు దర్శకత్వంలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నది ప్రముఖ నృత్య దర్శకుడు వేణుగోపాల్.

• కృష్ణ, విజయనిర్మల నాయికా నాయకులుగా నటిస్తున్న 'గాలి పటాలు' చిత్రం పూర్తికావచ్చింది. ఈ చిత్రానికి



దేవుడు చేసిన మనుషులు చిత్రం శతదినోత్సవంలో నిర్మాత హనుమంతరావు, శోభన్‌బాబు ద్వారా జయనిర్మలకు షీల్డు అందచేస్తున్న దృశ్యం.

ప్రముఖ దర్శకులు తాతినేని ప్రకాశ రావు దర్శకత్వం వహించటమే గాక కథ, స్క్రీన్ ప్లే కూడా సమకూర్చారు. నిర్మాణ సంస్థ అనిల్ ఆర్ట్స్

* 'ఆనంద నిలయం' చిత్ర నిర్మాత జి. వెంకటరత్నం నిర్మిస్తున్న నూతన చిత్రంలో కృష్ణ, విజయనిర్మలలు హీరో హీరోయిన్లుగా నటిస్తున్నారు. దర్శకుడు కె. శ్రీనివాసరావు

శ్రీధర్ కంబైన్స్ నిర్మిస్తున్న 'చందన' చిత్రానికి నిర్మాత గిరిబాబు దర్శకత్వ బాధ్యత కూడా స్వీకరించి నిర్మిస్తున్నారు. రమేష్ నాయుడు సంగీత కర్త.

* ప్రముఖ నిర్మాత చిన్నపరెడ్డి దర్శకత్వంలో సాంధ్యశ్రీ వారు నిర్మించిన మనువు-మనసు చిత్రం డిశంబరులో విడుదలవుతోంది. ప్రసాద్, చంద్రకళ విజయలలిత, రేలంగి, రమణారెడ్డి, కృష్ణకుమారి ముఖ్య పాత్రలలో నటిస్తారు. నిర్మాత పి. శ్రీనాధ రావు.

Edited & Published by V Leelavaty Raghavaiah, 7-A, Siva, Street Madras-17 and Printed by B. V. Narasimha Rao, a Sri Krishna Chitra Printers 7, Nageswara Rao Road, Madras 17